ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఖమ్మం

fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 23 పేజీలు: 8+16 వెల: 6.50

ప్రజాదరణలో ప్రపంచంలోనే మోడీ టాప్ 2లో

15 యేళ్లలో భారీగా ఆస్తులు కూడబెట్టిన ఎంపీలు 9లో


అహ్మదాబాద్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### ఆందోళన చేస్తున్న రైతులకు ప్రధాని మోడీ సందేశం

### చెరకు కొనుగోలు ధరను పెంచాం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశ రాజధాని ఢిల్లీ పరిసరాల్లో రైతుల ఆందోళన ఉధృతం అవుతున్న వేళ ప్రధాని నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ క్రమంలోనే చరిత్రాత్మక నిర్ణయం వెలువడిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చెరకు పంట కనీస మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు సంబంధించి ప్రతి డిమాండ్‌ను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ క్రమంలోనే చరిత్రాత్మక నిర్ణయం వెలువడింది. చెరకు కొనుగోలు ధర పెంపుకు ఆమోదం లభించింది. ఈ నిర్ణయంతో కోట్లాది మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది అని ప్రధాని మోడీ పోస్టు చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం గుజరాత్ రాష్ట్రానికి వచ్చిన ప్రధాని మోడీ అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థ గురించి, రైతుల గురించి ప్రస్తావించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అవసరమైన ప్రతి పనులను తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చెరకు మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. క్వింటాల్‌కు రూ.25 పెంచింది. ఈ పెంపు తర్వాత చెరకు మద్దతు ధర క్వింటాల్ రూ.340కి చేరింది. 2023,24తో పోలిస్తే, ఇది 8 శాతం అధికం. పెంచిన ధరలు 2024 అక్టోబర్1 నుంచి అమల్లోకి వస్తాయి. ఫిబ్రవరి 13 నుంచి ఢిల్లీ శివారులో రైతులు ఆందోళన కొనసాగిస్తున్నారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల సరిహద్దుల్లోని శంభు, ఖనౌరీ వద్దకు వేల సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ట్రాక్టర్లు, సామగ్రితో ఢిల్లీ సరిహద్దుకు చేరుకుని అక్కడే షెల్టర్లు ఏర్పాటు చేసుకుని నిరసన కొనసాగిస్తున్నారు. ఇప్పటికే 4 పర్యాయాలుగా కేంద్రం, రైతు ప్రతినిధుల మధ్య చర్చలు జరిగినప్పటికీ ఎలాంటి పురోగతి కనిపించలేదు. ఈ నేపథ్యంలో కేంద్రం అయిదో రౌండ్ చర్చలకు రైతు సంఘాల నేతలను ఆహ్వానించింది. ఈ క్రమంలోనే చెరకు గిట్టుబాటు ధరపై కేంద్రం నిర్ణయం వెలువడింది. ప్రధానంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో చెరకు పండించే రైతులు అధికంగా ఉంటారు.

# వనం నుండి జనంలోకి సమ్మక్క


గురువారం సమ్మక్క గద్దెపైకి చేరడంతో మేడారంలో పోటెత్తిన భక్తజనసందోహం

### డోలు వాయిద్యాలు, మేళతాళాలు, తుపాకీ కాల్పుల మధ్య చిలకల గుట్ట నుండి గద్దెకు

### భక్తుల పుణ్యస్నానాలతో పులకించిన జంపన్నవాగు

### ప్రభుత్వం తరపున మొక్కులు సమర్పించిన మంత్రులు, కలెక్టర్ త్రిపాఠి

2లో


గద్దెలవద్ద ప్రత్యేక పూజలు చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి సీతక్క

## గృహజ్యోతి, గ్యాస్ పథకాలు నెలాఖరు నుంచి

### విధి విధానాలపై కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

### ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం


కేబినెట్ సబ్‌కమిటీతో భేటీ అయిన సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి ఉత్తమ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి22:** గృహజ్యోతి, రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు వెంటనే సన్నాహాలు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 27వ తేదీ లేదా 29వ తేదీన ఈరెండు పథకాలను ప్రారంభించాలని సూచన ప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులందరికీ లబ్ది జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో కలిసి కేబినెట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సిఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా >>7

# కోట్లు మేసిన 'గొర్రెలు'!



### నలుగురు ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టు

### అసిస్టెంట్ డైరెక్టర్లు రవి, ఆదిత్య, భూగర్భ జల అధికారి రఘుపతిరెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గణేష్ చంచల్‌గూడ జైలుకు తరలింపు

### మార్చి 7 వరకు రిమాండ్ విధించిన నాంపల్లి ఎసిబి కోర్టు


అరెస్టయిన ప్రభుత్వ ఉద్యోగులు రవి, ఆదిత్య, రఘుపతిరెడ్డి, గణేష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి22:** బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీలో అక్రమాల కేసులో అరెస్ట్‌లు మొదలయ్యాయి. ఈ మేరకు గొర్రెల పంపిణీ స్కామ్‌లో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. వీరిలో కామారెడ్డి వెటర్నరీ ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ రవి,మేడ్చల్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదిత్య,రంగారెడ్డి జిల్లా భూగర్భ జలఅధికారి రఘుపతిరెడ్డి,వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గణేష్ ఉన్నారు. నలుగురు నిందితులను నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరచగా... మార్చి 7 వరకు రిమాండ్ విధించింది. దీంతో నిందితులను చంచల్‌గూడా జైలుకు తరలించారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన కుంభకోణానికి సంబంధించి కేసును ఏసీబీ విచారణ చేస్తున్న విషయం తెలిసిందే. దర్యాప్తులో ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై... నకిలీ బినామీ ఖాతాలతో దాదాపు రూ.2.10 కోట్ల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని అధికారులు తేల్చారు. గొర్రెల కొనుగోలు దారులకు డబ్బులు చెల్లించకుండా బ్రోకర్ల అకౌంట్‌లో డబ్బులు డిపాజిట్ చేశారు. కాగా, గుంటూరు జిల్లాకు చెందిన గొర్రెల పెంపకందారులు ఇచ్చిన ఫిర్యాదుపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏసీబీ అధికారులు రికార్డుల పరిశీలన,బాధితుల నుంచి వివరాలు సేకరించి విచారణ చేపట్టారు. బినామీల పేర్లతో నిధులను దారి మళ్లించారనే ఆధారాలను సేకరించారు. ఈ కేసులో పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు,కాంట్రాక్టర్ల పాత్రలపైనా ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న గొర్రెల పంపిణీ పథకంలో అక్రమాలు జరిగాయని బాధితులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి గొర్రెలు కొనుగోలు చేసివారికి డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని బాధితులు అప్పట్లో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసును పోలీసు ఉన్నతాధికారులు ఏసీబీకి బదిలీ చేశారు. దీంతో >>7

## కరెంట్ 'కట్' చేస్తే... ఖబడ్దార్!

### సస్పెండ్ చేస్తానని అధికారులను హెచ్చరించిన సిఎం రేవంత్.. కుట్రలు సహించబోనని వార్నింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి22:** రాష్ట్రంలోఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠినచర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత >>2

## రూ. 2500 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

### పైలట్ ప్రాజెక్టుగా మధిర: డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్నేషనల్ స్కూల్స్‌కి ధీటుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణాలను చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. రూ. 2500 కోట్లతో 100 పాఠశాలల భవనాలను నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా మధిర నియోజకవర్గాన్ని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ రాజ్యంలో పాఠశాలల మౌలికవసతుల కల్పనకుపెద్దపీట వేస్తున్నామన్నారు.అందులో భాగంగానే రాబోయే 2024-25 విద్యాసంవత్సరంలో రూ.2500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 100ఎస్సీ,బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఒక్కో రెసిడెన్షియల్ స్కూల్‌కి ప్రభుత్వం రూ.25 కోట్ల చొప్పున మంజూరు చేసిందన్నారు. భవన నిర్మాణాలకుగాను బడ్జెట్‌లో నిధుల కేటాయింపు కూడా జరిగినందున భవన నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని డిప్యూటీ సీఎం భట్టి అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు రెసిడెన్షియల్ స్కూల్స్ వేర్వురుగా ఉన్నట్లుగా కాకుండా ఇక ముందు నిర్మించే భవనాలు ఒకచోట ఉండేవిధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు.

# ఇంకుతున్న రిజర్వాయర్లు!

### వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలకు సిఎం రేవంత్ ఆదేశం

### తాగునీటి కోసం కెఆర్‌ఎంబికి లేఖ

### సూక్ష్మస్థాయి ప్రణాళిక జిహెచ్‌ఎంసికి: ముఖ్యమంత్రి

**హైదరాబాద్,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని ఇందుకు అవసరమైన అన్నిజాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాభావంతో జలాశయాలు డెడ్‌స్టోరేజికి చేరుకున్నాయని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉన్న నీటిని గరిష్ఠ ప్రయోజనాలకుఅనుగుణంగా వాడాలని ఆయన అధికారులకు సూచించారు. డాక్టర్ బిఆర్‌అంబెద్కర్ సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి సాగునీరు,తాగునీరు అంశాలపై పట్టణాభివృద్ధి,పురపాక, పంచాయతీరాజ్,తాగునీటి సరఫరా శాఖలఅధికారులతో సమీక్షచేశారు. తొలుత రాష్ట్రంలోని జలాశయాల్లో ఉన్న నీటి నిల్వలు తాగునీటికి అవసరమయ్యే నీటి పరిమాణంపై అధికారులు గణాకంకాలతో వివరించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ నగరాలు,పట్టణాలు,పల్లెలు,తండాలు,గూడెం, ఎస్సీకాలనీలు అనే తేడా లేకుండా ప్రతి జనవాసప్రాంతాలకు తాగు నీరు అందించేందుకు సమగ్ర కార్యాచణ ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. తాగునీటి కోసమంటూ నాగార్జునసాగర్ నుంచి 9 టిఎంసిలకు పైగానీరు ఆంధ్రప్రదేశ్ తీసుకొందని అంత పెద్దమొత్తం తాగునీరు ఎక్కడ వినియోగించారో క్షేత్రస్థాయిలో ఉండే వాస్తవాలతో మదింపుచేయాలనిఆయన అధికారులకు సూచించారు. నాగార్జునసాగర్,శ్రీశైలంనుంచి ఎంత నీరు అవసరం అవుతుందో వాటిని లెక్కించి కృష్ణానది యాజమాన్యబోర్డుకు లేఖ రాయాలని ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి తెలిపారు. గత ఏప్రిల్ నెలాఖరులో మే మాసం ఆరంభలో కురిసిన వర్షాల కారణంగా జూరాలలో నీరునిండి తాగునీటికి ఇబ్బంది రాలేదని ప్రస్తుతసంవత్సరం అలాంటి వర్షాలు పడితే నీరు రావొచ్చు కానీ అకాలవర్షం కోరుకోవడం >>7

## సార్వత్రిక ఎన్నికల వేళ మార్చి 3న కేంద్ర కేబినెట్ భేటీ

2లో





గురువారం మేడారంలో జనసంద్రమైన జంపన్నవాగు

# వనం నుండి జనంలోకి సమ్మక్క



తుపాకీ పేల్చి ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎస్పీ శబరీష్

## సెంట్రల్ వర్సిటీకి సమ్మక్క సారలమ్మ పేరు

**ఈ యేడాది నుండే యూనివర్సిటీ విద్యార్థులకు అడ్మిషన్‌లు**

**జాకారంలో యూత్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ భవనం ఏర్పాటు**

**ఎన్నికల తరువాత శాశ్వత భవన నిర్మాణానికి భూమిపూజ**

**రూ.900ల కోట్లు మంజూరు చేసిన కేంద్రం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

**మేడారం, ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రజలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు గాను కేంద్ర ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్ని విధాలుగా చర్యలు చేపట్టారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం మేడారాన్ని సందర్శించి సమ్మక్క సారలమ్మదేవతలకు పూజలు చేసి మొక్కులు సమర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ .. మేడారంకు అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు వచ్చే విధంగా మోడీ ప్రభుత్వం బంగారు బాటలు వేసిందన్నారు. అంతేకాకుండా సెంట్రల్ యూనివర్సిటీకి సమ్మక్క సారలమ్మ దేవతల నామకరణం చేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది నుండే యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులకు అడ్మిషన్‌లు కూడా ప్రారంభించినట్లు తెలిపారు. తెలంగాణతో పాటు మారుమూల ప్రాంతాలైన అన్ని రాష్ట్రాల నుండి అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ యూనివర్సిటీలో చదువుకోవచ్చునని అన్నారు. ములుగు జిల్లాలోని జాకారంలో యూత్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ భవనం ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ యూనివర్సిటీకి ముఖ్య సలహాదారులుగా హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ నుండి ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల తరువాత శాశ్వత భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తామని అన్నారు. ఇప్పటికే 337 ఎకరాల భూమిని సేకరణ చేశామని, మిగతా భూమి కోసం సర్వే చేస్తున్నామని తెలిపారు. యూనివర్సిటీలో భవనాల నిర్మాణానికి ప్రధానమంత్రి మోడీ రూ.900ల కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట హైదరాబాద్ వరంగల్ నగరాలకు చెందిన పార్టీ శ్రేణులు, ముఖ్య క్యాడర్, జిల్లా నాయకులు, తదితరులు ఉన్నారు.

**మేడారం, ప్రభాతవార్త:** కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలను తీర్చే సమ్మక్క తల్లి ఆదివాసీలకే అవతరించెను. రెండు రోజులుగా ఎప్పుడా అని భక్తులు ఎదురుచూస్తున్నారు. బుధవారం రోజున సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, జంపన్నలు గద్దెలకు చేరారు. సమ్మక్కను గురువారం రాత్రి తరలించుటకు చిలకలగుట్టకు పూజారులు చేరారు. ఊరిలోని సమ్మక్క గుడికి ఆదేరాలు (దేవుని కండలు)లతో సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన మునేందర్ ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడబిడ్డలు, ముత్తైదువులు నూతన వస్త్రాలను ఆడబిడ్డకు సమర్పించి పూజార్లతో పాటు డోలు వాయిద్యాలతో గుడికి పయనమయ్యారు. సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అక్కడ నుండి డోలు వాయిద్యాలతో ఊరిలోని గుడికి వెళ్లారు. సమ్మక్కదేవత ఆగమనానికి ముందుగా దేవుని కుండలను గుడిలో ఉంచి దూప, దీప నైవేద్యం చేశారు. ఆ తరువాత గద్దెలకు చేరుకుని పసుపు, కుంకుమలు పెట్టి మొక్కులు సమర్పించారు. దేవుని కుండలను ఊరేగింపుగా తీసుకుని వెళ్తున్న తరుణంలో పూజార్ల ఇండ్లలోని ముత్తైదువులు, ఆడబిడ్డలు, నీళ్ళారబోసి దీవెనలు అందుకున్నారు.

**చిలకలగుట్టకు వెళ్ళిన పోలీసు రోప్‌పార్టీ బలగాలు**

సమ్మక్క దేవతను తీసుకువచ్చేందుకు రోప్ పార్టీ పోలీసులు, అభ్యుదయ సంఘం సభ్యులు తుడుందెబ్బ నాయకులు, పూజార్లు, గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత చిలకలగుట్టకు చేరారు. బందోబస్తు కోసం జిల్లా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలను మోహరించారు. హైమన్ లైట్ల నడుమ ప్రభుత్వం తరుపున అధికారికంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐటీడీఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ శ్రీజ,

### డోలు వాయిద్యాలు, మేళతాళాలు, తుపాకీ కాల్పుల మధ్య నడుమ గుట్ట నుండి గద్దెకు

### భక్తుల పుణ్యస్నానాలతో పులకించిన జంపన్నవాగు

**ప్రభుత్వం తరపున మొక్కులు సమర్పించిన మంత్రులు, కలెక్టర్ త్రిపాఠి**



బంగారంతో మొక్కులు చెల్లించేందుకు తరలివస్తున్న భక్తులు

మరికొందరు అధికారులు మంత్రి సీతక్క గుట్టకు చేరుకున్నారు. భారీ ఎత్తున బలగాలు మోహరించడంతో భక్తులు దగ్గరికి రాకుండా నిరోధించగలిగారు. గుట్ట నుండి సమ్మక్క కిందకు రావడానికి సుమారు 2 గంటల సమయం పడుతుంది. ఈ విషయం తెలుసుకున్న భక్తులంతా పొలాల నుండి చిలకలగుట్టకు చేరేందుకు ప్రయత్నించారు. లక్షలాది మంది భక్తులు చిలకలగుట్టకు చేరుకుంటే దేవత ఆగమనానికి కష్టంగా మారుతుంది. ముందు జాగ్రత్త చర్యగా పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తును చేపట్టారు.

**వనం నుండి జనంలోకి చేరిన సమ్మక్క**

కోట్లాది మంది భక్తులు కోరిన కోరికలు తీర్చే ఆదివాసీలకే అయిన సమ్మక్క తల్లి చిలకలగుట్టలో కొలువు దీని ఉంది. గురువారం రాత్రి అడవి నుండి ప్రభుత్వ లాంఛనాలతో గద్దెలకు చేరుకున్నారు. కోట్లాది మంది భక్తులు సమ్మక్క తల్లి రాకతో తనివితీరా మొక్కులను సమర్పించుకున్నారు. చిలకలగుట్ట నుండి మొదలుకొని గద్దెల వరకు కూడా రోడ్లన్నీ భక్తులతో నిండిపోయాయి. ఇసుక పోస్తే రాలని విధంగా భక్తజనుల రాకతో ఆతలా కుతలం అయిపోయింది

**నేడు ముక్కోటి భక్తులు తల్లులకు మొక్కులు**

సమ్మక్క సారలమ్మ తల్లులు గద్దెలకు చేరిన మరుసటి రోజే శుక్రవారం రోజున మొక్కులు చెల్లించుకుంటారు. తెలంగాణ రాష్ట్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన కోట్లాది మంది భక్తులు మొక్కులను సమర్పించుకుని తనివితీరా పూజలు చేస్తారు. వెళ్ళొస్తాం అమ్మ .. మమ్మల్ని దీవించవమ్మ .. చల్లంగా ఉన్నట్లయితే మళ్ళొచ్చే జాతరకు గద్దెలకు చేరుకుంటామని మొక్కులు ఇచ్చి పిల్లా పాపలతో మూట ముళ్ళె సర్దుకొని శుక్రవారం సాయంత్రం గమ్యస్థానాలకు చేరుకుంటారు.

## సార్వత్రిక ఎన్నికల వేళ మార్చి 3న కేంద్ర కేబినెట్ భేటీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో మార్చి 3న కేంద్ర మంత్రిమండలి సమావేశం కానుంది. ఢిల్లీ చాణక్యపురిలోని సుష్మాస్వరాజ్ భవన్‌లో కేబినెట్ భేటీ ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి మార్చి రెండో వారంలో షెడ్యూల్ ప్రకటించే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్నాయి. దేశవ్యాప్తంగా జరిగే లోక్‌సభ ఎన్నికల ప్రకటనకు కొన్ని రోజుల ముందే కేబినెట్ భేటీ కానుండటంతో ప్రాధాన్యం సంతరించుకుంది. ఒకవైపు లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లో పర్యటించి ఎన్నికల సంసిద్ధతను పర్యవేక్షిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ మార్చి 9 తర్వాత ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం శాసనసభలకు 2024 మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇక వీటితోపాటు జమ్మూకశ్మీర్‌లోనూ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఇసి భావిస్తున్నట్లు తెలుస్తోంది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:22/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 784823
2nd Prize Rs.7000/- 44955
3rd Prize Rs.3500/-
00735 02381 11905 19841 40776
43013 43720 78448 84293 85203
4th Prize Rs.200/-
0364 0437 2149 2301 3945 5229 5990
8887 8891 9596
5th Prize Rs.100/-
1507 3309 3954 4329 6369 6438 6460
7452 8021 9500
6th Prize Rs.50/-
0086 1556 2773 3907 6063 7767 9159
0101 1683 3018 4019 6393 7956 9180
0197 1843 3229 4153 6536 7983 9191
0431 1864 3281 4214 6680 8098 9368
0493 1901 3327 4346 6863 8178 9388
0536 2022 3350 4412 6914 8512 9430
0582 2034 3515 4491 6917 8647 9433
0815 2175 3534 4534 6997 8663 9638
0952 2182 3643 4635 7069 8677 9663
0979 2277 3715 5098 7082 8811 9823
1011 2351 3765 5104 7316 8852
1186 2428 3766 5326 7540 8892
1371 2655 3844 5340 7609 9063
1452 2692 3846 5508 7698 9083
1469 2704 3866 6021 7738 9142

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 482302
2nd Prize Rs.7000/- 65470
3rd Prize Rs.3500/-
10411 16187 32631 42634 68982
75204 82224 83780 86423 95903
4th Prize Rs.200/-
2647 3067 4361 4445 6627 7346 7668
8939 9024 9203
5th Prize Rs.100/-
2387 3430 3515 4368 4744 5329 5350
6175 8445 9483
6th Prize Rs.50/-
0022 1618 3694 5265 6491 7872 9438
0037 1689 3709 5368 6634 7943 9487
0119 1755 3726 5374 6642 8193 9514
0125 1909 3829 5387 6869 8323 9588
0212 2090 3849 5463 6955 8478 9705
0252 2185 3850 5482 7048 8510 9713
0561 2403 3966 5656 7070 8627 9766
0698 2606 4293 5663 7276 8657 9841
0815 2613 4348 5684 7367 8665 9852
0921 2700 4461 5688 7385 8803 9972
0924 2775 4468 5703 7633 8994
0977 3076 4560 5936 7655 9098
1026 3132 4623 6210 7683 9229
1259 3248 4736 6238 7753 9277
1512 3459 4874 6481 7829 9374

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:22/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 135326
2nd Prize Rs.7000/- 91757
3rd Prize Rs.3500/-
00584 00878 05102 23136 33616
38175 42138 56525 62515 83318
4th Prize Rs.200/-
1711 1863 2657 2820 3572 4904 5511
5963 8348 8630
5th Prize Rs.100/-
1546 2415 3209 3520 3588 4154 4637
7340 7882 8774
6th Prize Rs.50/-
0045 1695 3030 4768 6691 7887 9417
0050 1709 3177 4797 6778 7889 9498
0071 1732 3206 4852 6860 7978 9623
0117 1955 3211 4920 6969 8001 9649
0302 2018 3241 4944 7084 8077 9676
0603 2125 3310 5138 7134 8279 9680
0709 2345 3370 5428 7155 8455 9767
0832 2346 3395 5852 7160 8513 9831
0846 2401 3446 6091 7269 8520 9849
0985 2421 3563 6099 7293 8682 9865
1005 2494 3636 6406 7617 8759
1205 2788 3661 6461 7640 8896
1287 2879 3706 6587 7708 8961
1583 2902 4161 6593 7743 9037
1689 2959 4318 6607 7829 9232

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 251600
2nd Prize Rs.7000/- 08852
3rd Prize Rs.3500/-
08330 10302 20346 34130 34581
45165 45813 76330 77977 82773
4th Prize Rs.200/-
0011 0132 2128 2436 4966 5573 5790
7317 7367 9579
5th Prize Rs.100/-
1381 2671 2897 4502 5489 5518 6867
7061 7469 9877
6th Prize Rs.50/-
0013 1648 3144 4866 6612 8202 9358
0027 1772 3147 4956 6636 8268 9445
0336 2015 3161 4964 6718 8290 9473
0379 2204 3226 4969 6813 8350 9497
0533 2211 3233 4981 6860 8521 9555
0582 2275 3480 5002 6905 8591 9717
0606 2341 3662 5121 7038 8609 9786
0749 2362 3688 5207 7064 8651 9873
0877 2534 3881 5338 7071 8656 9875
0976 2609 3968 5439 7082 8682 9975
1342 2704 4087 5740 7119 8796
1383 2927 4266 5786 7180 8816
1512 2935 4315 6388 7395 8966
1523 2962 4391 6504 7398 9009
1610 3117 4567 6534 7424 9052

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:22/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 368173
2nd Prize Rs.7000/- 17558
3rd Prize Rs.3500/-
05496 12364 13886 59261 62963
63270 75065 84363 85295 89793
4th Prize Rs.200/-
0507 0739 4982 5006 5535 7690 8688
9211 9488 9527
5th Prize Rs.100/-
1780 1986 5692 6707 7002 7062 7641
8947 9180 9361
6th Prize Rs.50/-
0007 1179 2547 4321 5468 6662 9173
0046 1188 2554 4352 5473 6796 9293
0068 1272 2605 4559 5475 7430 9325
0157 1336 2668 4630 5490 7440 9517
0180 1365 2704 4736 5616 7458 9623
0330 1420 2733 4738 5646 7469 9689
0464 1473 2764 4763 5688 7709 9698
0513 1489 2775 4770 5733 7897 9785
0746 1909 2829 4773 5915 8176 9786
0771 1946 3055 4914 6365 8550 9829
0918 2153 3176 4975 6438 8598
0940 2177 3815 4992 6454 8848
0958 2230 3868 5035 6484 8884
1033 2494 4060 5137 6504 8918
1115 2504 4131 5396 6561 9100

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 863783
2nd Prize Rs.7000/- 77167
3rd Prize Rs.3500/-
24008 29939 35864 47169 52944
57139 59546 80341 83447 97360
4th Prize Rs.200/-
2072 2181 2611 4455 8125 8885 8916
9310 9494 9812
5th Prize Rs.100/-
0491 1671 1815 2890 5539 6359 7242
8097 8637 9065
6th Prize Rs.50/-
0022 1436 3621 5340 6697 7954 9539
0113 1757 3622 5377 6735 8218 9548
0254 1783 3706 5546 6786 8240 9624
0326 1985 3803 5582 6790 8241 9653
0470 2059 3978 5688 6923 8344 9725
0579 2127 3989 5720 6957 8374 9835
0581 2236 4203 5740 6967 8498 9919
0664 2688 4231 5894 7054 8719 9923
0758 2799 4346 6063 7147 8806 9941
1026 3126 4757 6227 7217 8811 9963
1133 3255 4821 6241 7448 8859
1185 3296 4862 6313 7739 9231
1229 3406 5106 6330 7770 9348
1377 3452 5176 6630 7815 9388
1398 3560 5245 6655 7847 9435

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:22/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 567884
2nd Prize Rs.7000/- 35853
3rd Prize Rs.3500/-
03771 04682 07807 10327 25519
34533 43277 54483 62953 94121
4th Prize Rs.200/-
1692 1868 1969 3594 4062 4226 6281
6742 9148 9617
5th Prize Rs.100/-
0364 3269 3813 4117 4469 4646 6502
7306 9149 9521
6th Prize Rs.50/-
0066 1211 2545 3718 5630 7819 9199
0076 1264 2578 3963 6020 7949 9230
0092 1276 2580 3982 6033 8108 9390
0099 1347 2671 4173 6149 8228 9407
0148 1444 2690 4290 6496 8360 9499
0171 1451 2707 4407 6553 8362 9522
0433 1531 2765 4421 6661 8463 9531
0601 1537 3013 4429 6765 8586 9535
0614 1549 3352 4906 6773 8608 9601
0644 1763 3419 4907 6856 8817 9823
0648 1978 3449 4938 6914 8820
0718 2023 3460 5031 7030 8830
0848 2081 3497 5249 7050 8846
0893 2227 3504 5254 7153 8905
1159 2253 3534 5431 7437 9075

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 952442
2nd Prize Rs.7000/- 77687
3rd Prize Rs.3500/-
00235 03035 15656 70741 73087
76843 86082 86412 86648 87420
4th Prize Rs.200/-
1043 2199 2511 3182 4573 5265 6709
7218 7252 7859
5th Prize Rs.100/-
1434 2648 4335 5469 5537 6111 6151
6836 6908 9217
6th Prize Rs.50/-
0116 1441 2888 4577 6363 7857 9058
0128 1625 2922 4835 6452 7973 9233
0141 1779 2962 5165 6655 8111 9503
0169 1811 3141 5174 6931 8132 9511
0444 1839 3176 5239 7014 8263 9559
0458 1884 3397 5402 7036 8307 9672
0482 1905 3549 5416 7168 8337 9728
0635 1906 3627 5483 7200 8572 9740
0732 1913 3777 5605 7296 8612 9848
0900 2183 3845 5884 7381 8752 9921
0914 2373 4021 5930 7616 8802
0939 2542 4093 6032 7670 8824
1292 2763 4102 6154 7712 8951
1348 2783 4115 6178 7740 8965
1440 2879 4279 6267 7786 9050

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:22/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 665239
2nd Prize Rs.7000/- 43804
3rd Prize Rs.3500/-
14849 22704 30618 44600 51392
57747 58056 68518 91328 93859
4th Prize Rs.200/-
1892 2838 4020 5242 5992 7972 8197
8300 9540 9551
5th Prize Rs.100/-
0169 2647 4057 4572 4998 5543 6412
8301 9429 9487
6th Prize Rs.50/-
0067 1433 2394 3707 5268 7025 8751
0153 1484 2733 3869 5317 7050 8879
0296 1504 2786 3894 5344 7111 9278
0406 1528 2836 3895 5670 7179 9502
0663 1564 3029 3901 5797 7201 9590
0670 1598 3078 4112 5855 7202 9738
0812 1772 3185 4160 6044 7267 9740
0859 1829 3284 4332 6046 7735 9785
0866 1869 3397 4381 6085 7746 9796
1066 1898 3437 4397 6389 8022 9812
1098 2016 3524 4784 6471 8025
1223 2042 3552 4877 6764 8109
1227 2147 3654 4910 6858 8581
1265 2261 3674 5178 6885 8714
1353 2340 3699 5188 6942 8746

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 368965
2nd Prize Rs.7000/- 57924
3rd Prize Rs.3500/-
31814 55974 72343 73123 77008
77684 80423 84261 97608 99400
4th Prize Rs.200/-
0778 1638 2608 3362 4967 6028 6602
6769 7511 9997
5th Prize Rs.100/-
0875 2139 2360 2930 4522 4878 5589
6449 9662 9788
6th Prize Rs.50/-
0198 1630 3130 4630 6321 7777 9121
0225 1677 3246 4668 6407 7902 9130
0325 1722 3409 4688 6522 8345 9245
0399 1776 3424 4865 6611 8547 9273
0501 1778 3431 4881 6668 8558 9369
0574 1880 3536 4935 6961 8635 9550
0630 2052 3573 5008 7381 8652 9617
1024 2152 3895 5013 7432 8699 9777
1025 2181 4008 5183 7482 8765 9856
1068 2316 4034 5187 7485 8910 9923
1099 2337 4102 5280 7556 8963
1266 2589 4364 5306 7623 8995
1290 2596 4370 5645 7653 9002
1368 2918 4405 5887 7734 9018
1374 3044 4471 6237 7758 9116

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:22/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 929600
2nd Prize Rs.7000/- 53101
3rd Prize Rs.3500/-
18369 18827 31506 42211 64132
64589 75482 86267 86984 97679
4th Prize Rs.200/-
1095 1454 1665 1681 2171 3292 3632
4834 5254 7565
5th Prize Rs.100/-
0674 1402 2418 3739 3909 3989 4644
8150 8936 9608
6th Prize Rs.50/-
0008 1912 3554 4688 6185 7866 9351
0104 1921 3703 4747 6406 8018 9407
0114 2022 3771 4883 6521 8061 9540
0216 2128 3810 4898 6608 8107 9618
0280 2284 3878 5019 6613 8218 9667
0416 2312 3885 5023 6709 8243 9672
0494 2357 3974 5078 6990 8292 9793
0721 2461 4096 5267 7182 8353 9821
1102 2748 4103 5372 7195 8372 9937
1275 2777 4147 5462 7345 8420 9983
1335 2782 4342 5567 7358 8595
1651 2847 4505 5640 7392 8861
1659 3035 4533 5945 7551 8934
1722 3046 4534 5990 7579 9192
1859 3514 4557 6020 7792 9279

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 417878
2nd Prize Rs.7000/- 63956
3rd Prize Rs.3500/-
17361 28333 28737 39117 41777
52678 63576 74373 85953 96225
4th Prize Rs.200/-
0140 0887 1479 2932 4462 5113 5477
7017 8141 9910
5th Prize Rs.100/-
1232 1831 3494 4303 5351 6237 6392
8539 9799 9819
6th Prize Rs.50/-
0059 1442 3232 4855 5951 7466 9106
0230 1503 3244 5021 5968 7580 9175
0241 1756 3325 5031 6020 7596 9285
0369 1778 3362 5080 6045 7717 9325
0398 1862 3433 5152 6099 7747 9622
0442 1904 3491 5281 6239 7884 9662
0528 2009 3523 5291 6489 7886 9745
0615 2254 3607 5490 6507 7997 9839
0886 2285 3655 5622 6549 8308 9843
0888 2308 3934 5731 6683 8363 9964
1108 2409 4055 5756 6764 8672
1151 3050 4190 5807 7199 8732
1233 3061 4543 5824 7245 8768
1258 3111 4615 5894 7348 8801
1282 3197 4750 5917 7371 8960

## కరెంట్ 'కట్' చేస్తే.. ఖబడ్దార్!

>> విద్యుత్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తోందని,ప్రభుత్వం తరపున ఎక్కడా విద్యుత్ కోతలను విధించటం లేదని సిఎం స్పష్టం చేశారు. గతంలో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పెరిగిందని చెప్పారు. ఇటీవల పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు విద్యుత్‌పై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి అధికారులు,సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం హెచ్చరించారు. గతంలో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ,కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదేనని విద్యుత్ శాఖ అధికారులను సిఎం అప్రమత్తం చేశారు. సచివాలయంలో గురువారం గృహజ్యోతి,రూ.500కే సిలిండర్ పథకాలపై సమీక్షకు ముందు ముఖ్యమంత్రి విద్యుత్ కోతలపై సాగుతున్న ప్రచారంపై అధికారులను ప్రశ్నించారు. గతేడాదితో పోల్చితే గత రెండు నెలల్లో విద్యుత్ సరఫరా ఎక్కువగా చేసినట్లు ట్రాన్స్‌కో,జెన్‌కో సిఎండి రిజ్వీ సమాధానం ఇచ్చారు. ఇటీవల రాష్ట్రంలో మూడు సబ్‌స్టేషన్ల పరిధిలో కొంతసేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని తెలిపారు. దానికి కారణాలు ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సబ్‌స్టేషన్లలో లోడ్ హెచ్చుతగ్గులను డీఈలు సరి చూసుకుంటే ఉండాలని, అలా చూసుకోకపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలియజేశారు. అలా నిర్లక్ష్యంగా,అజాగ్రత్తగా వ్యవహరించే అధికారులు,సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏవైనా మరమ్మతులు,ఇతర అంశాలకు సరఫరా నిలిపివేయాల్సి వస్తే ముందుగానే ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన కొందరు క్షేత్ర స్థాయి సిబ్బంది అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ఉద్దేశపూర్వకంగా కోతలు పెడుతున్నారనే సమాచారం తమకు ఉందని సిఎం హెచ్చరించారు. ఎక్కడైనా ఐదు నిమిషాలకు మించి విద్యుత్ సరఫరా నిలిచిపోతే అందుకు గల కారణాలపై వెంటనే సమీక్షించుకోవాలని చెప్పారు. సాంకేతిక, ప్రకృతిపరమైన కారణాలు మినహా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కోతలకు కారణమైతే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో డిమాండ్‌కు అనుగుణంగా సరిపడేంత విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని,విద్యుత్ అవసరం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్ మాసాల్లో పీక్ సీజన్‌కు సరిపడేంత విద్యుత్‌ను అందించే కార్యాచరణను ఇప్పటికే సిద్ధం చేసుకుందని సిఎం పేర్కొన్నారు. ఫిబ్రవరిలో ఒకటో తేదీ నుంచి 13వ తేదీ వరకు రోజున 264.95 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా అయింది. గత ఏడాది అదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా జరిగిందన్నారు. నిరుడు జనవరిలో 230.54 మిలియన్ యూనిట్లు సరఫరా కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే ఎక్కువగా 243.12 మిలియన్ యూనిట్లు సరఫరా అయిందని పేర్కొన్నారు.



అహ్మదాబాద్‌లో గురువారం అమూల్ మిల్క్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధాని మోడీ

## ప్రజాదరణలో మోడీ టాప్!

### అంతర్జాతీయ సర్వేలో వెల్లడి

**రెండో స్థానంలో మెక్సికో అధ్యక్షుడు, మూడో ర్యాంకులో స్విస్ ప్రధాని**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రజాదరణలోప్రధాని నరేంద్రమోడీకి తిరుగులేని ఆదరణ ఉన్నట్లు మరోసారి రుజువు అయింది. దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా మోడీకి ఆదరణ ఉన్నట్లు ఒక అంతర్జాతీయ సర్వేలో తేలింది. మార్నింగ్ కన్సల్ట్ సర్వే విడుదలచేసిన ర్యాంకింగ్స్ జాబితాలో భారత ప్రధాని నరేంద్రమోడీ 77శాతం రేటింగ్‌తో టాప్‌లో నిలిచారు. భారత దౌత్యవిధానం కేంద్రప్రభుత్వవిధానాలు, సంస్కరణలు దేశాన్ని అగ్రస్థానంలో నిలబెడుతున్నాయి. ఈ ఏడాది తొలిక్వార్టర్‌కు సంబంధించి సేకరించిన డేటాతో ఈ లిస్టును వెలువరించినట్లు మార్నింగ్ కన్సల్ట్‌సంస్థ తెలిపింది. ఆయా దేశాలకు చెందిన పౌరుల అభిప్రాయాలను క్రోడీకరించి వారం రోజుల సగటు అభిప్రాయాలను పరిగణనలోనికితీసుకుని నివేదిక తయారుచేసినట్లు వెల్లడించింది. మోడీ తర్వాతస్థానంలో 64శాతం రేటింగ్‌తో మెక్సికో అధ్యక్షుడు మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రడార్ నిలిచారు. స్విట్జర్లాండ్‌ప్రధాని అలైన్ బెర్సెట్ 57శాతం రేటింగ్‌తోమూడో ర్యాంకును దక్కించుకోగా పోలండ్‌ప్రధాని డొనాల్డ్ టస్క్ 50శాతం రేటింగ్‌తో నాలుగోస్థానంలోను ఐదో స్థానంలో బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వా 47శాతం రేటింగ్‌తో నిలిచారు. ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోని ఆల్బనీస్ 45శాతంరేటింగ్‌తో ఆరోస్థానంలో ఉంటే తర్వాత స్థానాల్లో వరుసగా ఇటలీప్రధాని జార్జియా మెలోని 44శాతం, స్పెయిన్‌ప్రధాని పెడ్రో సాంచెజ్ 38శాతంతో ఉన్నారు. కాగా ఈ జాబితాలో భారత సంతతికి చెందిన వ్యక్తిబ్రిటన్‌ప్రధాని రిషి సునక్ 27శాతం జనాదరణతో 12వ స్థానం దక్కించుకున్నారు.

## కేజ్రీవాల్‌కు ఏడోసారి ఇడి సమన్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఇడి మరోసారి సమన్లు జారీచేసింది. ఢిల్లీ మద్యం కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి ఏడోసారి నోటీసులు అందించింది. ఫిబ్రవరి 26న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఇప్పటివరకు కేజ్రీవాల్‌కు ఆరుసార్లు నోటీసులు జారీచేయగా, ఒక్కసారి కూడా ఆయన హాజరు కాలేదు. ఇటీవల ఆరోసారీ ఇడి విచారణకు కేజ్రీవాల్ దుమ్మా కొట్టిన విషయం విదితమే. ఈ వ్యవహారం కోర్టులో ఉన్న తరుణంలో విచారణకు నోటీసులు పంపించడం చట్టవిరుద్ధమని ఆప్ ఆరోపించింది. మనీలాండరింగ్ కేసులో విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరుపై దర్యాప్తు సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ ఫిర్యాదుపై ఇటీవల కోర్టు సమన్లు జారీచేయడంతో ఆయన విడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయస్థాన విచారణకు హాజరయ్యారు.

### వారం - వర్జ్యం

తేది : 23-02-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి మ.3.34, ఆశ్లేష రా.7.24
వ.ఉ.6.57-8.44, దు.ఉ.8.59-9.46
2) మ.12.53-1.40, శతభిష కార్తె
శుభసమయం ఉ.9.40-10.15
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

### వార్తాఫలం

**మేషం:** సుదూరప్రాంత ప్రయాణాలు సానుకూల పడతాయి. విందులో పాల్గొంటారు

**వృషభం:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాదులలో అధిక శ్రమను కలిగి ఉంటారు. దైవదర్శనం.

**మిథునం:** సంజాయిషీలను ఇవ్వవలసి రావచ్చు. ఆర్థికంగా ఈ రోజు అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం:** జీవితభాగస్వామితో విభేదాలు సమసి పోతాయి. క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యతనిస్తారు.

**సింహం:** ప్రభుత్వ పరంగా లాభించవలసిన అంశాలు ఓ కొలిక్కి వస్తాయి. వస్తు కొనుగోలు.

**కన్య:** సరికొత్త వ్యాపారాలు చేసే వారు సన్నిహితమవుతారు. మీ వ్యూహాలు ఫలిస్తాయి.

**తుల:** పెద్దగా అనుభవం లేని అంశాలపట్ల ఈ రోజు దృష్టిని సారిస్తారు. సభలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగిన వ్యాపారస్తులకు అనుకూలం. రుణాలు చేస్తారు.

**ధనుస్సు:** విలువైన కాలాన్ని ఉపయోగించుకుంటారు. కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి.

**మకరం:** కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలు శ్రేయస్కరం. ఆర్థిక స్థితిగతులు బాగుంటాయి.

**కుంభం:** సలహాలు సూచనలతో ఇతరులను మార్చలేమని తెలుసుకుంటారు. ధనలాభం.

**మీనం:** సర్వసాధారణమైన విషయాలకు భావోద్వేగం కలిగి ఉంటారు. ఇష్ట దైవదర్శనం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కం. హైదరాబాద్

# బిజెపి అధికారంలో ఉంటే దేశ సమైక్యతకే ప్రమాదం

## ఎన్నికల బాండ్లు ప్రజాస్వామ్యానికి హానికరం

## సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో వెళ్లేందుకు అవకాశాలు: తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** బిజెపి అధికారంలో ఉంటే దేశ సమైక్యతకే ప్రమాదకరమని సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు అన్నారు. ఫెడరలిజం లేకుండా దేశం ఐక్యంగా ఉండబోదని, దేశాన్ని సమైక్యంగా ఉంచాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గద్దెదించాలని ఆయన పిలుపునిచ్చారు.

గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రెండు రోజుల పాటు సిపిఎం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలు ప్రారంభమయ్యాయి. పార్టీ సీనియర్ నేత సారంపల్లి మల్లారెడ్డి పార్టీ పతా కాన్ని ఆవిష్కరించి, అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించారు. చెరుపల్లి సీతారాములు, జి.నాగయ్య, పి.సుదర్శన్, టి.జ్యోతి, ఎండి.అబ్బాస్ అధ్యక్షవర్గంగా వ్యవ హరించగా జ్యోతి సంతాపతీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. సభలో బి.వి.రాఘవులు మాట్లాడుతూ 370 ఎంపి స్థానాలు సొంతంగా, మిత్రపక్షాలతో కలిసి 400 స్థానాలు గెలుస్తామంటున్నారని, జమ్ముకశ్మీర్‌ను విచ్ఛిన్నంచేసి ప్రత్యేక అధికారాలున్న 370 అధికరణాన్ని కేంద్రం రద్దు చేసిందని, అందుకే వచ్చే ఎన్నికల్లో 370 సీట్లు లక్ష్యంగా నిర్దేశించు కుంద న్నారు. ఎన్నికల కమిషన్ స్వయంప్రతిపత్తిని నాశనం చేసిందన్నారు. కార్పొరేట్ శక్తులు ప్రజాస్వామ్యాన్ని నిర్ణయించే పరిస్థితి వచ్చిందని, ఎన్నికల బాండ్లు ప్రజాస్వామ్యానికి హానికరమని రాఘవులు విమర్శించారు. రాష్ట్రంలో 17 ఎంపి సీట్లు గెలుస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని, కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌కు ఓట్లేస్తే మూసీనదిలో వేసినట్లేనని ఆయన అంటున్నారని, కిషన్‌రెడ్డే మూసీ నదిలో పడిపోతావు జాగ్రత్త అని అన్నారు. తెలంగాణకు కేంద్రం చేసిన అన్యాయంపై శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మద్యం కుంభకోణంలో ఎమ్మెల్సీ కవితకు సిబిఐ సమన్లు వచ్చాయని, అవి సమన్లా లేక గాలమా కొద్దిరోజుల్లో స్పష్టమవుతుందని, రాజకీయాలు ఎలా ఉన్నా ప్రజాప్రయోజనాలను వదిలిపెట్టవద్దని సూచించారు.



గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రెండు రోజుల పాటు సిపిఎం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలను ప్రారంభించి ప్రసంగిస్తున్న సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

**రెండు ఎంపి స్థానాల్లో పోటీ చేస్తాం: తమ్మినేని**

రాష్ట్రంలో రెండు ఎంపి స్థానాల్లో సిపిఎం పార్టీ పోటీ చేయాలని భావిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. అయితే పొత్తు ఉంటుందా, లేదా అన్నది కాంగ్రెస్ తేల్చాలని, ఆ పార్టీతో కలిసి వెళ్లేందుకు అవకాశాలున్నాయన్నారు.

# సన్‌ఫ్లవర్ కొనుగోళ్లు చేపట్టండి

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మద్దతు ధరకు సన్ ఫ్లవర్ (పొద్దుతిరుగుడు పువ్వు) కొనుగోళ్లకు వెంటనే చర్యలు చేపట్టాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధికారులను ఆదేశించారు. ఈ నెల 23వ తేదీ నుండి పొద్దుతిరుగుడు పువ్వు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. పొద్దుతిరుగుడు కోతలు ఆరంభమైన దృష్ట్యా మార్కెట్లో కనీస మద్దతు ధర రావడం లేదన్న విషయం మంత్రి దృష్టికి రావడంతో దీనిపై స్పందించి మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులను అప్రమత్తం చేశారు. సన్‌ఫ్లవర్‌కు కనీస మద్దతు ధర 6,760 రూపాయలు ఉండగా, అంతకంటే తక్కువ ధరకు తొందరపడి విక్రయించవద్దని రైతులకు సూచించారు.

# టిఎస్ జెన్కో ఇన్‌చార్జి జెఎండిగా కృష్ణభాస్కర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ టిఎస్ జెన్కో జాయింట్ మేనేజింగ్ డైరక్టరు (జెఎండి) పదవికి ఇన్ చార్జిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎం వద్ద ప్రత్యేక కార్యదర్శిగా పనిచేస్తున్న డి కృష్ణభాస్కర్‌కు జెన్కో జెండిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఇన్ చార్జి జెఎండిగా జెన్కోలో ఆర్థిక, వ్యాపార విభాగం బాధ్యతలను నిర్వహించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సింహాల పేర్లు మార్చండి

## బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించిన కోల్‌కతా హైకోర్టు

### పేర్లు మార్చాలని నిర్ణయం తీసుకున్నాం: ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** పశ్చిమబెంగాల్‌లోని శిలిగుడి సఫారి పార్కులో సింహాలకు పెట్టిన అక్బర్, సీత పేర్లను మార్చాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని కోల్‌కత్తా హైకోర్టు ఆదేశించింది. జంతువులకు దేవీ, దేవతల పేర్లు ఎలా పెడతారని ప్రశ్నించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. శిలిగుడి పార్కులో ఉన్న సింహాలకు అక్బర్, సీత పేర్లు పెట్టడంతో పాటు వాటిని ఒకే ఎన్‌క్లోజర్లు ఉంచడాన్ని సవాల్ చేస్తూ విశ్వహిందూ పరిషత్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి జస్టిస్ సౌగతా భట్టాచార్య ధర్మాసనం గురువారం విచారించింది. ఈ నెల 16 న ఈ పిటిషన్ దాఖలు చేసింది. ఈ సందర్భంగా సింహాలకు పేర్లను తమ ప్రభుత్వం పెట్టలేదని, త్రిపుర రాష్ట్రంలోనే వాటికి పేర్లు పెట్టారని నివేదించారు. త్రిపురలోని సిపాహిజలా జంతుప్రదర్శన శాల నుంచి రెండు సింహాలను తీసుకువచ్చారని, వాటికి పెట్టిన అక్బర్, సీత పేర్లు మార్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నివేదించారు. ఈ సందర్భంగా జస్టిస్ భట్టాచార్య ప్రభుత్వంపై ప్రశ్నలు సంధించారు.

సీతమ్మను హిందువులు దైవంగా పూజిస్తారని, జంతువులకు హిందూ, ముస్లిం ప్రవక్త, క్రిస్టియన్ దేవుళ్ల పేర్లు, పౌరాణిక, స్వాతంత్ర్య సమరయోధులు, రవీంద్రనాథ్ ఠాగూర్ తదితర నోబెల్ బహుమతి పొందిన వారి పేర్లు పెడతారా ? అని ప్రశ్నించారు. అంతేగాక అక్బర్ అని పేరు పెట్టడాన్ని కూడా సమర్థించే ప్రసక్తిలేదన్నారు. అక్బర్ అన్ని కులాలు, మతాలను సమ దృష్టితో చూశారని, సమర్థవంతమైన మొగల్ చక్రవర్తి అని ఆయన పేరు పెట్టడం కూడా సరికాదన్నారు. మీ ప్రభుత్వాన్ని సెక్యులర్ సర్కార్‌గా చెప్పుకుంటారని, దేవుళ్ల పేర్లుపెట్టి ఎందుకు వివాదం సృష్టిస్తారని న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు అడ్వకేట్ జనరల్ (ఎఎజి) దేబ్‌జ్యోతి భట్టాచార్య వాదనలు వినిపించారు. ఈ సింహాలను త్రిపుర జంతు ప్రదర్శన శాల నుంచి తీసుకువచ్చారని, పేర్లు కూడా అక్కడే పెట్టారని నివేదించారు. సింహాలకు పెట్టిన పేర్లు మార్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రస్తుతం ఆ పనిలోనే ఉన్నామని విన్నవించారు. ఈ సందర్భంగా ఎఎజికి పెంపుడు శునకాలు ఉన్నాయా ? వాటి పేర్లు చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. అందుకు తమ శునకాల పేర్లు టోఫీ,టఫెల్, థియోగా ఎఎజి బదులిచ్చారు. పిటిషన్‌ను ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్ )గా మార్చాలని ధర్మాసనం ఆదేశించింది.

# రైతులకు 28న పిఎం కిసాన్ సాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద 16వ విడత నిధులను విడుదల చేసేందుకు ఏర్పాటునపూర్తి చేసింది. ఈ నిధులను ఈ నెల 28వ తేదీన మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లా నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయంలో గురువారం తన అధికారిక ట్విట్టర్ (ఎక్స్)లో పోస్ట్ చేసింది. చివరిగా 15వ విడత కింద పిఎం కిసాన్ సమ్మాన్ నిధులను గత ఏడాది నవంబరులో ప్రధానమంత్రి విడుదల చేశారు. దేశంలోని 8 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 18 వేల కోట్ల రూపాయను జమ చేశారు. కాగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ప్రతీ అర్హులైన రైతుకు ఏడాదికి 6 వేల రూపాయలను మూడు విడతల్లో 2 వేల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం జమ చేస్తోంది. ఇప్పుడు 16వ విడతగా ఈకేవైసీ పూర్తి చేసిన రైతులకు మాత్రమే నిధులను విడుదల చేయనున్నారు.

# జీతాల కోసం అంగన్వాడీల ఎదురుచూపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణలో చిన్న పిల్లలు, బాలింతలు, తల్లులకు పౌష్టికాహార లోపం నివారించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీలు వేతనాల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. గత రెండు నెలలుగా వీరికి వేతనాలు విడుదల కాలేదు. దీంతో కుటుంబాలను నెట్టుకొచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నిర్వహణలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 35 వేల అంగన్వాడీ కేంద్రాల్లో సుమారు 65 వేల మంది టీచర్లు, ఆయాలు పనిచేస్తున్నారు. టీచర్లకు నెలకు 13,650 రూపాయలు, హెల్పర్లకు 7,800 రూపాయల చొప్పున వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది.

అయితే వీరంతా గత రెండు నెలలుగా జీతాలు రాక దయనీయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. జీతాలు లేక తమ కుటుంబాల పరిస్థితి కడు దయనీయంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. అప్పులు చేసి కుటుంబాలను అర్ధాకలితో నెట్టుకొస్తున్నట్లు వాపోతున్నారు.

# 15 యేళ్లలో భారీగా ఆస్తులు కూడబెట్టిన ఎంపిలు

## 23 మంది ఎంపిల సగటు వృద్ధి

## 35.18 కోట్ల నుంచి 402 కోట్లు

## నివేదిక విడుదల చేసిన ఎడిఆర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశంలోని 23 మంది ఎంపీల ఆస్తుల విలువలు గడచిన 15 ఏళ్లలో భారీగా పెరిగాయి. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మేనకాగాంధీల ఆస్తులు సగటున వెయ్యిశాతంపైనే వృద్ధిచెందాయని సర్వేలో తేలింది. 2004నుంచి ఆ ఎంపిలు లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఈ ఎంపిల ఆస్తులు సగతున 35.18 కోట్లనుంచి సుమారు 402 కోట్లవరకూ గడచిన 15 ఏళ్లలోపెరిగాయని అంచనావేసారు. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎ డిఆర్ సంస్థ ఈనివేదిక విడుదలచేసింది. కర్ణాటకకు చెందిన బీజెపం ఎంపి రమేష్ జింగజింగానీ ఆస్తులు అత్యధికంగా వృద్ధిని నమోదుచేసాయి. ఆయన ఆస్తుల విలువ సగటున 9098శాతంపెరిగింది. 2004లో 54.8 లక్షలు మాత్రమే ఉన్న ఆయన ఆస్తులు 4019 నాటికి 50.41 కోట్లకు పెరిగాయి.

ఆ రాష్ట్రానికి చెందిన మరో ఐదుగురు ఎంపీలు తమ ఆస్తుల్ని వృద్ధిచేసిన వారిలో ఉన్నారు. జీఎం సిద్దేశ్వర్ ఆస్తులు 5.02 కోట్లనుంచి 38.01 కోట్లకుపెరిగాయి. అంటే ఆస్తులవిలువ సుమారు 656 శాతంపెరిగింది. డీవీ సదానందగౌడ ఆస్తులు 46.39 లక్షలనుంచి 20.93 కోట్లకు చేరాయి. కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి ఆస్తులు 77 లక్షలనుంచి 11కోట్లకు పెరిగాయి. అంటే 1335శాతం వృద్ధిని నమోదుచేసింది. అనంతకుమార్ హెగ్డే ఆస్తులు 12 లక్షలనుంచి 8.4 కోట్లకు చేరాయి. ఆస్తుల విలువ 6928శాతంపెరిగాయి.పీసీ గడ్డిగోదార్ ఆస్తులు 53 లక్షలనుంచి 4.39 కోట్లకు చేరాయి. 2004 నుంచి ఎన్నికైన 23 మంది ఎంపిల్లో బిజెపి వాళ్లు 17 మంది ఉన్నారు. కాంగ్రెస్‌లో ముగ్గురు ఒక్కొక్కరుగా శివసేన ,మజ్లిస్, బిజెపి ఎంపిలున్నారు. 2004లో సగటుగున 1.52 కోట్లు ఉన్న ఆ ఎంపీల ఆస్తులు 2019 నాటికి 17.51 కోట్లకు చేరుకున్నాయి. సగటున ఈ ఎంపిల్లో 15 కోట్ల ఆస్తులుపెరిగాయి. 1045శాతంగా ఈ అభివృద్ధి ఉన్నట్లు ఎడిఆర్ అంచనావేసింది.

రాహుల్ గాంధీ ఆస్తులు 2004లో 55.38 లక్షలుకాగా 2019 నాటికి ఆయన ఆస్తుల విలువ 15.88 కోట్లకు చేరుకున్నది. అంటే ఆయన ఆస్తులు గత 15 ఏళ్లలో 2769శాతం వృద్ధిసాధించాయి. రాహుల్ తల్లి సోనియాగాంధీ సగటు ఆస్తుల విలువ 1280శాతంపెరిగింది. ఆమె ఆస్తుల విలువ 85.68 లక్షలనుంచి 11.82 కోట్లకు చేరింది. అధిర్‌రంజన్‌చౌదరి ఆస్తుల విలువ 1.983 కోట్లనుంచి 10.13కోట్లకు చేరింది.

# రాష్ట్రంలో ఉచిత విద్యుత్ కోసం కర్ణాటకలో అధ్యయనం

## తరలివెళ్లిన టిఎస్ డిస్కంల అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయడం కోసం కర్నాటకలో అధ్యయనం చేయాలని విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందిన అధికారులు కర్నాటక రాష్ట్రానికి తరలివెళ్లారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తోంది.

అయితే అక్కడ ఏ ప్రాదిపదికన అమలు చేస్తోందనే అంశాలతోపాటు, విద్యుత్ వినియోగం, తద్వారా గ్రిడ్‌పై పడే భారం, దాన్ని అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యలు గూర్చి తెలంగాణ అధికారులు అధ్యయనం చేయనున్నారు. కర్నాటకలో గత అగస్టు నెలలో ఉచిత విద్యుత్ సరఫరా ప్రారంభమైన సమయంలో వర్షా భావ పరిస్థితుల నేపథ్యంలో 43 శాతం వినియోగం పెరిగింది. ఆ రాష్ట్రంలోని మూడు డిస్కంల పరిధిలో 2.50 కోట్లకు పైగా గృహ వినియోగదారుల్లో 85.36 శాతం మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను పొందుతున్నారు. బెంగుళూరు డిస్కంల పరిధిలో 75.75 శాతం, చాముండేశ్వరీ డిస్కంల పరిధిలో 92.04 శాతం, హుబ్లీ డిస్కంల పరిధిలో 94.57 శాతం మంది ఉచిత విద్యుత్ పథకం కింద లబ్దిపొందుతున్నారు. నెలకు వాడిన కరెంటు సగటు యూనిట్లపై 10 శాతం అదనంగా 200 యూనిట్లకు లోబడి విద్యుత్‌ను ఉచితంగా అందిస్తోంది. దీంతో అక్కడ అమలు జరుగుతున్న తీరు తెన్నులు, ఎదురయ్యే సమస్యలు, విద్యుత్ వినియోగంలో పెరుగుదల, గ్రిడ్‌పై పడే వత్తిడి తదితర అంశాలను పరిశీలించనున్నారు.

# ఎస్‌బిఐ ఎన్నారైల కోసం హెల్ప్‌లైన్

## ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండి అమిత్‌జింగ్రాన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఖాతాదారుల సేవలను పునర్నిర్వచిస్తోన్న ఎస్‌బిఐ తన అనుబంధ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రపంచ వ్యాప్తంగా బీమా ఉత్పత్తులు, సేవలను అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా నాన్ రెసిడెన్షియల్ ఇండియన్స్ (ఐఎన్నారై) కోసం 24 గంటల పాటు ఇన్ బౌండ్ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. ఈ మేరకు గురువారం ఎల్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండి, సీఈఓ అమిత్ జింగ్రాన్ ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించారు. దేశంలోనే అత్యంత విశ్వసనీయ జీవిత బీమా సంస్థ అయిన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ దేశం వెలుపల ఎక్కడైనా నివసించే ఖాతాదారులు అంకితమైన హెల్ప్‌లైన్ నంబరు 02269289090ను డయల్ చేయడం ద్వారా ఈ ప్రీమియం సేను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఎన్ఆర్ఐల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన ఇన్ బౌండ్ హెల్ప్‌లైన్ కంపెనీ అందించే జీవిత బీమా ఉత్పత్తులు, సేవలప సహాయంతో పాటు, మార్గదర్శకాలను అందించే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దీని ఉత్పత్తులు, సేవలను ఇంగ్లీష్, హిందీలో అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు.

ప్రీమియం చెల్లింపు సహాయం, క్లైముల పరిష్కారం, ఉత్పత్తి సమాచారంతో సహా అనేక రకాల సేవలను అందిస్తుందని వెల్లడించారు. భౌగోళిక సరిహద్దులతో సంబంధం లేకుండా తమ ఖాతాదారులతో కనెక్ట్ అవ్వడానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని పేర్కొన్నారు.

# ఎస్‌ఎల్‌బిసి ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత

## డిండి, పెండ్లిపాకల జలాశయాల పర్యావరణ అనుమతులకు కృషి

## సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఎస్‌ఎల్‌బిసి డిండి ప్రాజెక్టులను అత్యం త ప్రాధ్యానతగా తీసుకొని రెండేళ్ళలో పూర్తిచేయాలని సాగునీటి పారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అ న్నారు. గురువారం సచివాలయంలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఎస్‌ఎల్‌బిసి సొరంగ మార్గం డిండి ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఆర్‌అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, బాలునాయక్, జైవీర్‌రెడ్డి బి.లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, నీటిపారుదలశాఖ మంత్రి ఇఎన్‌సిలు ఇంజనీర్ అధికారులు కాంట్రాక్టర్లు పాల్గొన్న సమావేవంలో ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో సమీక్షను జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వకాలంలో తెలంగాణ అరువై ఏళ్ళ వెనక్కి వెళ్ళిపోయిందిన ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో పూర్తిగా జాప్యం జరిగిందని ఆవేదన చెందారు. 44 కిలో మిటర్ల సొరంగ మార్గం పనులలో 9కిమి సొరంగం పనులు మిగిలి ఉన్నాయని రెండు వైపులా పనులు చేపట్టి సాధ్యమైనంత తొందరలో వాటిని పూర్తిచేయాలని ఆయ న కోరారు. దీని వల్ల మూడలక్షల ఎకరాలకు గ్రావిటితో సాగునీరు అందుతుందని ఆయన వివరించారు. టైంబౌండ్, టార్గెట్ పెట్టుకొని పనులు చేయాలని సాంకేతకి ఇతర సమస్యలు తీర్చేందుకు రాహుల్ బొజ్జ ఒక కమిటీ వేయాలని ఆయన కోరారు. డిండి పెండ్లిపాకల జలాశయాలు వెంటనే పూర్తి చేయాలని ఆయనసూచించారు. పర్యావరణ, అటవి అనుమతి తెచ్చేందుకు పనులు వేగిరతంచేసేందుకు అవసరమైతే ఢిల్లీలో మన అధికారులతో సంబం ధాలు పెట్టుకొని సమన్వయంతో పనిచేయాలన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నం: 6/AEE/PA to EE/EE/2023-24 తేది: 19.02.2024. 1) ములుగు జిల్లాలో (ఒక) పని కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండర్‌దారులు టెండర్ షెడ్యూల్స్‌ను ఇ-మార్కెట్ ప్లేస్ "www.eprocurement.gov.in" నుండి 22.02.2024 సా.4.00గం. ఆపై డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. పై పనుల టెండర్‌ల స్వీకరణకు చివరి తేది, సమయం: 25.02.2024 మ.3.30గం. వరకు. 2) తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://www.tender.telangana.gov.in/ వద్ద చూడవచ్చును.

సం/-. జిల్లా (R&B) అధికారి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) (R&B) డివిజన్, ములుగు.

DIPR.No.2784-DP/CL/Advt/1/2023-24 తేది: 22.02.2024



కాకతీయ యూనివర్సిటీ
వరంగల్-506009

ఇ-టెండర్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నెం.444/PSePROC/KU/2024 తేది:22.02.2024

తెలంగాణ ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ పై కాకతీయ యూనివర్సిటీ, ఆన్‌స్క్రీన్ వేల్యుయేషన్ మరియు ఆన్సర్ స్క్రిప్టుల యొక్క డిజిటలైజేషన్ నిమిత్తం ఒక ఇ-టెండర్ వుంచబడినది. చివరి తేది: 07/03/2024 సా॥ 5-30 గం॥ చే. తదుపరి వివరాలకు www.tender.telangana.gov.in దర్శించండి.

సం/-. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ & ఛైర్మన్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ కమిటీ కాకతీయ యూనివర్సిటీ,వరంగల్, తెలంగాణ

DIPR.No.-10779-PP/CL/Advt/1/2023-24 తేది:22.02.2024



The Singareni Collieries Company Limited
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

| NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s) |
|---|
| E022O0341- Procurement of Large Bore Dia Valves and accessories required for various tyres of HEMM on Rate Contract for a period of 2 years on Open Enquiry-29.02.2024 -17:00 Hrs. |
| E072O0323- Procurement of 27.00R49 ETRTO - TL E4 Radial Tyres with O Ring for use on 100T Dumpers-01.03.2024 - 17:00 Hrs. |
| E092O0347- Procurement of Brattice Cloth for a period of one year - 02.03.2024 - 17:00 Hrs. |
| E092O0348- Procurement of Brake Linings through open enquiry on rate contract basis for two years - 02.03.2024 - 17:00 Hrs. |
| E052O0340 - Procurement of Milling Machine for Roller axles and Double Ended Boring & Plunge Facing Machine for Main Workshop, Corporate - 04.03.2024 - 17:00 Hrs. |
| E172O0346 - Replacement of Central Firewall at Hyderabad office with 2 Nos of UTM Firewall with 5 years Comprehensive warranty - 06.03.2024 - 17:00 Hrs. |
| E162O0352 - Operation & Maintenance Contract for JVR EPC CHP, Sathupalli, KGM Area for a period of 2 years - 06.03.2024 - 17:00 Hrs. GM (MP) |
| NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time. |
| CRP/CVL/RG-I/TN-81/2023-24, Dt.16.02.2024- Combined tender for (1) Strengthening and resurfacing of BT road from 3 incline to 2 incline mine and 1 incline mine to Janagaon junction. (2) Strengthening of WBM road including laying of BT from Janagaon junction to 3 incline junction in RG-I Area, GDK-Rs.1,35,60,235/- - 02.03.2024 - 04.30 P.M. |
| CRP/CVL/MNG/TN-82/2023-24, Dt.19.02.2024- Maintenance of Manuguru KCHP praivate siding served by Manuguru Railway station on DKJ-Karepalli, MNG-BDCR Section of SC Railways for Two years period i.e., from 2024-25 to 2025-26 in Manuguru Area, Bhadradri Kothagudem (Dist)., T.S. Rs. 2,55,43,387/- - 05.03.2024 - 04.30 P.M. GM (CVL) |
| RG-III/CVL/ET-83/23-24 -Deployment of contractor's work men's (29200 man shifts) for underground works at ALP, Adriyala Projects Area - 04.03.2024 - 04.30 P.M. Dy.GM(Civil)/RG-III |
| PR/2023-24/ADVT/MP/CVL/RGIII/81 |
| DIPR.No. 10751-PP/CL/Advt/1/2023-24. Dt: 22.02.2024 |


# లోక్‌సభ ఎన్నికల్లో ఒక స్థానంలో పోటీ చేస్తాం

## కాంగ్రెస్ హైకమాండ్ పొత్తులపై త్వరగా తేల్చాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

## ఇచ్చిపుచ్చుకునే ధోరణి మంచిది: కూనంనేని



గురువారం ముగ్దూమ్ భవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జాతీయ కార్యదర్శి కె నారాయణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఒకస్థానానికి పోటీ చేయాలని భావిస్తున్నట్టు సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. ఇందుకు సంబంధించి కాంగ్రెస్ జాతీయ నాయకత్వంతో చర్చలు జరిపామని.. త్వరలోనే ఫైనల్ చేస్తారని తెలిపారు. కాంగ్రెస్, సీపీఐ మధ్య ఇచ్చిపుచ్చుకునే ధోరణే మంచిదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో జరిగింది. సమావేశం అనంతరం జాతీయ కార్యదర్శి అజీజ్ పాష, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మతో కలిసి నారాయణ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల తరహాలోనే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా రాష్ట్రంలో కాంగ్రెస్, సీపీఐ కలిసి ముందుకెళ్తే మంచి ఫలితాలు వస్తాయని నారాయణ తెలిపారు. తెలంగాణలో తాము గుర్తించిన 5 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఒక సీటులో పోటీ చేసేలా కాంగ్రెస్, సీపీఐ మధ్య సీట్ల సర్దుబాటు కుదిరితే మరింత మంచి ఫలితాలు వస్తాయన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశంలో లోక్‌సభ ఎన్నికలు సీపీఐ పాత్ర, పార్టీ నిర్మాణం, సభ్యత్వ నమోదుతోపాటు తాజా పరిణామాలు, ప్రజా సమస్యలపై చర్చించామన్నారు. తెలంగాణ తరహాలోనే దేశవ్యాప్తంగా తమతోపాటు అందరినీ కలుపుకుంటే మంచి ఫలితాలు వస్తాయని నారాయణ అన్నారు. దేశ వ్యాప్తంగా 30 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసేందుకు తాము కార్యాచరణను సిద్ధం చేసుకున్నామని నారాయణ తెలిపారు. రాష్ట్రంలో సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో చర్చించామని రాష్ట్ర పార్టీతో చర్చించాలని సూచించగా.. ఇప్పటికే మాట్లాడామని త్వరగా ఫైనల్ చేయాలని సూచించినట్టు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ, భువనగిరి, పెద్దపల్లి నియోజకవర్గాల్లో ఒక సీటులో ఒక సీటులో సీట్ల సర్దుబాటు కుదిరితే బాగుంటుందన్నారు. ప్రాజెక్టుల్లో అవినీతికి కారణ మైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధరణిపై కూడా శ్వేతపత్రం విడుదల చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమానికి మద్ధతుగా వారి డిమాండ్లను అమలుచేయాలని కోరుతూ 26న అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించనున్నట్టు కూనంనేని సాంబశివరావు తెలిపారు.

నిజమైన బలం అనేది శారీరక శక్తికాదు. ఆత్మజ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.

-మహాత్మాగాంధీ

# ఏదీ 'భూ' పరిష్కారం?


భూ హక్కుల రికార్డును పక్కాగా నిర్వహించడం తోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులుచేసి భూ యజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి గతంలో తెలంగాణప్రభుత్వం చేపట్టిన కొత్తరెవెన్యూ చట్టం ఇంకా సమస్యల వలయంలో నుంచి బయటపడలేకపోతున్నది. రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి సమస్యల పరిష్కారాలపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా కమిటీని నియమించారు. కమిటీ దాదాపు రెండునెలలుగా అన్ని కోణాల్లో అన్ని వర్గాలను సంప్రదించి చర్చించి నివేదిక ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వానికి ఇచ్చేందుకు సిద్ధమైనట్లు వార్తలు అందుతున్నాయి. అయితే ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం ధరణిలో ఉన్న లోటుపాట్లను సవరించి సమస్యల పరిష్కారంవైపు అడుగులేస్తుందనే ఆశాభావంతో బాధితులు ఎదురుచూస్తున్నారు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణి పోర్టల్ కొందరు భూ యజమానులకు కొత్తకష్టాలు తెచ్చిపెట్టాయి. సంస్కరణలు, చట్టాలు ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణ సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? ఆ మేరకు వారికి నైపుణ్యం ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయా? అవి ఎవరు పరిష్కరించాలి? తదితర కోణాల్లో కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ గతప్రభుత్వం ఈచట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గూర్చి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో భూ యజమానులు ఆది నుంచి ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు చేసిన చిన్న చిన్న పొరపాట్లకు రైతులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవడమేకాక ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో అధికారులు చేసి పొరపాట్లకు ఆనాటి నుంచి ఇప్పటివరకు రైతులు ప్రభుత్వాల నుంచి పొందాల్సిన ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. అంతేకాదు భూముల విలువలు పెరిగిపోవడంతో ధరణిలో చేతివాటం ప్రదర్శించే కొందరు దళారులు ప్రవేశించి కోట్లాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. వాస్తవంగా భూముల విషయంలో నిజాం కాలం నాటి పటిష్టమైన చట్టం లేదనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ఆరంభించారు. నైజాం పరిపాలనలో హక్కుల నిర్వహణ కోసం భూమి హక్కుల రికార్డు చట్టం 1346 ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్‌రాష్ట్రంలో భూహక్కుల రికార్డురెగ్యులేషన్, 1358ఫస్లీ పేరుతో మరొక చట్టాన్నితెచ్చారు. ఇలా ఎన్నో మార్పులు చేర్పులుచేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమిహక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాలు రూపొందించారు. ఇన్ని చేసినా కచ్చితమైన రికార్డు తయారు చేయలేకపోయారనే చెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాదిఎకరాలు ఆక్రమణలకు గురైనా ఏమీచేయలేని నిస్సహాయకస్థితి. భూముల విషయంలో రాజుల మధ్యకొంతకాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆ తర్వాత భూకామందుల మధ్య, చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనంకూడా ఈ పోరాటంలో పాలు పంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటదన్నది నిర్వివాదం. అధికారంలో పార్టీలు మారినప్పుడు, వారి ఆలోచనా ధోరణి మారినప్పుడల్లా చట్టాల్లో మార్పులు చేసుకుంటూ పోతున్నారు. కానీ ఇప్పటికీ ఏ కేటగిరిలో ఎంత భూమి ఉందో? ప్రభుత్వ భూమిఎంత?అటవీ భూములు ఎంత? ఎవరి ఆధీనంలో ఉన్నాయి?స్పష్టమైన లెక్కలు ప్రభుత్వం వద్ద లేవనేచెప్పొచ్చు. ఇక పోడు భూముల సమస్య రావణ కాష్ఠంగానే రగులుతున్నది. వాటి పరిష్కారంవైపు అడుగులు వేస్తున్నట్లు ప్రకటిస్తున్నా సమస్య ఒక కొలిక్కిరాలేదనే చెప్పొచ్చు. 1971లో కేంద్ర ప్రభుత్వం భూగరిష్ట పరిమితి తీసుకురావడంతో భూముల విషయంలో కొంతకదలిక వచ్చిందని చెప్పొచ్చు. 1973 జనవరి ఒకటిన అప్పటి ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం చట్టం చేసింది. కానీ ఆ చట్టాన్ని అమలు చేయడానికి రెండేళ్ల సమయం తీసుకొని 1975 జనవరి నుంచి అమలుకు శ్రీకారం చుట్టడంతో ఆ రెండేళ్ల వ్యవధిలో చాలామంది భూస్వాములకు తమభూములను సర్దుబాటు చేసుకునే అవకాశం దొరికింది. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు చివరకు ఎనిమిదిలక్షల ఎకరాలభూమిని సేకరించినట్లు రికార్డుల్లో నమోదుచేసుకొని అందులో ఆరులక్షలనలభైవేల ఎకరాలను భూమిని స్వాధీనంచేసుకొని ఐదులక్షల తొంభై వేల ఎకరాలు పేదలకు పంపిణీ చేసినట్లు రికార్డుల్లో నమోదుచేశారు. అందులోఅధికశాతం కొండలు, గుట్టలు, సాగు యోగ్యంకానివే ఎక్కువగా ఉన్నాయి. సాగుయోగ్య మైన భూములు లేవనిచెప్పడం లేదు కానీ, వాటిపై ఎన్నో వివాదాలు ఉన్నాయి. ఇలా భూసంబంధమైన సమస్యలపై ఎన్నోచట్టాలు, మార్పులు చేర్పులు చేస్తూనే వచ్చారు. మొన్న గతప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ రికార్డుపరంగా బాగుందనిపించినా క్షేత్రస్థాయిలో భూయజమానులకు రకరకాల సమస్యలు తెచ్చిపెట్టాయి. నూతన ప్రభుత్వం నియమించిన కమిటీ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి ప్రతిపాదనలు చేయాలి. పాలకులు ఏ నిర్ణయం తీసుకున్నా అన్నికోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. భూముల విషయంలో జోక్యం చేసుకొని చేతులే కాదు ఒళ్లుకాల్చుకున్న పెద్దలెందరో ఉన్నారు. అవన్నీ దృష్టిలో ఉంచుకోవాలి.

అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.



ఆడమ్‌స్మిత్

నొప్పించేమాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.



తిరువళ్లువర్

## ప్రజావాక్కు



### సుప్రీం తీర్పుతో ప్రజాస్వామ్యానికి గెలుపు

చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో జరిగిన అక్రమాన్ని నిలువరించి, నిజమైన విజేతకు పట్టం కడుతూ సుప్రీం వెలువరించినతీర్పుఅభినందనీయం. ప్రజాస్వామ్యస్ఫూర్తికి ఆలంబన. జనవరి 30న జరిగిన ఆ ఎన్నికలో రిటర్నింగ్ అధికారి బహిరంగంగా, నిర్లజ్జగా నిబంధనల్నితోసిపుచ్చి, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్‌లకు చెందిన ఎనిమిది ఓట్లని ఉద్దేశ్యపూర్వకంగా చెల్లనివిగా ప్రకటించి అసలువిజేతను వెనక్కినెట్టాడు. పరాజిత బిజెపిఅభ్యర్థిని మేయర్‌గా ప్రకటించాడు. పట్టపగలు, వీడియోల సాక్షిగా బయటపడ్డ ఆ అన్యాయపు ఎన్నికను బిజెపి శషభిషలు లేకుండా తన ఖాతాలో వేసుకుంది. ఇప్పుడు సుప్రీంకోర్టు 142ఆర్టికల్ ద్వారా తనకున్న అధికారాన్ని వినియోగించి ఆ ఎన్నిక చెల్లనేరదని చెప్పడమే కాకుండా రిటర్నింగ్ అధికారి రద్దు చేసిన ఓట్లను లెక్కలోకి తీసుకుని అసలు విజేతగా మేయర్‌గా ప్రకటించింది. తప్పు చేసిన అధికారిపై కన్నెర్ర చేసింది.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### నీటి ఎద్దడి

ఈ యేడాది సరిగా వర్షాలు పడకపోవడం, ఫిబ్రవరి నెల నుండే ఎండలు దంచికొడుతుండడంతో భూగర్భజలాలు అడుగంటి నీటి ఎద్దడి ఏర్పడుతుంది. దాదాపు చాలా బోర్లు ఎండిపోతున్నాయి. దీంతో నీటి కోసం ఇబ్బంది పడాల్సి వస్తుంది. మున్సిపల్ పట్టణాల్లో రోజు విడిచి రోజు నల్లా నీరువస్తున్నప్పటికీ ఏమాత్రం సరిపోక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో వేసవి తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో నీటి సమస్య తీవ్రం అయ్యే అవకాశం ఉంది. వేసవి పూర్తయ్యేవరకు రోజు నల్లాలు ఇచ్చి నీటి సమస్యను పరిష్కరించాలి. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### బిటి రోడ్లు వేయాలి

జోగుళాంబ గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలా మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టి రోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. కాబట్టి ప్రజా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని, ఈరోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి.

-అరుణసాగర్, జోగుళాంబ, గద్వాలజిల్లా

### జాతర కమర్షియల్ అయిందా?

దాదాపు కోటి మందికిపైగా హాజరయ్యే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పూర్తిగా కమర్షియల్ అయిందని పలువురు తమ సోషల్ మీడియా వేదికల్లో అభిప్రాయపడుతున్నారు. 2020 సంవత్సరం కన్నా ముందు కూడా 50 లలోపు భక్తులు హాజరయ్యే మేడారం జాతరకు 2020 నుండి ఈ భక్తుల సంఖ్య కోటికి చేరింది. దీనికి కారణం సమ్మక్క సారలమ్మలపై ఉన్న అపార నమ్మకం, విశ్వాసం, కోరిన కోరికలను తీర్చే తల్లులుగా ప్రచారం అయింది. ప్రధానంగా కోటికిపైగా భక్తులు వచ్చే ఇక్కడికి వేలసంఖ్యలో బాటరీఆఫ్ టాప్స్, మరుగుదొడ్లు, వైద్యశిబిరాలను ప్రభుత్వంకల్పించాల్సి ఉంటుంది. కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా, మేడారంలో చిన్నచిన్న భూములను షాపింగ్ కాంపెల్స్‌గా మార్చి వాటిని వేలం వేస్తారు.

-కె.వెంకట రమణా, హైదరాబాద్

### ఆర్థిక వ్యవస్థ బలోపేతం

బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని సామాజిక ఆర్థిక కోణంలో చూడవలసిఉంది. ఎందుకంటే మహిళలు బస్సెక్కి కాలేజీలకో, ఉద్యోగానికో లేదా కూలి పనులకు వెళతారు. కరోనా సృష్టించిన విలయతాండవం తరువాత ఉపాధి కూలీలు మరింత విస్తృతం అయ్యారు. ఇది ఒకందుకు మంచిదే. మహాలక్ష్మిపథకంవల్ల మహిళల అక్షరాస్యతపెరగడంతోపాటు శ్రామిక శక్తిలోవారి వాటా పెరుగుతుంది. లేబర్ సర్వే రిపోర్ట్ ప్రకారం శ్రామికశక్తిలో మహిళావాటా 17శాతం మాత్రమే. అదే ప్రభుత్వ లెక్కలప్రకారం20శాతం. అది ఈ పథకంవల్ల ఇంకో 10 నుండి 15 శాతం పెరిగినా ఈ పథకం విజయవంతం అవుతుంది. ఆర్థిక శాస్త్ర పరిభాషలో వినియోగం పెంచడం మీదనే ఆర్థిక వ్యవస్థ గొప్పతనం ఆధారపడి ఉంటుంది. అయితే ఈ పథకం వల్ల వినియోగస్థాయి డిమాండ్ ఉత్పత్తి కూడా పెరిగి ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయ్యే అవకాశం ఉంది.

-అవినాష్, జనగామ

### ఆయుర్వేద ఆస్పత్రులు ఏర్పాటు చేయాలి

హోమియో, ఆయుర్వేద వైద్యం నిర్లక్ష్యానికి గురవుతోంది. చాలా మంది డబ్బులు లేక హోమియో, ఆయుర్వేద వైద్యం వైపు వెళ్లడం లేదు. విశాఖ కెజిహెచ్‌లో ఇవి ఉన్నా నామ మాత్రంగా ఆయుర్వేదం దగ్గరకు వెళ్లితే చూడడం లేదు. ఆయుర్వేద వైద్యం చాలా ఖరీదైనది. ప్రభుత్వం ప్రత్యేక ఆయుర్వేదం, హోమియో ఆస్పత్రులు ప్రారంభించాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# హ్యాట్రిక్ విజయంపై మోడీ ధీమా ఏమిటి?

*బిజెపి ఉత్తర భారతంలో ఉన్న తనపట్టుని యధాతథంగా నిలుపు కొని దక్షిణాదిన పుంజుకుంటే ఇప్పటివరకు దేశ చరిత్రలో 1984లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన 404 లోక్‌సభ స్థానాల చరిత్రను తిరగరాసి వరుసగా మూడు పర్యాయాలు అధికా రం చేపట్టిన నెహ్రూరికార్డుని సమం చేయటం ద్వారా బిజెపి ఒక సరికొత్త ఇమేజ్‌ని తేవాలని సంకల్పంతో బిజెపి అగ్ర నాయకత్వం లోక్‌సభ ఎన్నికలకు సన్నిద్ధమవుతుంది. గెలు పు ధీమాతో బిజెపి, అపనమ్మకంతో అనైక్యత వ్యూహాలేమితో గందరగోళంగా ఇండియా కూటమి 18వ లోక్‌సభ ఎన్నికల ను ఎదుర్కోబోతున్న సమయంలో ప్రజలు ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారు. ఎవరికి అధికారం కట్టబెట్టబోతున్నారో ఫలితాలు వెలువడే వరకు వేచి చూడాల్సిందే.*



డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న వేళ ఏ పార్టీకి విజయావకాశాలున్నాయి. ఏ పార్టీ ఎన్ని లోక్‌సభ స్థానాలను గెలువగలుగుతుంది. ఏ కూటమి అధికారంలోకి రాబోతుందనే అంశంపై దేశవ్యాప్తంగా విస్తృతమైన చర్చ జరుగుతుంది. గత రెండు దశాబ్దాల కాలంలో 2004 నుండి 2024 వరకు యూపీఏ, ఎన్‌డిఏ కూటములమధ్య అధికార మార్పిడి జరిగిన నేపథ్యంలో రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ఏపక్షం విజయం సాధించి అధికారంలోకి రాబోతుందనే విషయంపై ఆసక్తి నెలకొంది. మూడోసారి లోక్‌సభ ఎన్నికలలో విజయంపై బిజెపి ధీమాను వ్యక్తం చేస్తుంటే బిజెపి విజయాన్ని అడ్డుకోవడానికి 28 రాజకీయ పార్టీలతో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిని ఏర్పాటు చేసింది. కానీ లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇండియా కూటమిలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బిజెపి అడుగులు విజయంవైపుకి పడుతున్నట్లుగానే కనిపిస్తుంది. ఎన్నడూ లేనివిధంగా భారతదేశ రాజకీయాలలో విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉన్నది. లోక్‌సభ ఎన్నికలు జరగక ముందే ఫలితాలు వెలువడక ముందే మోడీ గెలిచిన హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారనే ప్రచారం దేశవ్యాప్తంగా జరుగుతుందనే విషయాన్ని గమనించాలి. రాజకీయ విశ్లేషకులు మీడియా సంస్థ, ప్రీపోల్ సర్వేసంస్థలు కూడా మోడీ మూడోసారివిజయం సాధించబోతున్నారనే విషయాన్ని చెబుతుంటే మరొకవైపు రాబోయే లోక్‌సభఎన్నికలలో భారతీయ జనతాపార్టీ కూటమి 400కు పైగా లోక్‌సభ స్థానాలు గెలిచి మూడో పర్యాయం కూడా అధికారంలోకి రాబోతున్నామని మోడీ చెప్తున్నారు. గత పది సంవత్సరాలలో మేము సాధించిన విజయాలే మమ్మల్ని మరొకసారి గెలిపించబోతున్నాయి. ఇక ప్రతిపక్షాలు మరొక దశాబ్దం పాటు విపక్ష బెంచీలకే పరిమితం కావాలని మోడీ చివరి పార్లమెంటు సమావేశాలలో సభసాక్షిగా మాట్లాడారంటే గెలుపుపై భారతీయ జనతాపార్టీ ఎంత ధీమాగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన 272 లోక్‌సభ స్థానాలలో గెలవటం బిజెపికి పెద్దకష్టమేమి కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తరప్రదేశ్, గుజరాత్ మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో 160 లోక్‌సభ స్థానాలుంటే గత లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రాలనుండి బిజెపి 140 లోక్‌సభ స్థానాలలో గెలుపొందింది. రాబోయే ఎన్నికలలో కూడా ఈ రాష్ట్రాలలో బిజెపి తనబలాన్ని మరొకసారి నిలబెట్టుకునే అవకాశాలే కనిపిస్తున్నాయి. (గత లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రాలనుండి బిజెపి99 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది) కాబట్టి బిజెపి సునాయాసంగా మూడోసారి కూడా అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావలిసిన మెజారిటీ మాత్రమేకాదు 400కి పైగా లోక్‌సభ స్థానాలు 50 శాతానికి పైగా ఓట్లుసాధించాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకోవడంతోటే మూడోసారి అధికారంలోకి వస్తున్నామనే బలమైన సంకేతాన్ని ప్రజలలోకి పంపించడంలో బిజెపి విజయం సాధించినట్లుగానే కనిపిస్తుంది. లోక్‌సభ ఎన్నికలకు ముందే ఇండియా కూటమి ఓటమిని అంగీకరించినట్లుగానే కనిపిస్తుంది. 2023లో 28 పార్టీలతో ఇండియా కూటమి ఏర్పాటైనప్పుడు భారతీయ జనతాపార్టీకి జాతీయ స్థాయిలో ఒక బలమైన ప్రత్యామ్నాయం ఏర్పాటవుతుందనే ఆశలుకూటమి నేతలు కలిగించారు. ఇండియా కూటమి ఏర్పాటైన సందర్భంలో బలంగా కనిపించిన కూటమి కాంగ్రెస్‌పార్టీ వ్యవహారశైలి వలన కొత్త ఇండియా కూటమిలో చేరిన జనతాదళ్ యునైటెడ్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ, ఆమ్



ఆద్మీ పార్టీలు ఇండియా కూటమితో కలిసి సమన్వయంతో పని చేయలేకపోతున్నాయి. కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఉత్తరప్రదేశ్‌లో జాట్ వర్గంలో బలమైన నేత రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షుడు జయంత్ చౌదరి కూడా బయటికి వెళ్లిపోవడం, కూటమిలో బలమైన పార్టీలైన తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాది పార్టీ, వామపక్షాలు బలంగా ఉన్న బెంగాల్, ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కేరళ రాష్ట్రాలలో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో కూటమి బలహీనపడుతున్న ఛాయలు స్పష్టంగా కనబడుతున్నాయి. కూటమిలో పార్టీలను సమన్వయం చేసుకోవడంలో కాంగ్రెస్‌పార్టీ వైఫల్యం వలనఇండియా కూటమి ఒక బలమైన ప్రత్యామ్నాయమనే నమ్మకం ప్రజలకి కల్పించలేకపోయిందనే చెప్పాలి. 13 లోక్‌సభ స్థానాలు ఉన్న పంజాబ్‌లో ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు విడివిడిగా ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకుంటే ఎన్డీయే కూటమి నుండి బయటకు వెళ్లిపోయిన శిరోమణి అకాలీదళ్ పార్టీని ఎన్డీయే కూటమిలో తిరిగి చేర్చుకొని కలిసిపోటీ చేయాలని బిజెపి ప్రయత్నిస్తుందంటే బిజెపి రాజకీయ వ్యూహం ఎంత బలంగా ఉందో కాంగ్రెస్ రాజకీయ వ్యూహం ఎంత బలహీనంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇండియా కూటమిలోని పార్టీ బయటకి వెళ్లిపోతుండటం మరికొన్ని పార్టీలు ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంలో ఇండియా కూటమి బలహీనపడుతుంటే మరొకవైపు జనతాదళ్ సెక్యూలర్ రాష్ట్రీయ లోక్‌దళ్ జనతాదళ్ యునైటెడ్, శివసేన చీలిక వర్గం, నేషనల్ లిస్టు కాంగ్రెస్‌పార్టీ చీలిక వర్గాన్ని కూటమిలో చేర్చుకొని ఎన్డీయే కూటమి బలపడుతుంటే ఎన్నికలకు యుద్ధం ప్రారంభం కాకముందే ఇండియా కూటమి ఓటమిని అంగీకరిస్తున్నట్లుగానే కనిపిస్తుంది. ముఖ్యంగా మధ్యప్రదేశ్ రాజస్థాన్ చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓటమి తరువాత ఇండియా కూటమిలోని పార్టీలకి కాంగ్రెస్‌పై నమ్మకం సన్నగిల్లడంతో కూటమి బలహీనపడిందనే చెప్పాలి. ఇండియా కూటమి ఏ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలలోకి బలంగా తీసుకెళ్లలేకపోవడం వలన కూటమిపై ప్రజలలో ఆదరణ పెరగలేదు నమ్మకం కలగలేదు. మణిపూర్ అల్లర్లు, రైతుల ఉద్యమాన్ని, ధరల పెరుగుదలను, నిరుద్యోగ సమస్యను, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ లాంటి అంశాలను ప్రజలలోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచడంలో కానీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన ఏఅవకాశాన్ని ఇండియా కూటమి ఉపయోగించుకోలేకపోవటం వలన కూటమి బలపడకపోగా మరొకవైపు ప్రభుత్వాన్ని బలహీనపరచలేకపోయింది. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో గెలుపు కోసం బిజెపి త్రిశూల వ్యూహాన్ని అమలు చేస్తుందనే చెప్పాలి. శతాబ్దాల కల అయిన రామ మందిర నిర్మాణం పూర్తి చేయటంతో పాటు, ప్రపంచంలోనే భారత్‌ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టే వికసిత్ భారత్ నినాదం ప్రజలలోకి తీసుకుపోవాలనేది మొదటి వ్యూహం అయితే ఇక రెండవ వ్యూహంలో భాగంగా ఇండియా కూటమిని సాధ్యమైనంతగా విచ్ఛిన్నం చేయటం. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలను కూటమికి దూరంగా చేయటం. ఇండియా కూటమిలోని బలమైన పార్టీ నేతలైన లాలుప్రసాద్ యాదవ్ తేజస్వి యాదవ్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా సంజయ్ రౌత్, శరత్‌పవార్, అభిషేక్ బెనర్జీ లాంటి నేతలపై దర్యాప్తు సంస్థలను ప్రయోగించడమే కాదు కూటమిలో బలమైన నాయకులను బిజెపిలో చేర్చుకోవటం లాంటి మూడవ వ్యూహాన్ని బిజెపి అమలు చేస్తుంది. అత్యంత వెనుకబడిన వర్గాల నాయకుడైన కర్పూరి ఠాకూర్‌కి రామమందిర నిర్మాణం కోసం రథయాత్ర చేసిన లాల్ కృష్ణ అద్వానీకి, దేశాన్ని ఆకలిబారి నుండి తప్పించి ఆహార ధాన్యాల ఉత్పత్తితో స్వయం సమృద్ధికి కారకుడైన హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కి, రైతు, జాట్ నాయకుడు చౌదరి చరణ్‌సింగ్‌కి, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడైన తెలుగుతేజం పీవీ నరసింహారావుకి భారతరత్న అవార్డు ప్రకటించడం కూడా భారతీయ జనతాపార్టీకి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో కలిసివచ్చేఅంశమే. బిజెపి ఉత్తర భారతంలో ఉన్న తనపట్టుని యధాతథంగా నిలుపు కొని దక్షిణాదిన పుంజుకుంటే ఇప్పటివరకు దేశ చరిత్రలో 1984లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన 404 లోక్‌సభ స్థానాల చరిత్రను తిరగరాసి వరుసగా మూడు పర్యాయాలు అధికారం చేపట్టిన నెహ్రూరికార్డుని సమం చేయటం ద్వారా బిజెపి ఒక సరికొత్త ఇమేజ్‌ని తేవాలని సంకల్పంతో బిజెపి అగ్ర నాయకత్వం లోక్‌సభ ఎన్నికలకు సన్నిద్ధమవుతుంది. గెలుపు ధీమాతో బిజెపి, అపనమ్మకంతో అనైక్యత వ్యూహాలేమితో గందరగోళంగా ఇండియా కూటమి 18వ లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కోబోతున్న సమయంలో ప్రజలు ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారు. ఎవరికి అధికారం కట్టబెట్టబోతున్నారో ఫలితాలు వెలువడే వరకు వేచి చూడాల్సిందే. •

# రైతు సమస్యలకు పరిష్కారం ఎప్పుడు?

ఎన్.సీతారామయ్య

దేశానికి అన్నం పెట్టె రైతన్న మరోసారి దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనకు సిద్ధమయ్యారు. అన్నదాతలపై కేంద్ర ప్రభుత్వం కన్నెర్ర చేస్తుంది. రైతుల ఆందోళనలను ఉక్కుపాదంతో అణచివేస్తుంది. కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు గాను నెల రోజులపాటు దేశరాజధానిలో 144 సెక్షన్ విధిస్తూ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ప్రస్తుతం రైతులు, పోలీసుల మధ్య బీకర యుద్ధం జరుగుతుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో, ఢిల్లీ సరిహద్దుల్లో యేడాది పాటు ఆందోళనలుచేసిన అన్నదాతలు ఇప్పుడు తమడిమాండ్ల సాధనకు మరోసారి హస్తినబాట పట్టేందుకు సిద్ధమయ్యారు. న్యూఢిల్లీ సరిహద్దులు పచ్చని పంటలు పండించే రైతుల ఉగ్రపద ఘట్టనలతో ఎర్రబారుతున్నాయి. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌ల నుంచి పాతిక వేలమంది రైతులు అత్యాధునిక సౌకర్యాలు కలిగిన ఐదువేల ట్రాక్టర్లతో ఆరునెలలు సరిపడా నిత్యావసర సరుకులు, ఇంధనం, ఇతరత్ర వస్తువులు పట్టుకుని దేశ రాజధానిని ముట్టడికి వచ్చారు. వారిని అడ్డుకోవడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసుకున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ రాజధాని ఢిల్లీలో యుద్ధ వాతావరణం కనిపిస్తుంది. రైతుల ఢిల్లీ ముట్టడి ఎంత బీషణంగాఉంటుందో 2020 నవంబర్ నుంచి 2021 నవంబర్ వరకు దాని సరిహద్దుల్లో సాగిన చరిత్రాత్మక ఆందోళనను గుర్తుకు తెచ్చుకొంటే తెలుస్తుంది. అప్పుడది ఢిల్లీకి సమాంతరంగా వెలిసిన ఉద్యమ నగరం అయింది. రైతులు తమ ట్రాక్టర్ల కిందే కాపురాలు పెట్టేశారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం పంట మీది, పంట భూమి మీది, రైతు ఆనవాళ్ల పూర్తిగా చెరిపివేసి వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తుల పాదాక్రాంతం చేయడానికి, తగిన చర్చ పెట్టకుండానే తెచ్చిన షుగర్ కోటెడ్ బిల్ల




ల్లాంటి మూడు ముష్కర చట్టాలను అంతం చేసేవరకు ఆ ఉద్యమం ఆగలేదు. ఆ ఉద్యమంలో 700మంది రైతులు మరణించారు. అనేకమంది అన్న దాతలను అరెస్టు చేశారు. 2020 జనవరి 26రిపబ్లిక్ డే నాడు ఆందోళనకారుల్లో ఒక బృందం దారితప్పి ఎర్రకోట బురుజులకు చేరుకొన్న ఘట్టం సంచలనం సృష్టించింది. చిట్టచివరకు ఆ మూడుచట్టాలను ఉపసంహరిస్తున్నట్టు ప్రధాని మోడీ ప్రకటించక తప్పలేదు. ఆ సమయంలో ఆయన జాతికి క్షమాపణలు కూడా చెప్పుకొన్నారు. ఆ తర్వాత పార్లమెంట్‌లోనే ఆ మూడు చట్టాలకు ముగింపు పలికారు. అదే సమయంలో రైతులకు జరుగుతున్న ఇతర అన్యాయాలను తొలగించే విషయంలో చర్చల్లో వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదు. కనీస మద్దతు ధరల విధానానికి ప్రత్యేక చట్టం తీసుకురావడం అందులో ఒకటి. ఇంకా స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు వంటివి ఉన్నాయి. రైతులు అంత మహోద్యమం జరిపినా వారి దయనీయస్థితి ఇప్పటికీ మారలేదు. కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి మాదిరిగానే కొనసాగుతున్నది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామన్న వాగ్దానం ఎటుబోయిందో ఎవరికీ తెలియదు. ఉద్యమ సమయంలో రైతు ప్రతినిధులతో జరిపినచర్చల్లో ప్రభుత్వం ఆడినకపట నాటకం అంతా ఇంతా కాదు. తమ అపరిష్కృత సమస్యల విషయంలో, ప్రభుత్వానికి రైతులు అనేకసార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోవడంతో ఇప్పుడు దేశవ్యాప్తంగాగల సుమారు 200రైతుసంఘాలసంఘటిత శక్తితో ఢిల్లీకివచ్చారు. ఢిల్లీ అంతటా 144సెక్షన్ పెట్టారు. అప్పటి మాదిరిగానే ఢిల్లీలో బారికేడ్లు కఠిన ఆంక్షలు పెట్టారు. చర్చలు జరుపుతూనే అణచివేత చర్యలు తప్పవనే ప్రభుత్వం రైతులను హెచ్చరిస్తూఉండడం పరిష్కారానికి ఆస్కారం కలిగించేటట్టులేదు. రైతుల మహోద్యమాలు పదేపదే చోటు చేసుకొంటేగాని వారు మరింత సమైక్యతతో దేశ మంతటా ఒక పెనుశక్తిగా మారితేగాని వారిపై దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడి సాధిస్తున్న దోపిడీ అంతం కాదు. •

# విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచే చర్యలు అవసరం

అనిల్ మేర్జ

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న విద్యార్థుల బలవన్మరణాలు విద్యార్థి వర్గాలను, పౌర సమాజాన్ని తీవ్రమైన ఆందోళనలకు గురి చేస్తున్నది. ఒకనాడు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లోనే అధికంగా జరిగిన ఇటువంటి తరహా ఘటనలు నేడు నిరుపేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వపాఠశాలలు, గురుకులాలకు సైతం విస్తరించాయి. ఇటీవల సూర్యాపేట జిల్లాలోని గురుకులపాఠశాలలో వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. అంతకుముందు భువనగిరి జిల్లాలోని గురుకులంలో ఒకే గదిలో ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకోవడం, కామారెడ్డి జిల్లాలోని గురుకులంలో ఒక విద్యార్థి, మహబూబ్‌నగర్ గురుకులంలో మరొక విద్యార్థి, హైదరాబాద్‌లో ప్రైవేట్ కళాశాలలో ఒత్తిడి తట్టుకోలేక ఇద్దరు ఇంటర్మీడియేట్ విద్యార్థులు, వరంగల్ ప్రైవేట్ యూనివర్సిటీలో ఒక విద్యార్థిని, గత సంవత్సరం ఇంటర్ ఫలితాల వెల్లడి తర్వాత ఎనిమిది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడడం వంటి ఘటనలు చూస్తుంటే విద్యార్థులుఎంతటి మానసిక సంఘర్షణలకు లోనవుతున్నారు అనేది స్పష్టంగా అర్థం అవుతుంది. జాతీయ నేర నమోదు విభాగం 2023లో వెల్లడించిన గణాంకాల ప్రకారం ఒక్క 2022 సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా 10 వేయిలకు పైగా 18 సంవత్సరాలలోపు చిన్నారులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2022లో జరిగిన ఆత్మహత్యల్లో దాదాపు ఎనిమిది శాతం విద్యార్థులవే. పైగా ఇందులో దాదాపు 24శాతం మంది విద్యార్థులు 9-10వ తరగతిలోపు చదువుతున్న చిన్నారులే. ఈ గణాంకాలు దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎంతటి విపత్కర పరిస్థితుల్లో ఉన్నారో తెలియపరుస్తున్నవి. ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అంశాలలో విద్యార్థి ఆత్మహత్యలు సైతం ఒకటి. ఈ నేపథ్యంలో విద్యాసంస్థల్లో కౌన్సిలర్ల నియామకానికి సంబంధించిన అంశం మరొకసారి తెరమీదకు వచ్చింది. విద్యార్థుల్లో ఆత్మహత్యలకు గల ప్రధాన కారణం ఒత్తిడిని జయించలేకపోవడం అని అనేక సందర్భాల్లో నిరూపితమైంది. ప్రస్తుతం విద్యాబోధన విద్యార్థి కేంద్రంగా జరగడం లేదనేది నిర్వివాదాంశం. ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు తమ మార్కెట్‌ను మరింతగా విస్తరించుకోవడం కోసం మార్కులు, ర్యాంకులే



ధ్యేయంగా విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతున్నాయి. తమ పిల్లలు మెరుగైన ఉద్యోగాల్లో స్థిరపడాలనే కోరికతో తల్లిదండ్రులు సైతం అందుకు సహకరిస్తున్నారు. కానీ విద్యార్థులు పడుతున్న మనోవేదనను ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారు. మెరుగైన ఫలితాలు రాకపోతే ఏమంటారో అని కొందరు, తల్లిదండ్రులు తమపై పెంచుకున్న ఆశలను నెరవేర్చలేకపోతున్నాం అని మరి కొందరు ఆత్మన్యూనత భావానికి లోనవుతున్నారు. విద్యార్థుల్లో మానసిక సంఘర్షణలను తొలగించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి విద్యాసంస్థలు తీసుకుంటున్న చర్యలు శూన్యంగానే కనబడుతున్నాయి. చాలా వరకు విద్యాసంస్థల్లో తాత్కాలికంగా మోటివేషన్ తరగతులు నిర్వహిస్తున్నారే తప్ప స్థిరమైన ప్రణాళికలపై దృష్టి సారించడం లేదు. మారుతున్న పరిస్థితిలో ఉపాధిఅవకాశాలకు సంబంధించిన అంశాలను మాత్రమే పాఠ్యప్రణాళికల్లో చేరుస్తూ సామాజిక అంశాలు, మానవీయ విలువలు, జీవన నైపుణ్యాలు వంటి నిజజీవితానికి సంబంధించిన అంశాలను పూర్తిగా విస్మరిస్తున్నారు. దీంతో సమస్యలు వచ్చినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలియక, భావోద్వేగాలకు లోనవుతూ అర్థాంతరంగా అసువులు బాస్తున్నారు. పిల్లల్లో మానసికోల్లాసాన్ని పెంపొందించినప్పటికీ క్రీడలు చాలా విద్యాలయాల్లో కనుమరుగైనాయి. తరగతులను బట్టి స్కూల్ బ్యాగుల బరువుపై స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకునేవారే కరవైనారు. విద్యార్థుల వరుస ఆత్మహత్యల తర్వాత ప్రస్తుతం విద్యాలయాల్లో కౌన్సిలర్ల నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇది ఇప్పటికిప్పుడు వచ్చిన డిమాండ్ కాదు. గతంలో అనేక సంవత్సరాలుగా ఈ నియామకాలపై డిమాండ్ ఉన్నప్పటికీ ఎందుకో ప్రభుత్వాలు పెద్దగా ఆ దిశగా ఆసక్తి చూపలేదు. నిజానికి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్యార్థుల మానసిక స్థితిగతులపై నిత్యంపర్యవేక్షణ అవసరం. అప్పుడే విద్యార్థుల సమస్యలను ప్రాథమికస్థాయిలోనే గుర్తించి పరిష్కార మార్గాలను చూపగలుగుతాం. విద్యార్థుల్లో మనోధైర్యాన్ని పెంపొందించడంలో, మెరుగైన ఫలితాలను సాధించేలా వారిని ప్రేరేపించడంలో కౌన్సిలర్లు ప్రధానమైన భూమిక పోషిస్తారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యార్థులే కేంద్రంగా విద్యాబోధన జరిగేలా విధానాలను రూపొందించి అమలుపరచాలి. జీవన నైపుణ్యాలు, మానవీయ విలువలతో కూడిన అంశాలను పాఠ్యాం శాలలో చేర్చి ప్రాథమిక దశనుండే స్వతహాగా తమ సమ స్యలను తామే పరిష్కరించుకునేలా విద్యార్థులను సన్నద్ధం చేసినప్పుడే విద్యార్థుల సమ్మిళిత అభివృద్ధి సాధ్యపడుతుంది. •

# సార్వత్రిక సమరానికి 26 లక్షల సిరా సీసాలు ఆర్డర్


## 60 యేళ్లుగా ఒకే సంస్థకు బాధ్యతలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశంలో సార్వత్రిక సమరానికి సమయం దగ్గరపడుతోంది. మరో రెండు మూడు వారాల్లో ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ వెలువడే అవకాశాలు ఉన్నాయి. లోక్‌సభతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీకు ఎన్నికలు జరగనున్నాయి. దీంతో కేంద్ర ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు మొదలు పెట్టింది. పోలింగ్ రోజు ఓటర్ల ఎడమచేతి చూపుడు వేలికి పెట్టే సిరా కోసం ఇప్పటికే ఆర్డర్ ఇచ్చింది. ఈ సిరాను కర్ణాటక ప్రభుత్వం రంగ సంస్థ మైసూరు పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ తయారుచేస్తోంది. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం మొత్తం 26 లక్షలకుపైగా ఇంకు సీసాలను తయారు చేసే బాధ్యత మైసూరు పెయింట్స్ తీసుకుంది. దేశంలో 1962 నుంచి ఎన్నికల కమిషన్ కోసం సిరాను ఇదే సరఫరా చేయడం విశేషం. ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకున్నాడనటానికి రుజువుగా ఎడమచేతి చూపుడు వేలుపై సిరా వేస్తారు. ఇసి ఆర్డర్ గురించి మైసూరు పెయింట్స్ ఎండి మహమ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ మొత్తం 26.5 లక్షల సిరా సీసాలు ఇసి ఆర్డర్ చేసిందని, ఇప్పటివరకు వాటిలో 60 శాతం రాష్ట్రాలకు పంపామని తెలిపారు. దాదాపు 24 రాష్ట్రాలకు వీటిని అందచేశామని, మిగతా ఆర్డర్ ప్రక్రియ మార్చి 20 నాటికి పూర్తవుతుందని వివరించారు. ఏప్రిల్, మే నెలలో జరగనున్న సాధారణ ఎన్నికల కోసం 12 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ సిరాను ఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్‌కు చెందిన నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ అభివృద్ధి చేసింది. సాధారణంగా చర్మంపై సిరాను పూసినప్పుడు మూడు రోజులు వరకు చెరిగిపోదు, కానీ వేలిగోరుపై కొన్నివారాల పాటు ఉంటుంది. కరోనా సమయంలో ఎన్నికలేతర ప్రయోజనా కోసం ఉపయోగానికి ఇసి అనుమతించింది. కొవిడ్ మహమ్మారిని నియంత్రణ చర్యల్లో భాగంగా క్వారంటైన్‌లో ఉన్న వారిని గుర్తించడానికి కొన్ని రాష్ట్రాలు ఈ సిరాను వినియోగించాయి.

10 ఎంఎల్ వయల్ దాదాపు 700 మందికి ఉపయోగించవచ్చు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో సుమారు 1,200 మంది వరకూ ఉంటారు. గతంలో సిరాను గాజు సీసాల్లో సరఫరా చేసేవారు, ప్రస్తుతం ప్లాస్టిక్ బాటిళ్ల వాడుతున్నారు. లక్షద్వీప్‌లో కనిష్టంగా 57,500 మంది ఉన్నారు. దీంతో అత్యధిక ఆర్డర్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వగా అత్యల్పంగా లక్షద్వీప్ నుంచి వచ్చినట్లు ఇర్ఫాన్ తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఓటరు ఎడమచూపుడు వేలు లేనటయితే ఎడమ చేతిపై ఉన్న ఇతర వేలిపై సిరా వేయాలి. వేళ్లు లేనప్పుడు కుడిచేయి అంత్యభాగాలపై వేయాలి.

ఎన్నికల్లో దొంగ ఓట్లు నిలువరించడానికి సిఎస్ఐఆర్ సాధించిన తొలి విజయాలలో ఇది ఒకటి. చెరిగిపోని సిరాను రూపొందిచడంపై 1950లలో రసాయన శాస్త్రవేత్తలు పరిశోధనలు ప్రారంభించారు. తర్వాత నేషనల్ రిసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా పేటెంట్ పొందారు. కెనడా, ఘనా, నైజీరియా, మంగోలియా, మలేషియా, నేపాల్, దక్షిణాఫ్రికా, మాల్దీవులతో సహ 25 కంటే ఎక్కువ దేశాలకు ఈ సిరా ఎగుమతి అవుతోంది. అయినప్పటికీ వివిధదేశాలు సిరావాడకంలో వేర్వేరు మోడల్స్‌ను అనుసరిస్తాయి. కస్టమర్ స్పెసిఫికేషన్‌ల ప్రకారం కంపెనీ సిరాను సరఫరా చేస్తుంది.



## నౌక ఢీకొని భారీ వంతెన రెండు ముక్కలు

**చైనా, ఫిబ్రవరి 22:** చైనాలో వంతెనను భారీ రవాణా నౌక ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు చనిపోగా, మరో ముగ్గురు గల్లంతయ్యారు. గ్వాంగ్జు నగరంలోని పెరల్ నదిపై ఈ ప్రమాదం చోటు చేసుకొంది. గురువారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో ఈ నౌక ఫోష్మన్ నుంచి గ్వాంగ్జు వైపు ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో మార్గమధ్యలో ఉన్న లిజింగ్షా వంతెనను బలంగా ఢీకొంది. ప్రమాదం జరిగిన సమయంలో ఈ నౌకలో ఎటువంటి లోడు లేదని వెల్లడయింది. ఆ సమయంలో వంతెనపై ట్రాఫిక్ తక్కువగా ఉన్నట్లు పేర్కొంది. ఈ ఘటనలో ఒక బస్సుతో సహా ఐదు వాహనాలు నదిలో పడిపోయాయి. ఇద్దరు వ్యక్తులు చనిపోగా, మరో ముగ్గురి ఆచూకీ గల్లంతైంది. ప్రమాదం అనంతరం ఈ నౌక వంతెన మధ్యే చిక్కుకుపోయింది. నదిలో పడిపోయిన బస్సులో కేవలం డ్రైవర్ మాత్రమే ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. దీనికి కారణమైన నౌక కెప్టెన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్వాంగ్జు నగరం నుంచి ఆరుగురు డ్రైవర్లతో కూడిన అత్యవసర సహాయక బృందాలు అక్కడికి చేరుకొన్నాయి. గాలింపు పూర్తయ్యాకే బాధితుల సంఖ్య తేలనుందని అధికారులు చెబుతున్నారు. పెరల్ నది పరీవాహక ప్రాంతం చైనాలోని రద్దీగా ఉండే జలమార్గాల్లో ఒకటి. ఈ ఘటన జరిగిన నౌకాశ్రయం దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రదేశం. వాస్తవానికి ఈ వంతెనను నౌకలు ఢీకొనే ముప్పు ఉండడంతో నిర్మాణంలో మార్పులు చేయాలని గతంలోనే నిర్ణయించారు. కానీ ఆ ప్రతిపాదన ముందుకు జరగలేదు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

### నలుగురు వైద్య విద్యార్థులు మృతి

**చెన్నై, ఫిబ్రవరి 22:** తమిళనాడులో గురువారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తిరువణ్ణామలై సమీపంలో ట్రాక్టర్‌ను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు వైద్య విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. వైద్య విద్యార్థులు తిరువణ్ణామలై నుంచి తిండివనానికి కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వస్తోన్న కారు, చిన్న కంగేయనూరు వద్ద అనూహ్యంగా ముందున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. అనంతరం కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు వైద్య విద్యార్థులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వైద్య విద్యార్థులను విల్లుపురం జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. వీరు తిండివనం మెడికల్ కాలేజీలో మెడిసిన్ చేస్తున్నట్లు ధ్రువీకరించారు.

స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన బాధితులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించే ప్రయత్నాం చేశారు. అయితే అప్పటికే వారంతా చనిపోయారు. నాలుగు మృతదేహాలను స్వాధీనం చేసుకని పోస్టుమార్టం నిమిత్తం తిరువణ్ణామలై ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదం ఎలా జరిగిందన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. తెల్లవారుజామున 3 గంటలకు జరిగిన ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో తీవ్ర అలజడి రేగింది. ప్రమాదంగురించి విద్యార్థుల కుటుంబాలకు పోలీసులు సమాచారం అందించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# కాంగ్రెస్ ఆప్‌లమధ్య కొలిక్కివచ్చిన సీట్ల సర్దుబాటు

## గోవా, గుజరాత్, హర్యానా, పంజాబ్‌లపైనా కసరత్తులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకుగాను ఆమ్ ఆద్మీపార్టీ కాంగ్రెస్ పార్టీలమధ్య సీట్ల ఒప్పందం కుదిరింది. ఢిల్లీ, గుజరాత్, గోవా, ఛండీఘర్‌ప్రాంతాలతోపాటు హర్యానాలో కూడా లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటును ఖరారుచేసుకుంటున్నది. గత ఏడాది ఆవిర్భవించిన ఇండియా కూటమితో చివరకు ఆప్ సర్దుబాట్లకు దిగింది. అయితే మరికొన్ని వివరాలు అందాల్సి ఉందని, బిజెపి మూడోసారి అధికారంలోకి రాకుండా ఉండాలంటే మరిన్ని పొత్తులు అవసరమని కూడా ఈరెండుపార్టీలు భావిస్తున్నాయి. అంతకుముందు ఢిల్లీలో కాంగ్రెస్, ఆప్ పార్టీల సర్దుబాట్లు పూర్తి అయ్యాయి. అరవింద్ కేజ్రీవాల్ పార్టీ నాలుగుస్థానాల్లోను కాంగ్రెస్ మూడు స్థానాల్లోను పోటీచేసేందుకు నిర్ణయించాయి. ఇక ఛండీఘర్, మరో మూడు రాష్ట్రాలకు సంబంధించి ఒప్పందాలు జరగాల్సి ఉంది. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఆప్ రెండుస్థానాల్లో పోటీచేస్తుంది. భారుచ్, భావ్‌నగర్ స్థానాలను కోరుతోంది. బిజెపిలోని మన్సుక్‌భాయ్ వాసావా, భారతి సియాల్‌లు ఇక్కడ ఉన్నారు. పార్టీ ఇప్పటికే ఈ రెండుస్థానాలకు ఛైతర్ వైసావా, ఉమేష్‌భాయ్ మక్వానాలను ప్రకటించింది. అయితే గత లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ ఇక్కడినుంచి అభ్యర్థులను పోటీకి నిలబెట్టలేదు. అయితే ఇపుడు పరిస్థితి మరికొంత మెరుగుపడింది. 2022లో సూరత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిపోటీ ఇవ్వడంతోపాటు ఐదు సీట్లలో అసెంబ్లీ ఎన్నికల్లోకూడా తనప్రతాపం చూపించింది. కాంగ్రెస్ పార్టీ పరంగాచూస్తే 2017, 2022 స్థానాల్లో 60 అసెంబ్లీస్థానాలు నష్టపోగా 2009 నుంచి ఇప్పటివరకూ కనీసం ఒక్క లోక్‌సభస్థానం కూడా గెలవలేకపోయింది. ఒకప్పుడు 26 స్థానాల్లో 11 సీట్లను గెలిచిన పార్టీ ఇపుడు సత్తాలేకుండా పోయింది. 2014, 2019 రెండు పర్యాయాలు కూడా బిజెపి క్లీన్‌స్వీప్ చేసింది. ఇక ఛండీఘర్ పరంగాచూస్తే కాంగ్రెస్ పార్టీ ఛండీఘర్ ఒక్కస్థానంలోనే పోటీచేస్తుంది. ఇపుడు ఈస్థానం బిజెపిచేతిలో ఉంది. 2014నుంచి ఈ స్థానంలో కిరణ్‌ఖేర్ కొనసాగుతున్నారు. కాంగ్రెస్ నుంచి పోటీచేసిన పవన్‌కుమార్ బన్సాల్ గెలవలేకపోయారు.

హర్యానాలో కూడా ఆప్ ఒకస్థానంలో పోటీచేయాలని నిర్ణయించింది. గుజరాత్ తరహాలోనే బిజెపి హర్యానాలోకూడా గట్టి పట్టుతో ఉంది. మొత్తం 10స్థానాలను గెలుచుకుంది. 60శాతం ఓట్లు కూడాసాధించింది. కాంగ్రెస్ పార్టీ 29శాతం కంటే తక్కువ ఓట్లనే రాబట్టుకోగలిగింది. గత ఎన్నికల్లో ఆప్ పోటీచేయలేదు. రాష్ట్ర అసెంబ్లీకి కూడా గతంలో పోటీచేయలేదు. దీనివల్లనే బిజెపి 90స్థానాల్లో 40వరకూ గెలుచుకుంటే కాంగ్రెస్ 31 స్థానాల్లో గెలిచింది. ఇక గోవా పరంగాచూస్తే ఆప్ అంతకుముందే వెంజీ విగాస్ దక్షిణగోవానుంచి పోటీచేస్తారని ప్రకటించింది. ఇపుడు బెనౌలిమ్ ఎమ్మెల్యేను ఉపసంహరించి కాంగ్రెస్ పార్టీకి కేటాయిస్తోంది. 2019లో ఈస్థానంనుంచి ఫ్రాన్సిస్కో సర్దిన్హా గెలిచారు. ఉత్తరగోవా స్థానంలో ఎవరు పోటీచేస్తారన్నది తేలాల్సి ఉంది. పంజాబ్‌లో మాత్రం మొత్తం 13స్థానాల్లో పోటీచేస్తామని ప్రకటించింది.

# 'లఖ్‌పతి దీదీలు' దేశంలోనే అగ్రగామిగా ఎపి

## తర్వాతి స్థానాల్లో బీహార్, పశ్చిమబెంగాల్




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** గ్రామీణ ప్రాంత మహిళల స్వావలంబన కోసం కేంద్ర ప్రభుత్వం లఖ్‌పతి దీదీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. గ్రామాల్లోని డ్వాక్రా మహిళలకు ఏడాదికి కనీసం లక్షరూపాయల స్థిరమైన ఆదాయాన్ని కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం దేశంలో లఖ్‌పతి దీదీలు సంఖ్య కోటి దాటింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వద్ద అందుబాటులో ఉన్న డేటా ప్రకారం 13.65 లక్షల మంది మహిళలతో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. తర్వాతి స్థానాల్లో బీహార్, పశ్చిమబెంగాల్ ఉన్నాయి. ఈ జాబితాలో అట్టడుగున లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు 242, గోవా 206 మంది ఉన్నారు. గతేడాది ప్రధాని మోడీ తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో గ్రామాల్లో 2 కోట్ల మంది మహిళలను లఖపతి దీదీలు చేయాలన్నదే తన కల అని ప్రకటించారు. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రభుత్వం లక్ష్యాన్ని 3 కోట్లకు పెంచారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద అమలు చేస్తున్న పథకం లక్ష్యాన్ని మూడేళ్లలో చేరుకోవాలని నిర్దేశించారు. గ్రామీణ మహిళలకు శిక్షణ, ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్సింగ్, బ్యాంక్, క్రెడిట్ లింకేజీలతో సహాయం చేస్తుంది. తద్వారా వారు వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలలో సంవత్సరానికి రూ.1లక్ష స్థిరమైన వార్షిక ఆదాయాన్ని పొందుతారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్ మాట్లాడుతూ 10 కోట్లకు పైగా కుటుంబాలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి మహిళల సారథ్యంలోని అభివృద్ధి అనే ప్రభుత్వం దార్శనికతను నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డేటా ప్రకారం అతిపెద్ద రాష్ట్రమైన యుపిలో 6.68 లక్షలు, గుజరాత్‌లో 4.94 లక్షలు, తమిళనాడు 2.64 లక్షలు, కేరళలో 2.31 లక్షలు ఉండటం గమనార్హం. ఎపి, బీహార్, బెంగాల్ తర్వాత మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నిలిచాయి. రాజస్థాన్ 2.02 లక్షలు మంది లఖ్‌పతి దీదీలు ఉన్నారు. ఆసక్తికరంగా లడఖ్ వంటి చిన్న కేంద్రపాలిత ప్రాంతంలో 51,723 లక్షపతి దీదీలు ఉండగా, జమ్మూకశ్మీర్‌లో 29,070 మంది మహిళలు ఉండటం గమనార్హం. ఈశాన్యప్రాంతంలో అసోం 4.65 లక్షల మంది మహిళలతో ముందంజలో ఉండగా మేఘాలయ, మిజోరం, మణిపూర్, నాగాలాండ్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. గత 10 సంవత్సరాలుగా స్వయం సహాయక సంఘాల నిరర్థక ఆస్తులు గణనీయంగా క్షీణించడానికి హ్యాండ్ హోల్డింగ్ చర్యలు కారణమని కేంద్రం పేర్కొంది. కిందిస్థాయి నుంచి స్వయం సహాయక సంఘాల సభ్యులతో అనుసంధానంలో బిజినెస్ కరస్పాండెంట్ సఖిస్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. వీరు ప్రస్తుతం డ్వాక్రా మహిళలకు బ్యాంకింగ్ లావాదేవీల్లో సహాయం చేస్తున్నారు.

# పుతిన్ వంటి అధ్యక్షులతో అణుయుద్ధ ముప్పు

## అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తీవ్రవ్యాఖ్య

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి నోరు జారారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను అసభ్య పదజాలంతో దూషించారు. ఆయన వల్ల అణుయుద్ధం రూపంలో మానవాళి మనుగడకు ముప్పు పొంచి ఉందన్నారు. బుధవారం శాన్‌ఫ్రాన్సిస్కోలో విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. 'పుతిన్‌లాంటి వెర్రివ్యక్తులు అధ్యక్షులుగా ఉన్నంతకాలం అణుయుద్ధం గురించి ఆందోళన చెందాల్సిందే. అలాంటి వ్యక్తులతో మానవాళి మనుగడకు ప్రమాదం. శుక్రవారం నుంచి రష్యాపై కొత్త ఆంక్షలు విధిస్తాం' అని బైడెన్ తెలిపారు. ఈ సమావేశంలో అమెరికా మాజీఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పైనా విమర్శలు చేశారు. రష్యా ప్రతిపక్ష నాయకుడు నావల్నీ మృతికి, తాను ఎదుర్కొంటున్న న్యాయపరమైన సమస్యలకు ముడి పెడుతూ ట్రంప్ మాట్లాడటాన్ని బైడెన్ తప్పు బట్టారు. పుతిన్‌పై బైడెన్ విమర్శలు చేయడం ఇదే తొలిసారి కాదు. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక



చర్య ప్రారంభమైన నాటి నుంచి పుతిన్ విధానాలపై బైడెన్ తీవ్రవిమర్శలు చేస్తూనే ఉన్నారు. పలు సందర్భాల్లో ఆయనను కసాయి, యుద్ధ నేరస్థుడిగా పేర్కొన్నారు. ఇటీవల అనుమానాస్పద రీతిలో జైలులో మృతి చెందిన రష్యా ప్రతిపక్ష నేత నావల్నీ మృతికి పుతిన్ కారణమని ఆరోపించారు. మరోవైపు ట్రంప్ కంటే బైడెన్ ఎంతోమేలని రష్యా అధ్యక్షుడు ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

# గుల్‌మార్గ్‌లో మంచు బీభత్సం

## విదేశీయుడు మృతి, పలువురు గల్లంతు!

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రం గుల్‌మార్గ్‌లో మంచు చరియలు విరిగిపడిన ఘటనలో ఓ విదేశీ పర్యాటకుడు మృతి చెందాడు. అతడిని రష్యా జాతీయుడిగా గుర్తించారు. మరికొందరు గల్లంతయినట్లు అధికారులు తెలిపారు. అయిదుగురిని కాపాడి, స్థానిక ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఆర్మీ, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమైంది. దీనికోసం హెలికాప్టర్లను రంగంలోకి దింపారు.

స్థానికుల తోడు లేకుండానే విదేశీ పర్యాటకులు కొంగ్‌డొరి వాలు ప్రాంతంలో స్కీయింగ్ వెళ్లినట్లు అధికారులు వెల్లడించారు. కొన్ని రోజులుగా కశ్మీర్‌ను మంచు కమ్మేసింది. హిమపాతం కారణంగా ఎత్తైన ప్రాంతాలతో పాటు లోయలు మంచుతో నిండిపోతున్నాయి. దీంతో స్కీయింగ్‌కు పేరుపొందిన గుల్‌మార్గ్‌కు పర్యాటకులు వెల్లువెత్తారు.



# యువరైతు మృతిపై హత్యకేసు నమోదుచేయాలి

## పాటియాలాలో రైతు సంఘాల నేతల డిమాండ్

**పాటియాలా, ఫిబ్రవరి 22:** రైతు ఆందోళనల్లో చనిపోయిన రైతు సుభకరణ్‌సింగ్ మృతికి ప్రభుత్వమే బాధ్యతవహించాలని, వెంటనే భటిండా రైతు మృతికి కారకులైనవారిని అరెస్టుచేయాలని, హత్యకేసును నమోదుచేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. హర్యానా పోలీసులు సింగ్రూర్‌జింద్ సరిహద్దులో చేసిన అతిచేష్టల్లో యువరైతు చనిపోయాడని వారుఆరోపించారు. రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్, సర్వన్‌సింగ్ పాంధేర్‌లు అదనపు డిజి, ఇతర పోలీస్ అధికారులను కలిసి హత్యకేసు నమోదుచేయడంతో పాటు కారకులైనవారిని వెంటనే అరెస్టులు చేయాలని డిమాండ్‌చేసారు. పంజాబ్‌ప్రభుత్వం వెంటనే హర్యాని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, 25నుంచి 30కిపైగా ట్రాక్టర్ ట్రాలీలను ధ్వంసంచేసారని వారు ఆరోపించారు. హర్యానా సరిహద్దుల్లోకి వచ్చినవెంటనే వీటిని కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వ ఉత్తర్వులతో ధ్వంసంచేసారని అన్నారు. ఒక రైతు చనిపోగా 12 మంది హర్యానా పోలీసులు కూడా తీవ్ర గాయాలపాలయ్యారు. ఖానౌరి సరిహద్దు ప్రాతంలో ఈసంఘటన చోటుచేసుకుంది. పాటియాలాలో పాంధేర్ మాట్లాడుతూ హర్యానా సెక్యూరిటీ సిబ్బంది పంజాబ్ సరిహద్దుల్లోపికి ప్రవేశించి మరీ రైతులపై విరుచుకుపడ్డారని, అందువల్లనే మా యువరైతు చనిపోయారన్నారు. ఐపిసి 302 కింద హత్యకేసు నమోదుచేయాలని రైతునేతలు డిమాండ్‌చేసారు. పోలీసు దాష్టీకానికి బలయిపోయిన యువరైతు సుభకరణ్‌సింగ్‌కు అమరవీరుని హోదా ఇవ్వాలని వారుపంజాబ్‌ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు. రైతు కుటుంబాలన్నీకూడా తమ ఇళ్లపై నల్లజెండాలు ఎగురవేయాలని, రైతు మృతికి సంతాపం తెలుపుతూ హర్యానా వైఖరికి నిరసన తెలపాలని వారు కోరారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మాట్లాడుతూ రైతు మరణానికి కారకులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేసారు. పోస్టుమార్టం నివేదిక తర్వాతకేసునమోదుచేస్తారని రైతునేతలకు హామీ ఇచ్చారు. ఎడిజిపి ఇంటెలిజెన్స్ జస్కరన్‌సింగ్, భటిండా జిల్లా పోలీస్ చీఫ్ హర్మాన్‌బీర్‌సింగ్ గిల్‌లు రైతు నేత దల్లేవాల్‌ను పాటియాలలో కలిసి చర్చలుజరిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుచేయాలని, రైతులకు పింఛన్లు, రైతు కార్మికులకు పింఛన్లు ఇవ్వాలని, విద్యుత్ ట్యారిఫ్‌లు పెంచవద్దని, 2021 లఖింపూర్‌ఖేరి హింసాకాండలో బాధితులకు న్యాయంచేయాలని, అన్ని పోలీస్ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్‌చేసారు. గత ఆందోళనల్లో మృతిచెందిన రైతు కుటుంబాలకు ఆర్థికసాయం అందించాలనివారు డిమాండ్ చేసారు.

# మాల్దీవుల్లోకి చైనా పరిశోధక నౌక!



**మాలె, ఫిబ్రవరి 22:** భారత్‌తో దౌత్య వివాదం కొనసాగుతున్న వేళ, చైనా పరిశోధక నౌక షియాంగ్ యాంగ్ హాంగ్-03 మాల్దీవుల జలాల్లోకి ప్రవేశించింది. రాజధాని మాలె తీరంలో ఇది లంగరు వేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 4,300 టన్నుల బరువున్న ఈ నౌక హిందూ మహాసముద్రం అడుగు భాగంలోని ఉపరితలంపై పరిశోధన చేయనున్నట్లు తెలిసింది. ఫలితంగా ఇక్కడిసముద్ర జలాల్లో జలాంతర్గాముల సంచారానికి అవసరమైన మార్గాలను గుర్తించే అవకాశం బీజింగ్‌కు లభిస్తుందని నావికాదళ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశాయి. ఈ నౌక చైనాలోని థర్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీకి చెందింది. సముద్రగర్భంలోని పరిస్థితులు, ఖనిజాన్వేషణ, ఇతర అంశాలపై పరిశోధనలు జరపడమే దీని ముఖ్య ఉద్దేశం. జనవరిలో చైనాలోని సన్యా నుంచి బయలుదేరిన ఈ పరిశోధక నౌక త్వరలో మాలె తీరంలో నిలిచి ఉండనుంది. ఇది మరికొన్ని రోజుల్లో తమ జలాల్లోకి ప్రవేశించనుందని, అయితే ఇది ఎలాంటి పరిశోధనలు నిర్వహించదని మాల్దీవులు గత నెల ప్రకటించింది. అయినప్పటికీ, ఇప్పటికే శ్రీలంక వెళ్లిన తరహా నౌకలు వారి కార్యకలాపాలను జలాల వరకే పరిమితం చేయకుండా ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి. అవి మాల్దీవులు, శ్రీలకం మధ్యనున్న జలాల్లో జిగ్‌జాగ్ పద్ధతిలో కదలడంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. మాల్దీవులతో దౌత్య ఉద్రిక్తతలవేళ, హిందూ మహాసముద్రంలో చైనా ప్రభావం విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ పరిశోధక నౌక కదలికల్ని భారత్ నిశితంగా గమనిస్తోంది. దళాలను ఉపసంహరించుకోనుంది.

# వెనిజులాలో బంగారం గని కూలి 23మంది మృతి

**కారాకాస్,ఫిబ్రవరి 22:** సెంట్రల్ వెనిజులాలో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న ఓపెన్ పిట్ బంగారు గని అకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 23 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో సమీప ఆస్పత్రులకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అంగొస్తురా మునిసిపాలిటీలోఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు.బుల్లాలోకా అనే ప్రాంతంలోని గనిలో గోడ కూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. బుల్లా లోకా అనే ప్రాంతానికి గనిలో గోడకూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.ఇప్పటి వరకు 23 మంది మృతదేహాలను వెలికి తీశామని, మరో 11 మంది గాయపడినట్లు తెలిసిందని బొలివర్ రాష్ట్ర గవర్నర్ ఎంజెల్ మార్కానో అక్కడి మీడియాకు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై వెనిజులా ప్రెసిడెంట్ నికోలస్ మదురో స్పందించారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శిథిలాల కింద ఉన్నవారని గుర్తించి, రక్షించాలన్నారు. సివిల్ డిఫెన్స్ బృందాలను ఇప్పటికే పంపామని తెలిపారు. బొలివర్ గవర్నర్ ఎంజెల్ మార్కోనోతో మాట్లాడి,సహాయక చర్యలపై ఆరా తీసినట్లు ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

# సత్యపాల్ మాలిక్ నివాసంలో సిబిఐ సోదాలు



**శ్రీనగర్, ఫిబ్రవరి 22:** జమ్మూకశ్మీర్ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ నివాసంలో సిబిఐ సోదాలు చేపట్టింది. గురువారం ఉదయం ఆయన నివాసంతో పాటు 30 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. కశ్మీర్‌లోని కిరు హైడ్రో ప్రాజెక్టుకు సంబంధించిన కేసులో ఈ తనిఖీలు చేపట్టారు. రూ.2,200 కోట్ల విలువైన కిరు హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ (హెచ్ఇపి) పనుల కేటాయింపులో అప్పటి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న మాలిక్ అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. దాంతో ఏప్రిల్ 2022లో మాలిక్ సహ ఐదుగురు అధికారులపై సిబిఐ కేసు నమోదు చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గురువారం 100 మంది అధికారులు పలు నగరాల్లో సోదాలు చేపట్టారని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇక బిజెపికి చెందిన సీనియర్ నేత సత్యపాల్ మాలిక్, 2018 ఆగస్టు నుంచి 2019 అక్టోబర్ వరకు జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో తన వద్దకు రెండు దస్త్రాలు వచ్చాయని, వాటిపై సంతకం చేస్తే రూ.300 కోట్లు వస్తాయని తన కార్యదర్శులు చెప్పినట్లు గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. కాగా సిబిఐ సోదాలపై సత్యపాల్ మాలిక్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. కొద్ది రోజులుగా తాను అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నప్పటికీ, నా నివాసంపై నిరంకుశ శక్తులు దాడి చేస్తు న్నాయి. ఈ సోదాల ద్వారా నాడ్రైవర్, సహాయ కుడిని వేధిస్తు న్నాయి. ఇలాంటి వాటికి నేను అస్సలు భయ పడను. నేను రైతులకు అండగా నిలుస్తాను. ఇవేమీ నన్నుఅడ్డుకోలేవు' అని వెల్లడించారు. గతంలో ఓ బీమా పథకం ఒప్పందానికి చెందిన అవినీతి కేసులో సిబిఐ, మాలిక్‌ను సాక్షిగా 5 గంటల పాటు విచారించింది. కిరు హైడ్రోఎలక్ట్రికల్ ప్రాజెక్ట్‌లో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై చీనాబ్‌వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్ మాజీ ఛైర్మన్ నవీన్ కుమార్ చౌదరితో పాటు ఎంఎస్ బాబు, ఎంకే మిట్టల్, అరుణ్ కుమార్‌మిశ్రా, పటేల్ ఇంజినీరింగ్ సంస్థపై కేసు నమోదయింది. 'కొనసాగుతున్న టెండరింగ్ ప్రక్రియను రద్దుచేసినతర్వాత రివర్స్ ఆక్షన్‌తో ఇ-టెండరింగ్ ద్వారా రీ-టెండర్ కోసం చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ 47వ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ, అది అమలు కాలేదు.

# కృష్ణా నీటి విషయంలో రాజీపడేది లేదు

## బిఆర్ఎస్ నిర్లక్ష్యం వల్లే నీటి వినియోగంలో విఫలం

## ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరగడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయనిక్కడ విడుదల చేసిన ప్రకనటలో తెలంగాణకు రావాల్సిన నీటి వాటా గురించి సీఎం రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతుందన్నారు. తెలంగాణ ప్రయోజనాలే తమకు ముఖ్యమనీ, రాష్ట్ర ప్రాజెక్టులను కేఆర్ఎంబికి అప్పగించబోమని అసెంబ్లీ తీర్మానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో మన రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరగడానికి కారణం గత సీఎం కేసీఆరేనని ఏపీ ప్రభుత్వం ఎక్కువ నీళ్లు వాడుకుంటున్నా అప్పట్లో కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. రైతుల పాలిట కేసీఆర్ ఉమ్మడి జిల్లా పాలమూరు జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నేతలు ద్రోహులుగా నిలచిపోతారని పేర్కొన్నారు. కృష్ణా జలాల వినియోగం సామర్థ్యం విషయంలో కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా దక్షిణ తెలంగాణ దారుణంగా మోసపోయిందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు విషయంలోనూ గత సీఎం కేసీఆర్ పూర్తి వివక్ష కనబరిచారనీ, అన్ని ప్రాజెక్టుల కింద కాలువల నిర్మాణం చేపట్టక పోవడం, ప్రాజెక్టులను చేపట్టకపోవడం వంటి కారణంగా జిల్లా ప్రజలకు సాగునీరు అందిస్తామన్న మాజీ సీఎం కేసీఆర్ మాటలు నీటి మూటలుగా మారాయని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి విమర్శించారు.

**మాదక ద్రవ్యాల నియంత్రణకు బహుముఖ వ్యూహం**

**హైదరాబాద్ (రవీంద్రభారతి) :** మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన కఠిన చర్యలు చేపట్టిందని, ఎక్సైజ్‌శాఖ అధికారులు బహుముఖ వ్యూహం అవలంభించడంతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని నైపుణ్యతను పెంపొందింపజేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతికశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. రవీంద్రభారతి ప్రాంగణంలోని కళాభవన్‌లో తెలంగాణ ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్‌శాఖ గెజిటెడ్ ఆఫీసర్ల నూతన సంవత్సరం 2024 డైరీని జూపల్లి ఆవిష్కరించి, ఉద్యోగులకు రోజువారీ డ్యూటీలో ఈ డైరీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. గంజాయి, మద్యం రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘాధ్యక్షుడు జె.హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి సిహెచ్.విజయ్, కోశాధికారి డి.శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.



గురువారం సచివాలయంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

# ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

## ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలి

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ అధ్వర్యంలో కొత్తగా నిర్మించనున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తు, డీఎంఈ డాక్టర్ వాణి ఇతర వైద్యశాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వరంగల్లుఓ 2100 బెడ్స్ సామర్థ్యంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైదరాబాద్‌లోని ఆల్వాల్‌లో నిర్మిస్తున్న 1200 పడకల సామర్థ్యం కలిగిన టిమ్స్ ఆసుపత్రి, ఎల్‌బీ నగర్‌లో నిర్మిస్తున్న 1000 బెడ్స్ సామర్థ్యం గల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సనత్‌నగర్‌లో నిర్మిస్తున్న 1000 బెడ్స్ సామర్థ్యం కలిగిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనుల పురోగతితోపాటు ఎర్రమంజిల్‌లోని నిమ్స్ హాస్పిటల్ 2000 బెడ్స్ సామర్థ్యంతో నిర్మిస్తున్న విస్తరణ పనుల పురోగతిపై ప్రత్యేకంగా సమీక్షను మంత్రి నిర్వహించారు. నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఆర్ అండ్ బీ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పనుల పురోగతిపై చర్చించారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే తక్షణం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల నుంచి హైదరాబాద్ నగరారికి మెరుగైన వైద్య సేవల కోసం వచ్చే రోగులకు అందించే చికిత్సలపై టెక్నికల్ కమిటీని నియమించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. టెక్నికల్ కమిటీ సూచించిన విధంగా ఆయా ఆసుపత్రుల్లుఓ స్పెషాలిటీ సేవలను చికిత్సను అందించేలా చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

# రెవెన్యూ శాఖ ఉద్యోగులు ఇతర విభాగాలకు ఆదర్శం కావాలి



గురువారం సచివాలయంలోని రెవెన్యూ విభాగంలో తనిఖీలు నిర్వహిస్తున్న మంత్రి పొంగులేటి

## సచివాలయంలో మంత్రి పొంగులేటి తనిఖీలు

## విధులకు గైర్హాజరైన ఉద్యోగులపై ఆగ్రహం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ప్రజా పాలనలో కీలక పాత్ర పోషించే రెవెన్యూ శాఖ ఉద్యోగులు ఇతర విభాగాలకు ఆదర్శంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

గురువారం తెలంగాణ సచివాలయంలోని రెవెన్యూ విభాగంలో మంత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఉదయం 11.40 వరకు పూర్తి స్థాయిలో ఉద్యోగులు తమ విధులకు హాజరు కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొంతమంది ఉద్యోగులు ముందస్తు సమాచారం లేకుండా ఆఫీసుకు రాకపోవడం, మరి కొంత మంది సమయానికి రాకపోవడం బాధ్యతారాహిత్యమనీ, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించిన మంత్రి రెవెన్యూ విభాగంలోని ఐదు సెక్షన్లలోనూ పూర్తి స్థాయిలో ఉద్యోగులు సమయానికి హాజరు కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్త చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు విధుల్లో అలక్ష్యం వహిస్తే తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అధికారులు సిబ్బంది, సమయపాలన పాటించి నిజాయితీ నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి సూచించారు.

## జిజెఎల్ఎ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

# సస్పెన్షన్ ఎత్తివేత

## మెమో జారీ చేసిన విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తేశారు. ఇందుకు సంబంధించిన మెమోను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం జారీ చేశారు. మధుసూదన్ రెడ్డిపై అక్టోబర్ 5, 2019లో ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏసీబీ కేసుకు సంబంధించి బెయిల్ రాకపోవడంతో ఆయన 63 రోజులపాటు జైల్లో ఉన్నారు. నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాల లోపు కేసు విచారణను పూర్తి చేసి తిరిగి విధుల్లోకి తీసుకోవల్సి ఉండగా.. గత ప్రభుత్వం అందుకు తగిన చర్యలు తీసుకోలేదు. గత ప్రభుత్వం ఉద్యోగ సంఘాల గొంతునొక్కేటటువంటి చర్యల్లో భాగంగా గ్లోబరీనా సంస్థతో ఆనాటి ప్రభుత్వానికి ఉన్న లాలూచీలను బయటపెట్టిన కారణంతో తనపై అక్రమంగా ఏసీబీ కేసు బనాయించడమే కాకుండా అనేక రకాల వేధింపులకు గురి చేశారని చెప్పారు. సుమారు నాలుగున్నర సంవత్సరాలు ఉద్యోగానికి దూరంగా ఉంచడమే కాకుండా అనేక రకాలైనట్టువంటి ఇతర కేసులను కూడా బనాయించేటటువంటి ప్రయత్నం గత ప్రభుత్వం చేసిందని విమర్శించారు. మధుసూదన్ రెడ్డిపై సెస్పెన్షన్ ఎత్తివేత ఉత్తర్వులపై పీఆర్‌టీయూ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, ఇంటర్ విద్యా జేఏసీ సెక్రటరీ జనరల్ కృష్ణ కుమార్, ఇంటర్ విద్యా జేఏసీ కో ఛైర్మన్ కనక చంద్రం, జీజేఎల్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ తదితరులు హర్షం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకి సంఘాల నేతలు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# లోపరహితంగా డిఎస్‌సి జారీ చేయాలి

## ప్రభుత్వానికి బిఎడ్, డిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జారీ చేయనున్న మెగా డీఎస్సీకి సంబంధించి ఎటువంటి లోపాలు లేకుండా జారీ చేయాలని తెలంగాణ రాష్ర్టన బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గత ప్రభుత్వం జారీ చేసిన 5089 పోస్టులతోపాటు మిగిలిన క్లియర్ వెకెన్సీ పోస్టులు అన్ని జత చేసి పదవి విరమణ ద్వారా ఖాళీ అయ్యే పోస్టులను కూడా జత చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాం మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ మే లేదా జూన్ నెలలో నిర్వహిస్తామని టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో గ్రూప్-1 తరువాతనే డీఎస్సీని నిర్వహించాలన్నారు. నోటిఫికేషన్ తేది నుంచి పరీక్షకు కనీసం 4 నెలల సమయం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం టెట్ పరీక్షను నిర్వహించాలి అనుకుంటే ఏప్రిల్ లోపే పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలని.. పరీక్షలను ఓఎంఆర్ విధానంలోనే నిర్వహించాలన్నారు. ఆన్‌లైన్‌లో నిర్వహించాల్సి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించాలన్నారు. 33 జిల్లాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంఘం నాయకులు రావుల రాంమోహన్‌రెడ్డి, శ్రీను నాయక్, హరీష్, స్వప్న, కవిత, మేఘన, శ్రీనివాస్, వీరబాబు తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గ్రామ పంచాయతీల బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## గన్‌పార్క్ వద్ద సర్పంచుల ఆందోళన



**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 22, ప్రభాతార్త :** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలోనే ఎక్కువగా తెలంగాణ రాష్ట్ర గ్రామాలలో అభివృద్ధి పనులు సర ్పంచులు చేశారన్నారు. వడ్డీలకు డబ్బులు తెచ్చి గ్రామాలలో అభివృద్ధి పనులు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతివనాలు, రైతు వేదికలు, క్రీడాప్రాంగణాలు, గ్రామ పంచాయతి భవనాలు, సిసిరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేశామన్నారు. కొన్ని నెలలుగా స్టేట్ ఫైనాన్స్ నిధులు మంజూరు చేయలేదని, పెండింగ్ బిల్లులు రాక కొంత మంది సర్పంచ్‌లు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో సర్పంచులు పెండింగ్ బిల్లులు అమలుకాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని సర్పంచుల కాలపరిమితి అయిపోయి కొన్ని రోజులు అవుతున్నా ఇప్పటికీ సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం స్పందించలేదని వాపోయారు. దీంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల అధ్యక్షుడు సురవి యాదయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ పవర్ లిఫ్టింగ్ చాపింయన్‌కు పోటీపడుతున్న తెజావత్ సుకన్యకు ప్రతీక్ ఫౌండేషన్ అండ

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** అమెరికాలో జరగబోయే వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌కు సెలక్ట్ అయిన తెలంగాణ బిడ్డ తెజావత్ సుకన్యకు ప్రతిక్‌రెడ్డి పౌండషన్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని ఆర్‌అండ్‌బి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. తెజావత్ సుకన్య గురువారం మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డిని కలువగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ,శిక్షణాపరంగా సుకన్యకు ఎలాంటి లోటు రాకుండా చూసు కుంటామని తెలిపారు.

తెలంగాణలో ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు ఉన్నారని వారిలో దాగిన శక్తిసామర్థ్యాలకు ప్రేరణ ఇవ్వడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన చెందారు. సుకన్య మే17 నుంచి జూన్ 3 వరకు అమెరికాలోని హూసిన్ టెక్సాస్ లో జరిగే అంతర్జాతీయ పోటీలకు సెలక్ట్ అయిన విషయం తెలియగానే సుకన్యను కలుసుకోవాలని అనుకున్నాని ఆయన వివరించారు. ప్రతిక్‌ఫౌండేషన్‌తో నిరుపేదలలో నిగూఢంగా దాగివున్న ప్రతిభను వెలికి తీయడం జరుగుతందని ఆయన తెలిపారు. సుకన్య తిరిగి బంగారు పథకంతో తెలంగాణ గడ్డపై అడుగు పెట్టాలని ఆకాంక్ష వ్యక్తంచేశారు.

# నా దూకుడును తట్టుకోలేక జైల్లో పెట్టించిన హరీశ్

## కాంగ్రెస్ గెలిచిందన్న ఆనందంలో ఓటమి బాధ మరిచిపోయా

## కాంగ్రెస్‌ను విమర్శించే ముందు కిషన్‌రెడ్డి తమ హామీలు గుర్తుచేసుకోవాలి

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



గాంధీభవన్‌లో గురువారం మీడియాతో మాట్లాడుతున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** నా జీవితమంతా కష్టాల్లోనే గడిచిపోయింది నాకు అలాగే రాసిపెట్టి ఉందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆవేదన చెందారు. గాంధీభవన్‌లో గురువారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిందన్న సంతోషంతో తన ఓటమి బాధను మర్చిపోయాను అని జగ్గారెడ్డి అన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తను పిలిచి రాహుల్ సభపెడుదామని అడిగారని తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న సమయంలో కెసిఆర్ సొంత జిల్లాలో లక్షమందితో సభను పెట్టానని గతాన్ని నెమరేసుకున్నారు. నా దూకుడు హరీశ్‌రావు కూడా తట్టుకోలేకపోయారని అందుకే తనను టార్గెట్ చేసి జైల్లో వేయించారని చెప్పారు. బిఆర్ఎస్ లో చక్రం తిప్పే హరీశ్‌రావు జిల్లాలోనే తన మార్క్ ను చూపించానిని ఆయన స్వోత్కర్షలు చెప్పుకున్నారు.

తాను ఏ బాధ్యతను నిర్వహించాలను కుంటున్నానో ఆ బాధ్యత తనకు తప్పకుండా వస్తుందని కొంత టైం పట్టినా రావాల్సింది వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు,. పిసిసి అధ్యక్ష పదవి కావాలని ఐదేళ్ళుగా అడుగుతున్నాని ఆయన తెలిపారు. తెలంగాణలో 14 లోకసభ సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. రాహుల్ పిఎం కావాలని 14 సీట్లలో తెలంగాణ ప్రజలు ఓటు వేస్తారని ఆయన అన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించే ముందు కేంద్ర మంత్రి తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ముందు వాళ్ళ పార్టీ పదేళ్ళకింద ఇచ్చి హామిలను గుర్తుచేసుకోవాలని ఇంగితం లేకుండా మాట్లాడకు అని జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు ఎన్నికోట్లు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ప్యాకేజిలో అధ్యక్షుడివి అయ్యావు అంటూ కిషన్‌రెడ్డిపై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు నెలలు అయింది.

20కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేశారు. కిషన్‌రెడ్డి మీ భార్యను ఆర్టీసి ఎక్కించు అట్లనైనా ఉచిత బస్సు ప్రయాణం తెలుస్తది. ఉచిత బస్సు ప్రయాణం నిజంకాదా నీకు కళ్ళులేవా మీ పార్టీ సంసారమే సక్కలేదు మా ఇంచార్జీ గురించి మాట్లాడే నైతికత ఎక్కడ ఉందని కిషన్‌రెడ్డి పార్లమెంట్ సభ్యుడు బండిసంజయ్‌ని జగ్గారెడ్డి విమర్శించారు. బండి సంజయ్ ఆయన కుర్చి ఆయన కాపాడుకోని అశక్తుడని అన్నారు. బండి సంజయ్.. నీమీద నీకే సోయిలేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్‌పై బెంజికారు గిఫ్టు అనేది నవ్వులాటగా మారిందన్నారు. బెంజికారు పెద్దపనా.. నెలకు లక్ష రూపాయలు కడితే వస్తది.. ఎన్‌విఎస్ ప్రభాకర్ నువ్వు ఎంఎల్‌ఏగా ఓడిపోయి మైండ్ బ్లాక్ అయి మాట్లాడుతున్నావని జగ్గారెడ్డి అన్నారు.

# నిమ్స్‌లో నేషనల్ హెల్త్ అథారిటీ బృందం పర్యటన



**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** నేషనల్ హెల్త్‌అథారిటీ బృందం గురువారం నిమ్స్ ఆసుపత్రిని సందర్శించింది. ఎన్‌హెచ్‌ఏ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీప్తిగౌర్ ముఖర్జి (ఐఏఎస్), అడిషనల్ సిఇఒ డాక్టర్ బసంత్ గార్గ్‌లు తెలంగాణ ఆరోగ్యశ్రీ సిఈవో ఎన్ఆర్ విశాలాచ్చితో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా నిమ్స్ డైరెక్టర్ బీరప్ప వారిని డయాలసిస్ సెంటర్‌కుతీసుకెళ్ళి అక్కడ రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం బోర్డు రూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వివిధ విభాగాల్లో ఆరోగ్యశ్రీ ద్వారా రోగులకు అందుతున్న సేవలగురించి వివరించారు. ఈకార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, డీన్ లిజ రాజశేఖర్, డిప్యూటీ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

నిమ్స్ డయాలసిస్ సెంటర్‌లో రోగులతో మాట్లాడుతున్న దీప్తిగౌర్ ముఖర్జీ తదితరులు

# రంగులు మార్చే 'పట్నం' కుటుంబానికి బుద్ధి చెప్పాలి

## దేశంలో మూడోసారి మోడీ ప్రభుత్వం ఖాయం

## ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి లక్ష్మణ్

**షాబాద్ ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** పట్నం కుటుంబ సభ్యులు ఊసరవెల్లిలా రంగులు మార్చుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారుతారని, ఊసరవెల్లి సిగ్గుపడేలా చేస్తున్నారని బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా గురువారం షాబాద్ మండల కేంద్రంతో పాటు నాగర్‌గూడ, హైతాబాద్ గ్రామాల్లో బిజెపి శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ, మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా షాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశంలో కుటుంబ పాలనను అంతం చేద్దామని తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారు. సీతారాంపూర్‌లోని దేవాదాయ భూములు అమ్ముకొని రాజకీయం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌లు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నారని, గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక నిదులు మంజూరు చేసిందన్నారు.

దేశంలో పేదల కోసం మోదీ ప్రభుత్వం ఉచితంగా బియ్య, ఉజ్వల గ్యాస్, మరుగుదోడ్లు ఇస్తుందని గుర్తుచేశారు. అవినీతి లేని పాలన అందించిన ఘనత ప్రధాని మోదీకే దక్కిందన్నారు. తెలంగాణలో ఒంటరిగానే బిజెపి పోటీ చేసి అన్ని సీట్లను కైవసం చేసుకుంటామన్నారు. నిశ్వార్థ నాయకుడు, మచ్చలేని మనిషీ చేవెళ్ల ఎంపిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మోజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర నుండి అధిక నిధులు తీసుకువచ్చిన చేవెళ్ల పార్లమెంట్ పరిధి లోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా అధికారి ప్రతినిధి శ్రీదర్ రెడ్డి, బిజెవైఎం స్వచ్ఛభారత్ సెల రాష్ట్ర కన్వీనర్ రాము, బిజెపి మండల అధ్యక్షుడు కిరణ్, నాయకులు కంజర్ల ప్రకాష్, రవీందర్ రెడ్డి, మాణయ్య, మహేందర్, సురేష్, మహేష్, నరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

# ఎన్ఎస్‌పి డ్యామ్ మరమ్మతులు పర్యవేక్షించిన కెఆర్ఎంబి ఎస్ఇ

## ఎపి అభ్యంతరంతో రంగంలోకి దిగిన కెఆర్ఎంబి

## మరమ్మతులు చేయకుండా అడ్డుపడిన సిఆర్‌పిఎఫ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ డ్యామ్‌కు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న మరమ్మతులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడంతో కెఆర్ఎంబి మర్మమతులను పర్యవేక్షించే బాధ్యతను స్వీకరించింది. గురువారం కెర్ఎంబి ఎస్ ఇ వరలక్ష్మి అధికారులు తెలంగాణ ప్రభుత్వం గతంలో చేసినపనులు ఇప్పుడుచేసునతన్న పనులను తనిఖీచేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనుల నిర్వహణను పరిశీలించినారు. ఏటా వర్షాకాలం ముందు సీజన్ తరువాత డ్యామ్‌లను నీటిపారుదలశాఖ అధికారులు తనిఖీచేయడం రివాజు. నాగార్జునసాగర్ డ్యామ్‌కు కూడా నైరుతి రుతుపవనాల ప్రవేశం ముందు తెలంగాణ ప్రభుత్వం మరమ్మతులు చేపడుతోన్నది. ఈ మరమ్మతులను ఏపి ప్రభుత్వం అభ్యంతరం తెలుపుతోన్నది. తెలంగాణ ప్రభుత్వం పనులు చేపట్టకుండా సిఆర్‌పిఎఫ్ కూడా అడ్డుకొంది. ఎన్ఎస్‌పి కుడికాలువ గేటు గత వానాకాలం విరిగిపోయి వరద ప్రవాహంలో కొట్టుకుపోగా ఆ గేటుతో పాటు బలహీనంగా వున్న మరో ఎనిమిది గేట్లు తెలంగాణ ప్రభుత్వం కొత్తవి అమర్చింది, అలాగే గేట్లపైన బిటి రోడ్ మరమ్మతులు ఇరత పనులను చేయాల్సి ఉంది. ఇక గేట్లు ఉండే క్రేన్‌కు సంబంధిచిన పట్టాలను కూడా మరమ్మతుల చేసి కొత్తవి అమర్చాల్సి వుంది. ప్రస్తుతం ఈ పనులు చేపడుతున్న తెలంగాణ ప్రభుత్వంను ఆ పనులు చేయకూడది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరంను వ్యక్తీకరణ చేస్తూ ఈనెల 16న లేఖను కృష్ణాబోర్డుకు రాసింది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకర బిల్లులో శ్రీశైలం ఏపి, నాగార్జునసాగర్ నిర్వహణ తెలంగాణ పర్యవేక్షణ చేయాలని పేర్కొంది. అలాగే ఈ రెండు డ్యామ్‌లను ఉభయ రాష్ట్రాలు నిర్వహిస్తున్నరారు. కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణలో ఎన్నికల రోజున ఎన్ఎస్‌పిని దురాక్రమణ చేసి కృష్ణానదిలో నీటిని అధికంగా విడుదల చేసుకోవడం జరగింది. సిఆర్‌పిఎఫ్ ఎప్పుడైతే అభ్యంతరం తెలపిందిదో ఆవెనువెంటనే సిఆర్‌పిఎస్ అడ్డుకుందో తెలంగాణ సర్కార్ కెఆర్ఎంబిని అనమతి తీసుకొంది. నైరుతి రుతుపవనాల ముందు చేసే మర్మమతులు వేగం పుంజుకోవడంతో ఎపి మళ్ళీ ఫిర్యాదలు చేయడం ప్రారంభించింది. దీనితో గురువారం శుక్రవార కెఆర్ఎంబి సుపరింటెండెంట్ ఇంజనీరు జి.వరలక్ష్మి అధికారులు డ్యామ్‌ను చేరుకొని మర్మమత్తులు జరుగుతున్న తీరును పర్యవేక్షణ చేసుస్తున్నారు. కెఆర్ఎంబి అనుమతులు ఇచ్చినా కూడా రేపటిలోగా పనులు పూర్తిచేయాలని షర్తులు కూడా పెట్టారు. శుక్రవారం వరలక్ష్మి అక్కడే మకాం వేసి పనులు పూర్తిచేయించనున్నారు.



గురువారం న్యూఢిల్లీలోని సుప్రీంకోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్ వద్ద సిజెఐ చంద్రచూడ్, కేంద్రమంత్రి శర్వానంద సోనోవాల్

# మేడారానికి విఐపిల తాకిడి

## నేడు సిఎం, గవర్నర్, కేంద్రమంత్రి అర్జున్‌ముండా రాక

**వరంగల్, ప్రభాతవార్త :** మేడారంలో వనదేవతలు సారలమ్మ, గోవిందరాజు, పగిద్దరాజులు గద్దెలపైకి రావడంతో భక్తులు లక్షలాదిగా వస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో పూజరులు ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించిన అనంతరం గద్దెలకు చేర్చారు. దీంతో గురువారం ఉదయం అమ్మవార్ల దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఇప్పటికే 80లక్షలపై భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని అధికారులు చెబుతున్నారు. సామన్య భక్తులతో పాటు వీఐపీల తాకిడి కూడా పెరిగింది. గురువారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే మానుకోట ఎంపీ మాలోతు కవిత, కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్‌తో పాటు పలువురు రాజకీయ, వివిధ రంగాలకు చెందన వీఐపీలు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మేడారం జాతరకు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్నారని మంత్రి సీతక్క తెలిపారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరలు పాల్గొంటారని చెప్పారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్ మేడారం అమ్మవార్లను దర్శించుకుంటారని చెప్పారు. అలాగే కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా కూడా మేడారం చేరుకుని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటారని మంత్రి సీతక్క తెలిపారు.

# మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర

## కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 22:** తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా, ఇలవేల్పులుగా సబ్బండ వర్గాల చేత పూజలందుకుంటున్న మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతర సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభాకాంక్షలు తెలిపారు. రెండేండ్లకోసా జరిగే మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతరగా తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలోనూ సమ్మక్క, సారలమ్మ అందించిన స్పూర్తి ఇమిడి ఉన్నదని, ఈ సందర్భంగా కెసిఆర్ పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి దేశ వ్యాప్తంగా తల్లుల దర్శనార్థం కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని ప్రభుత్వానికి కెసిఆర్ సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వనదేవతలను ప్రార్థించారు.

# జాహ్నవి కేసులో న్యాయం జరిగేలా చూడండి

## విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కోరిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 22:** అమెరికాలో తెలుగు విద్యార్థిని జాహ్నవి కందుల మృతి కేసుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. ఆమె మృతికి కారణమైన పోలీసుపై సాక్ష్యాధారాలు లేకపోవడంతో నేరాభియోగాలు మోపడం లేదని అక్కడి అధికారులు చెప్పడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల తీరు ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ అంశంపై ఆమెరికా రాయబార కార్యాలయం వెంటనే జోక్యం చేసుకొని అక్కడి ప్రభుత్వ వర్గాలతో మాట్లాడి జాహ్నవి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

# మున్సిపల్ కమిషనర్‌లకు పోస్టింగ్‌లు

## ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** జిహెచ్ఎంసిలో మున్సిపల్ కమిషనర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ కమిషనర్ రోనాల్డ్‌రోస్ ఉత్తర్వులు జారీచేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇటీవల ప్రభుత్వం మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేసింది. బదిలీల్లో భాగంగా పులువరు అధికారులను జిహెచ్ఎంసికి కేటాయించారు. సిహెచ్ అరుణ కుమారి చారణ్‌ను జాయింట్‌కమిషనర్ (ఎస్‌బిఎం)గా పోస్టింగ్ ఇవ్వగా, పి.రవీంద్రకుమార్‌కు ఎలక్షన్ జాయింట్ కమిషనర్‌గా, ఎస్ రాజేశ్వరిని డిప్యూటీ కలెక్టర్‌ను ఎలక్షన్ జాయింట్ కమిషనర్‌గా, ఎ.శైలజను హెల్త్ జాయింట్ కమిషనర్‌గా, కె. ఆదిలక్ష్మిని స్టోర్స్ డైరక్టర్‌గా, పి.సురేష్‌కుమార్‌ను ఖైరతాబాద్ డిప్యూటీ ఎస్టేట్ అధికారిగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# గృహజ్యోతి, గ్యాస్ పథకాలు నెలాఖరు నుంచి

>> ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించే మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచే పథకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఇప్పుడు మరో రెండు గ్యారంటీలుగా గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేయాలని సిఎం నిర్ణయించారు. ఈ రెండు పథకాల అమలుకు సంబంధించిన ఏర్పాట్లు, అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. ప్రజాపాలన దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ రూ.500 గ్యాస్ సిలిండర్ అందించాలని సిఎం అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా.... ఏజెన్సీలకు చెల్లించాలా? అందుకు ఉన్న అడ్డంకులు, ఇబ్బందులు, సాధ్యాసాధ్యాలపై సివిల్ సప్లయిస్, ఆర్థిక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాగైనా సరే లబ్ధిదారుడు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేటట్లు చూడాలని, ప్రజలకు అనువైన విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అవసరమైతే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ఏజెన్సీలతో చర్యలు జరపాలని సూచించారు. ప్రభుత్వం తరపున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంట వెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

అనుమానాలు అపోహలకు తావు లేకుండా గృహజ్యోతి పథకాన్ని పాదర్శకంగా అమలు చేయాలని సిఎం విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. తెల్ల రేషన్ కార్డు ఉంది, 200య యూనిట్ల లోపు గృహ విద్యుత్ వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింప చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్ బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలని సూచించారు. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తుల్లో కార్డు నెంబర్లు, కనెక్షన్ నెంబర్ల తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయిన వారెవరైనా ఉంటే... సవరించుకునే అవకాశం ఇవ్వాలని సిఎం సూచించారు. విద్యుత్ బిల్లు కలెక్షన్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లన్నింటా ఈ సవరణ ప్రక్రియను చేపట్టాలని చెప్పారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలందరికీ తెలిసేలా విద్యుత్ శాఖ తగినంత ప్రచారం కూడా చేపట్టాలన్నారు. తప్పులను సవరించుకున్న అర్హులందరికీ తదుపరి నెల నుంచి ఈ పథకం వర్తింప జేయాలని చెప్పారు. అర్హులందరికీ ఈ పథకంలో లబ్ధి జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సిఎం స్పష్టం చేశారు.

# డ్రగ్స్ కంట్రోల్ అధికారుల దాడులు

## 9 బ్లడ్ బ్యాంకులకు నోటీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో డ్రగ్స్ కంట్రోల్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. కొన్నిరోజులుగా పలు మెడికల్ షాపుల్లో, ఫార్మా కంపెనీల్లో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని పలు బ్లడ్ బ్యాంకుల్లో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారుల దాడులు నిర్వహిస్తున్నారు. ప్రమాణాలు పాటించని 9 బ్లడ్ బ్యాంకులకు నోటీసులు జారీ చేశారు. బ్లడ్ స్టోరేజీ, బ్లడ్ కలెక్షన్, బ్లడ్ టెస్టుల్లో లోపాలున్నట్లు అధికారులు గుర్తించారు. ప్లేట్లెట్స్, ప్లాస్మా నిల్వలో అధికారులు పూర్తిగా లోపాలున్నట్లు గుర్తించారు. దీంతో పలు బ్లడ్‌బ్యాంకు సెంటర్లకు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. మలక్‌పేట్‌లోని శ్రీ బాలాజీ బ్లడ్‌సెంటర్, చైతన్యపురిలోని నవజీవన్ బ్లడ్ సెంటర్, లక్డీకాపూల్‌లోని ఎవిఎస్ బ్లడ్ సెంటర్, హిమాయత్‌నగర్‌లోని రుద్ర వాలంటరీ బ్లడ్ సెంటర్, సికిందరాబాద్‌లోని ప్రతిమసాయి బ్లడ్ సెంటర్, కోఠిలోని తలసేమియా రోయిత వాలంటరీ బ్లడ్ బ్యాంక్, మెహిదీపట్నంలోని వివేకానంద బ్లడ్‌సెంటర్, బాలానగర్‌లోని నంది బ్లడ్‌సెంటర్, ఉప్పల్‌లోని ఎంఎస్ఎన్ బ్లడ్ సెంటర్‌లకు నోటీసులు జారీ చేశారు.

# దుర్గంచెరువు పునరుద్ధరణకు కార్యాచరణ ప్రణాళికతో రండి

## ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. విచారణ 28కి వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 , ప్రభాతవార్త :** నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు దుర్గంచెరువు పునరుద్ధరణ, పరిరక్షణకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ విషయమై నిర్లక్ష్యం వహిస్తే అధికారులను కోర్టుకు పిలిపించాల్సి వస్తుందని కూడా హెచ్చరించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె అనిల్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దుర్గంచెరువును పరిరక్షించేందుకు చర్యలు తీసుకోనందున మురుగునీరు, ఫ్యాక్టరీల కాలుష్యం చేరడం వల్ల చేపలు కూడా చనిపోతున్నాయని, పరిసర ప్రాంతాలు దుర్గంధపూరితంగా మారాయని, చెరువును కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని పత్రికల్లో వచ్చిన కథనాన్ని హైకోర్టు సుమోటోగా ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) గా పరిగణించి మరోమారు విచారించింది. చారిత్రక దుర్గంచెరువు అసలు పేరు రాయదుర్గం చెరువు.., కొండల మధ్య ఉన్న ఈ చెరువు పూర్తిగా మంచినీటి చెరువు.., 160 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉంటుంది. రహస్య చెరువుగా పిలిచే 10 నుంచి 15 అడుగుల లోతులో చెరువులో నీరు పారుతుందని రికార్డులు చెబుతున్నాయి. ఈ సందర్భంగా కమిటీ నివేదికను పరిశీలించిన ధర్మాసనం...., గతంలో చెరువు పరిరక్షణకు ఏర్పాటైన కమిటి ఇచ్చిన నివేదికను పరిశీలించింది. నిర్దిష్ట కాలపరిమితితో చెరువును పునరుద్దరించాల్సిందేనని స్పష్టంచేసింది. పునరుద్ధరణ ప్రక్రియను ఎప్పుడు పూర్తి చేస్తారో..,చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. నివేదిక సమర్పించకపోతే కోర్టుకు పిలిపించాల్సి వస్తుందని కూడా ధర్మాసనం హెచ్చరించింది. తదుపరి విచారణను ఈ నెల 28 కి వాయిదా వేసింది.

# గవర్నర్‌గా కొనసాగాలా? వద్దా అనేది మోడీ, షా చేతుల్లో..

## పుదుచ్చేరిలో గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 , ప్రభాతవార్త:** గవర్నర్ తమిళిసైకి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలన్న ఆసక్తి ఉన్న విషయం మరోమారు బయటపెట్టారు. గతంలో తమిళనాడులో జరిగిన ఒక కార్యక్రమంలో రాజకీయాలపై ఉన్న ఆసక్తి విషయమై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ఆమె ఖండించారు. ఆయితే, తాజాగా పుదుచ్చేరిలోని రాజ్‌నివాస్‌లో బుధవారం జరిగిన ఓ కార్యక్రమం సందర్భంగా రాజకీయాల్లోకి వస్తానని నేరుగా ప్రకటించనప్పటికీ, ఆమె చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలన్న ఆసక్తిని బయటపెడుతుందని అనుకోవచ్చు. తాను గవర్నర్‌గా కొనసాగాలా ? లోక్‌సభకు పోటీ చేయాలనే విషయం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాపై ఆధారపడి ఉందని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వ్యాఖ్యానించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టి మూడేళ్లయిన సందర్భంగా తన మూడేళ్ల ప్రస్థానంపై రాసిన పుస్తకాన్ని రాజ్‌నివాస్‌లో గవర్నర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పై వ్యాఖ్యలు చేశారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తారా ? అని విలేఖరులు అడగ్గా, ప్రత్యక్ష రాజకీయాల్లోకి తాను రావాలన్న విషయం తన చేతుల్లో లేదని, మోదీ, షా చేతుల్లో ఉందన్నారు. ఈ సందర్భంగా రాజకీయాల్లోకి రాను అనే విషయాన్ని మాత్రం ఆమె చెప్పకపోవడం గమనార్హం.

# మాజీ డిజిపికి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

## న్యాయవాది రాపోలు భాస్కర్‌కు కోర్టు ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మాజీ డిజిపి, ప్రస్తుత టిఎస్‌పిఎస్సి చైర్మన్ ఎం మహేందర్‌రెడ్డికి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని హైకోర్టు న్యాయవాది రాపోలు ఆనందభాస్కర్, తదితరులను సిటిసివిల్ కోర్టు ఆదేశించింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తన పరువుకు భంగం కలిగే విధంగా విమర్శలు, ఆరోపణలు చేయకుండా న్యాయవాది రాపోలు భాస్కర్, తదితరులను ఆదేశించాలని అభ్యర్థిస్తూ మహేందర్ రెడ్డి సిటి సివిల్ 11 వ అదనపు కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి విచారించి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

# ఉమ్మడి ఆర్టీసి ఇడి జగదీశప్రసాద్ మృతి

## టిఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్ సంతాపం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 , ప్రభాతవార్త :** ప్రజా రవాణా వ్యవస్థలో 34 ఏళ్ల పాటు విశేష సేవలందించిన ఉమ్మడి మీజీ ఆర్టీసీ ఈడీ జగదీశ ప్రసాద్ మృతి చెందారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి ఆయన మరణించారు. 1965లో కొవ్వూరు డిపో మేనేజర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి 1995లో కడప ఈడీ స్థాయికి చేరుకున్నారు. కాగా జగదీశ ప్రసాద్ మృతి పట్ల టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జన్నార్ సంతాపం ప్రకటించారు.

# సిపిఐ మద్దతు కోరిన చల్లా వంశీచంద్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి పోటీలో ఉండనున్న తనకు మద్దతు ఇవ్వాలని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి సీపీఐ నేతలను కోరారు.

గురువారం హైదరాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యుడు కేఎన్ సాంబశివ రావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డితో ఆయన భేటి అయ్యారు.

# ఇంకుతున్న రిజర్వాయర్లు!

>> తప్పు లేదంటే కర్నాటకను అభ్యర్థించి నారాయణపూర్ రిజార్వయర్‌నుంచి నీరు తీసుకోవాలని అధికారులనుకోరారు. గతంలో ఎప్పుడైనా కర్నాటక నుంచి నీటిని తీసుకున్నారాఅని ముఖ్యమంత్రి ఆరా తీశారు. మూడేళ్ళ క్రితం ఒకసారి తీసుకున్నామని అధికారులు రేవంత్‌కువివరించారు. ముందు కెఆర్ఎంబికి లేఖరాయాలని కెఆర్ఎంబి నుంచి రాకపోతే దానిని చివరి ప్రత్యామ్నయంగా మాత్రమే వాడుకోవాలని ఆయన సూచించారు. నూతన పథకాలు వచ్చినతరువాత గతంలో ఉన్న అనేక నీటి వనరులను నిర్లక్ష్యం చేశారని ప్రస్తుతం వాటిని కూడా వినియోగించుకొనేలా అభివృద్ధి పరుచుకోవాలని ఆయన అధికారులకు హితవు చెప్పారు. కాగ్న నదిని ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. కాగ్న నది నుంచి తాండూర్ కొడంగల్ నియోజకవర్గాలకు నీరు వినియోగించుకొనే అవకాశం ఉందని మిషన్ భగీరథ వచ్చిన తరువాత దానిని వదిలేశారని అటువంటివి రాష్ట్రంలో మిగితా చోట్లకూడా నిర్లక్ష్యం చేసినవి ఉంటాయని వాటిని ముందుగా గుర్తించాలని ఆయనఅధికారులకు సూచించారు . వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ఎసిడిపి ఎమ్మెల్యే నిధుల నుంచి కోటి రూపాయలు అంతకంటే ఎక్కు వ వినియోగించి బోర్‌వెల్ మరమ్మతులు, బావుల పూడిక, మోటారుల మరమ్మతులు చేయాలని ఆయన సూచించినారు. ఆదిలాబాద్ జిల్లా పర్యటించినప్పుడు అనేక గ్రామాలలో తాగునీటి సమస్య ఉండేదని మిషన్ భగీరథ 99శాతం గ్రామాలకు ఇచ్చామని గత ప్రభుత్వం కేంద్రానికి తప్పుడు నివేదిక ఇచ్చిందని జల్‌జీవన్ మిషన్ నుంచి నిధులు రాకుండా పోయాయని ఆయన అన్నారు. గొప్పలకు పోయి తప్పుడు నివేదికలు అందిచారని ఆయన దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవనివేదికలు ఇవ్వాలని ఆయన కోరారు. జులై నెలాఖరువరకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఆయా జిల్లాలలో ఉన్న తాగునీటి పరిమాణం, సమస్యలు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్‌లతో రెండురోజుల్లో సమీక్ష నిర్వహిచాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. ఆర్‌డబ్ల్యుఎస్‌కు నిధులు విడుదలచేస్తామని ఐతే అవి బడాబాబులకు ఇవ్వొద్దని గత రెండేళ్ళుగా క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి జీతాలు వేతనాలు ఇవ్వడంలేదని వారికి ఇవ్వాలని ఆయన సూచించారు.

**జిహెచ్ఎంసి పరిధిలో..**

గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ పరధిలోనూ తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడినడ అధికారులను ఆదేశించారు. పెద్దగా ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎల్లంపల్లి నుంచి నాగార్జునసాగర్ నుంచి కొంత మేరకు నీటిని తీసుకొని రావొచ్చని ఆయన భరోసా ఇచ్చారు.

# కోట్లు మేసిన 'గొర్రెలు'!

>> దర్యాప్తులో భాగంగా గొర్రెల పంపిణీ పథకం కోసం గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన 15 మంది రైతుల వివరాలను అధికారులు సేకరించాలని బాధితులు చెప్పారు. 130 యూనిట్ల గెర్రెలను పంపిణీ చేసినందుకుగానూ వారికి రావాల్సిన నగదు రూ.2.10 కోట్లకు సంబంధించిన ఆధారాలన్నింటినీ అధికారులకు ఇచ్చామని బాధితులు తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారులు, కాంట్రాక్టర్ మోహినుద్దీన్ మధ్యవర్తిగా ఉండి తమ వద్ద గొర్రెలను తీసుకున్నారని తెలియజేశారు. తమకు రావాల్సిన నగదు చెల్లించకుండా మోసం చేసిందే కాకుండా దుర్భాషలాడారని ఏసీబీ అధికారులకు వివరించారు.

2017 ఏప్రిల్‌లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల పెంపకం అభివృద్ధి పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద ఒక్కో లబ్దిదారునికి 20 గొర్రెలను, ఒక పొట్టేల్‌ను కలిపి ఒక యూనిట్‌గా అందజేశారు. ఒక యూనిట్ విలువ రూ.1.25 లక్షలు కాగా, అందులో 75శాతం రాయితీ ఇచ్చారు. మిగిలిన 25శాతం నగదును లబ్దిదారుడే చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రెండో విడతలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైతుల నుంచి గొర్రెలను కొనుగోలు చేసి కొంత వరకు నగదు ఇచ్చారు. మిగిలిన రైతులకు రూ.2కోట్లకు పైగా నగదు చెల్లించాల్సి ఉండగా డబ్బులు చెల్లించకుండా మోసం చేశారని బాధితులు వాపోయారు. ఈ గొర్రెల పంపిణీ పథకంలో పశుసంవర్ధక శాఖ అధికారులు కుమ్మక్కై, కాంట్రాక్టర్లు బినామీ పేర్ల డబ్బులు కాజేశారని ఏసీబీ అధికారుల దృష్టికి బాధితులు తీసుకొచ్చారు. ఈక్రమంలో స్కామ్‌పై విచారణ జరిపిన ఏసీబీ అధికారులు నలుగురిని అరెస్ట్ చేశారు. ఇటీవల కాగ్ కూడా ఈ పథకంలో భారీ అవకతవకలు జరిగాయని తన నివేదికలో పేర్కొంది. ఏడు జిల్లాల్లో మచ్చుకు తనిఖీ చేయగా రూ.253.93 కోట్ల మేర సందేహాస్పద లావాదేవీలతో పాటు తీవ్ర లోపాలను గమనించినట్లు పేర్కొంది. నకిలీ రవాణా ఇన్‌వాయిసిలు, నకిలీ వాహనాలు, వాహనాల్లో సామర్థ్యానికి మించి గొర్రెల యూనిట్లు రవాణా, గొర్రెలకు నకిలీ ట్యాగ్‌ల కేటాయింపు తదితరాలు ఉన్నట్లు కాగ్ పేర్కొంది. సంగారెడ్డి జిల్లాలో ఒక మోటార్ బైక్‌పై 126 గొర్రెలు రవాణా చేసినట్లు, నల్లగొండ జిల్లాలో ఒక ఆటోలో 126 గొర్రెలు రవాణా చేసినట్లు కాగ్ తనిఖీలో తేలింది. అంబులెన్స్‌లలోనూ, అగ్నిమాపక వాహనాల్లోనూ, నీళ్ల ట్యాంకర్లలో, మొబైల్ కంప్రెసర్‌లలో గొర్రెలు రవాణా చేసినట్లు చూపారని పేర్కొంది. ఒకే వాహనం ఒకే రోజు శ్రీకాకుళం, కడప జిల్లా నుంచి మహబూబ్‌నగర్ జిల్లాకు గొర్రెలు తరలించినట్లు చూపారని కాగ్ ఆడిట్‌తో తెలిపింది.

2017-18 నుంచి 2019-20 మధ్య కాలంలో ఐదు జిల్లాల్లో 96,299 గొర్రెల యూనిట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారని కాగ్ వివరించింది. అయితే దాణా మాత్రం కేవలం 29,616 యూనిట్లకు మాత్రమే సరఫరా చేసినట్లు తేలిందని పేర్కొంది. దాదాపు 70శాతం యూనిట్లు దాణా తీసుకోలేదంటే గొర్రెల సరఫరాలో పలు మోసాలు జరిగినట్లు అనుమానించాల్సి వస్తుందని కాగ్ అభిప్రాయపడింది. గొర్రెను గుర్తుపట్టేలా వేసే ట్యాగుల సంఖ్యల్లో కూడా మోసాలు జరిగినట్లు నిర్ధారిస్తున్నాయని కాగ్ తెలిపింది. మొత్తం 80.37 లక్షల ట్యాగ్ సంఖ్యల్లో రెండు లక్షలకు పైగా ట్యాగ్ సంఖ్యలు రెండు నుంచి 34సార్లు పునరావృతం అయినట్లు పేర్కొంది. ఐదు శాతానికి పైగా గొర్రెల చెవులకు కోతలు, చిల్లులు ఉన్నాయంటే సరఫరా చేసిన గొర్రలనే మళ్లీ చేసినట్లు కనిపిస్తుందని పేర్కొంది.

# మోడీని మూడోసారి ప్రధానిగా గెలిపించుకుందాం

## చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థిని మెజార్టీతో గెలిపించండి

## ఎంపి, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్

**మహేశ్వరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** దేశంలో మోడీని మూడోసారి ప్రధానిగా గెలిపిద్దామని, దానికి మనందరం కష్టపడి పనిచేయాలని బీజేపీ రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. బీజేపీ పార్టీ చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా గురువారం మహేశ్వరంకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మూడోసారి ప్రధానిగా మోడీని గెలిపిస్తే భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడోస్థానంలో ఉంటుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన కొనసాగించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ గల్లంతు అయితుందన్నారు. 500 సంవత్సరాల సమస్యను మోడీ ప్రభుత్వం వచ్చాక హిందువుల చిరకాల కోరిక అయోధ్యలో రామ మందిరం అని ఆ రాముడికి గుడి కట్టిన ఘనత మోడీదన్నారు. అయుదలను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేస్థాయికి చేసింది మోడీ అన్నారు. నాలుగు ఎంపీలు ఉంటేనే 10లక్షల కోట్లు తెచ్చుకున్నామన్నారు. అదే 17 ఎంపీలు ఉంటే ఎంతో తెచ్చుకుంటామన్నారు. రాష్ట్రానికి నిధులు ఈ సారి 17 స్థానాలు గెలుపొందితే తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తు మారిపోతుందన్నారు. రేవంత్‌రెడ్డి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కూడా దొరకడం లేదన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ పరాజయం తప్పదన్నారు. బీఆర్ఎస్ పార్టీ సొమ్మును దోచుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుందన్నారు. కార్యకర్తలే పార్టీకి పునాది అన్నారు. విప్లవం రాబోతుందని తెలిపారు. బీఆర్ఎస్‌తో ఎలాంటి పొత్తులేదన్నారు. మూడోసారి మోడీని ప్రధానిగా గెలిచే వరకు జెండా దించేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హిందువుల మనోభావాలు మరిచారన్నారు. భారత భూభాగంలో ఉన్న ఏ ముస్లింకు అన్యాయం జరగడానికి విలులేదన్నారు. బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి కార్యకర్తలు తెలపాలని సూచించారు. ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ 17 స్థానాలకు 17 స్థానాలు గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహరెడ్డి, బీజేపీ పక్ష నాయకుడు ఎ. మహేశ్వర్‌రెడ్డి, అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర బీజేపీ నాయకులు పాపయ్యగౌడ్, అనంతయ్యగౌడ్, సుదర్శన్‌రెడ్డి, జంగయ్యయాదవ్, జిల్లా నాయకులు సుదర్శన్‌యాదవ్, నందీశ్వర్‌గౌడ్, యాదయ్యగౌడ్, మాజీ ఎంపీటీసి సభ్యులు యాదీష్, మాజీ సర్పంచులు యాదయ్యగౌడ్, వెంకటేష్, నర్సింహ్మాగౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# 'దేవర' గురించి జాన్వీ ...

బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వీకపూర్..ఇపుడు యంగ్‌టైగర్ మూవీ 'దేవర' నటిస్తున్న సంగతి తెలిసిందే.. ఈమూవీ ఆమెకు ప్రత్యేకం అని అంటున్నారు.. భారీ బడ్జెట్‌తో గతంలో లేని విధంగా చాలా గ్రాండియర్‌గా తెరకెక్కిస్తున్నారు. దాదాపు రూ.300కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో



ఈసినిమాను నిర్మిస్తున్నారని తెలిసింది.. ఈసినిమాను అక్టోబర్10న రిలీజ్ చేస్తున్నట్టు క్లారిటీ ఉంది. ఇదిలా ఉండగా, జాన్వీ తాజా ఇంటర్వ్యూలో దీని గురించి చిన్న అప్‌డేట్ ఇచ్చింది. షూటింగ్ కొనసాగుతోందని, సాంగ్స్ కూడ షూట్ చేయాల్సి ఉందని చెప్పింది.. మొత్తం అయిదు పాటలు ఉంటాయనే విషయం ఇదివరకే తెలిసింది..ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. అయితే సాంగ్స్ కంపోజ్ చేయటం పూర్తయిందట. షూటింగ్ తనకు కొత్త అనుభూతిని కల్గిస్తోంది అమ్మడు చెప్పుకొచ్చింది అంతేకాదు ప్రతిసీన్ కూడ ప్రత్యేకంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ముందురోజే ప్రతిసన్నివేశం గురించి చదివి మరీ తెలుసుకుంటున్నట్టుగా ఆమె తెలిపింది..

# 'బడేమియాన్.. చోటే మియాన్' టైటిల్ ట్రాక్ రిలీజ్

బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్‌తో కలిసి నటిస్తున్న చిత్రం బడేమియాన్ చోటేమియాన్... ఆలీ అబ్బాస్ జాఫర్ డైరెక్టు చేస్తున్న ఈ మూవీ నుంచి ఇటీవల ఫస్ట్‌పోస్టర్ బయటకు వచ్చింది.. అక్షయ్, టైగర్ ఇద్దరూ గన్స్ పట్టుకుని యాక్షన్ మోడ్‌లో కన్పించారు.. రిలీజ్ డేట్‌ను కూడ ఎనౌన్స్ చేశారు.. ఈద్ సందర్భంగా ఏప్రిల్‌లో ఈచిత్రం రిలీజ్ కానుంది.. తాజాగా ఈచిత్రం నుంచి టైటిల్ ట్రాక్‌ను విడుదల చేశారు. విశాల్ మిశ్రా తనదైన శైలిలో సాంగ్‌ను



అందించారు.. ఈ ట్రాక్‌లో అక్షయ్, టైగర్ హుక్ స్టెప్ ఫ్యాన్స్‌ను, మూవీ లవర్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది.ఇటీవల విడుదలైన ఈచిత్రం ఫస్ట్ గ్లింప్స్‌కు విశేష స్పందన వచ్చింది.. ఈసినిమాకు ఏక్ థా టైగర్, సుల్తాన్ సినిమాల ఫేమ్ ఆలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తున్నారు.. మానుషి చిల్లర్, సోనాక్షి సిన్హా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏప్రిల్‌లో ఈచిత్రం హిందీతో పాటు తెలుగులో విడుదల అవుతుంది.

# అపుడు మానసికంగా ఒత్తిడికి గురయ్యా: శ్రియాశరణ్...

కొన్ని షూటింగ్‌లకు అండర్ కరెంట్ కొన్ని సంఘటనలు జరుగుతుంటాయి.. అలా తనకు జరిగిందని, శ్రియా శరణ్ చెప్పుకొచ్చారు.. తాజాగా ఆమె షో టైం అనే వెబ్‌సిరీస్ చేసింది.. దీని గురించి ఆమె అనుభవాలు చెబుతూ.. మేం ఈ షోటైం షూటింగ్ చేస్తున్నపుడు నా కుమార్తె తన చేతిని ప్రమాదశాత్తూ కాల్చుకుంది.. నేనునిర్లక్ష్యంగా ఉన్నందున ఇది జరిగిందని, అది



వ్యక్తిగతంగా నాకు చాలా కఠినమైన సమయం అన్నారు.. కానీ ఏదో ఒక విధంగా దాని గురించి బయటపడాలంటే నటించాలి... అందుకే సెట్‌కి తిరిగి రావటం నన్ను శాంతింపజేసింది. ఎందుకంటే ఆ టైంలో నేను మానసికంగా చాలా ఒత్తిడికి గురయ్యాను.. షూటింగ్‌లో పాల్గొన్నాక మనసు కుదుటపడింది.. ఇలాంటివి కొన్ని సార్లు జరుగుతుంటాయి... చాలా అండర్ కరెంట్స్ విషయాలుంటాయి.. ఇలా ప్రతిసన్నివేశానికి బ్యాక్‌స్టోరీ ఉంటుంది అని అన్నారు. డబ్బు వ్యాపారం, గ్లామర్, సంబంధాలు , జీవనశైలి, బాలీవుడ్‌లో అత్యంత రహస్యంగా ఉంచబడిన అన్ని రహస్యాలు, షోటైమ్ ప్రత్యేకంగా మార్చి 8న డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో విడుదల అవుతుంది. షోటైమ్‌కి ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా హెల్మ్ చేశారు. ఇందులో మౌనిరాయ్, రాజీవ్ ఖండేల్‌వాల్, శ్రియాశరణ్, విశాల్ వశిష్ఠ, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్‌షా కీలకపాత్రల్లో నటించారు. సుమిత్ రాయ్ రూపొందించారు. షోరన్నర్ మరియు దర్శకత్వం మిహిద్ దేశాయ్, అర్చిత్‌కుమార్ దర్శకత్వం వహించారు. సుమిత్ రామ్, మిధున్ గంగోపాధ్యాయ, లారా చాందిని స్క్రీన్‌ప్లే అందించారు..

# 'ఓం బీమ్ బుష్' టైటిల్ ఫిక్స్

'హుషారు' ఫేం శ్రీ హర్ష కొనగంటి దర్శకత్వంలో అప్‌కమింగ్ ఫిల్మ్‌లో బ్యాంగ్ బ్రదర్స్‌గా శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ఒక క్రేజీ ఫన్‌రైడ్ అందించటానికి సిద్ధంగా ఉన్నారు. ఈచిత్రానికి ఓం భీమ్ బుష్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారుచేశారు.. వి.సెల్యూలాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ ప్రాజెక్టును నిర్మించగా, యువీ క్రియేషన్స్ సమర్పిస్తోంది.. ప్రీలుక్ గ్లింప్స్‌తో దృష్టిని ఆకర్షించిన మేకర్స్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో ముందుకు వచ్చారు.. ముగ్గురు



వ్యోమగాములు తమ చేతులోల పేలుడు పరికారాలతో అంతరిక్ష నౌకలో భూమిలోని ప్రవేశిస్తున్నట్టు గ్లింప్స్ చూపించింది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో శ్రీవిష్ణు, ప్రియదర్శి రాహుల్ రామకృష్ణ ముగ్గురూ రూరల్ ఏరియాలో చేతిలో కొన్ని సామ్ ప్లేట్స్‌తో స్టైలిష్‌గా నడుచుకుంటూ వస్తున్నారు. వీరంతా వ్యోమగామి దుస్తులను ధరించారు.. ఫస్ట్‌లుక్ క్రేజీగా అందరినీ అలరించింది. 'ఓం భీమ్ బుష్' అనేద తాంత్రిక విద్యలో జపించే మంత్రం.. పిల్లలు ఆడుకునేటపుడు కూడ సరదాగా చెబుతుంటారు. నో లాజిక్ ఓన్లీ మ్యాజిక్..అనేది క్యాప్షన్‌గా పెట్టారు. హిలేరియస్ కాంబో ఉన్న ఈచిత్రం క్రేజీ ఎంటర్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందని భరోసా ఇస్తోంది.. తొలి చిత్రం హుషారు లో తన సత్తా నిరూపించుకున్న శ్రీహర్ష కొనుగంటి మొదటి నుంచి చివరి వరకు వినోదభరితంగా సాగే చాలా క్రేజీ హిలేరియస్ మూవీని సిద్ధం చేస్తున్నారు.వినోదాత్మ కంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ప్రీతి ముకుందన్, అయేషా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తునానరు. ఈచిత్రంలో శ్రీకాంత్ అయ్యంగార్, ఆదిత్య మీనన్, రచ్చ రవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మార్చి 22నవిడుదల చేస్తున్నట్టు పోస్టర్ ద్వారా మేకర్స్ అనౌన్స్‌చేశారు.





# టాలీవుడ్ బ్యూటీ పెళ్లి ఫొటోలు వైరల్

టాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్‌సింగ్, జాకీ భగ్నాని ఒకటయ్యారు. ఫిబ్రవరి 21న గోవాలో వీరి వివాహ వేడుక జరిగింది. కాగా ఈ నూతన జంట గోవా నుంచి తమ పెళ్లి ఫొటోల మొదటి బంచ్‌ను షేర్ చేశారు. అవి ఇపుడు వైరల్‌గా మారాయి... రకుల్ పెళ్లి దుస్తుల్లో ఎంతోఅందంగా మెరిసిపోతోంది... ఐవరీ అండ్ బ్లష్ కలర్స్‌తో హ్యాండ్ ఎంబ్రాయిడరీ ఫ్లోరల్ డిజైన్‌లతో అందంగా రూపొందించిన లెహంగా ధరించింది.. తరుణ్ తహిలియాని సింగ్ అభిరుచికి అనుగుణంగా మోడ్రన్‌స్టైల్‌లో పూల మోటిఫ్‌లను మిళితం చేసి దుస్తులను డిజైన్‌చేశారు. వరుడు జాకీ భగ్నానీ చినార్ మోటిఫ్‌తో అలంకరించబడిన ఐవరీ చికంకారీ షేర్వాణీలో స్మార్ట్‌గా కన్పించారు.. .కాగా డిజైన్‌నఉ రూపొందించటానికి ఆరు నెలల వ్యవధి పట్టిందట..

# 'అభిమాని'లో యముడి పాత్ర నా అదృష్టం: అజయ్ ఘోష్

సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో 'అభిమాని' అనే వెబ్ ఫిలిం చేస్తునానరు. 2024 కొత్త సంవత్సరం సందర్భంగా ఆ సినిమా పోస్టర్‌ను రిలీజ్ చేసి సినిమాను సోషల్‌మీడియాలో సురేష్ కొండేటి అనౌన్స్ చేశారు. ఈ పోస్టర్‌లో యమధర్మరాజుకు సురేష్ కొండేటి మోకాళ్లపై నిల్చుని వేడుకుంటున్నట్టుగా ఉంది.. అభిమాని పోస్టర్ చూస్తుంటే భూలోకం యమలోకం చుట్టూ తిరిగే కథగా ఈసినిమా రానుందని తెలుస్తోంది.. ఈచిత్రానికి రాంబాబు దోమకొండ దర్శకత్వం





వహిస్తున్నారు. ఎస్‌కె రెహ్మాన్‌నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డ్రమ్స్ రాము సంగీతం అందిస్తున్నారు. బషీరమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో నిర్మిస్తున్నారు. అయితే ఈసినిమాలో యముడి పాత్రలో అజయ్ ఘోష్‌నటిస్తున్నారు. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో తన డబ్బింగ్ వర్క్ పూర్తిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. యముడు పాత్ర అనగానే తెలుగువారికి కైకాల సత్యనారాయణగారు గుర్తుకొస్తారని, అలాంటి మహానుభావుడు పోషించిన పాత్ర నాకు ఇపుడు దొరకటం నా అదృష్టం అన్నారు.. ఈ పాత్రలో నా నటన మీ అందరినీ కట్టిపడేసేలా ఉంటుందన్నారు. నాకు ఈపాత్ర ఇచ్చిన డైరెక్టర్‌కు థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు రాంబాబు దోమకొండ మాట్లాడుతూ, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు సినిమాను తీసుకొస్తామన్నారు.

# స్మశానంలో టీజర్ లాంచ్‌కి ప్లాన్

అద్భుతమైన అభినయంతో ఆకట్టుకునే అందాల ముద్దుగుమన అంజలి ..టైటిల్ పాత్రలో నటిస్తున్న హారర్ ఎంటర్‌టైనర్ 'గీతాంజలి మళ్లీ వచ్చింది'.. 2014లో తక్కువ బడ్జెట్‌తో రూపొంది బ్లాక్‌బస్టర్ విజయం అందుకున్న గీతాంజలి సినిమాకు ఇది సీక్వెల్.. గీతాంజలి సినిమా



బాక్సాఫీసు వద్ద భారీ విజయం అందుకుంది.. అంతేకాదు ఓ ట్రెండ్‌ను సృష్టించింది.. దీనికి సీక్వెల్‌గా ఇపుడు 'గీతాంజలి మళ్లీ వచ్చింది' రాబోతోంది.. కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎంవివి సినిమాస్ బ్యానర్లపై కోన వెంకట్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం అంజలికి ఎంతో ప్రత్యేకమైందని అంటున్నారు. ఆమె ఈచిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తుండటమే కాదు. ఆమె కెరీర్ మైల్‌స్టోన్ మూవీ 50వ చిత్రంగా అలరించనుంది.. హారర్ కామెడీ జోనర్ చిత్రాల్లో భారీ బడ్జెట్‌తో దీన్ని తెరకెక్కిస్తున్నారు.. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్‌లుక్‌కి మంచి స్పందన వచ్చింది.. దీంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈక్రమంలో మేకర్స్ ఈసినిమాకు సంబంధించిన టీజర్‌ను విడుదల చేయటానికి రెడీ అయ్యారు. ఇప్పటి వరకూ ఎవరూ ఊహించని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేయటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఫిబ్రవరి 24న రాత్రి 7 గంటలకు బేగంపేట స్మశానవాటికలో 'గీతాంజలి మళ్లీ వచ్చింది' టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. హారర్ చిత్రం కావటంతో యూనిట్ టీజర్ లాంచ్‌ను ఇలా ప్లాన్ చేసినట్టు తెలిపారు.. ఇండియన్ సినిమా చరిత్రలోనే ఇలాంటి ఈవెంట్ జరగటం ఇదే తొలిసారి.. గీతాంజలి సినిమా ఎక్కడైతే ముగిసిందో, అక్కడే గీతాంజలి మళ్లీ వచ్చింది..సినిమా స్టార్ట్ కానుంది.. ఈచిత్రానిన పాన్ ఇండియా రేంజ్‌లో తెలుగు, తమిళ, కన్నడ,మలయాళ భాషల్లోకి ఏడాది ప్రథమార్థంలో విడుదల చేయబోతున్నారు. అంజలి,శ్రీనివాస్‌రెడ్డి, సత్యం రాజేష్, షకలక శంకర్, సత్య,సునీల్, రవిశంకర్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. మలయాళ నటుడు రాహుల్ మాధవ్ కీలకపాత్రలో కన్పించనున్నారు. హారర్, కామెడీ జోనర్ చిత్రాల్లో ఈ సీక్వెల్ సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని మేకర్స్ నమ్మకంతో ఉన్నారు.

# స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు పర్ఫెక్ట్ స్కెచ్....

పుష్ప... ఈసినిమా రెండు భాగాల ప్లాన్ ఒక ఎత్తయితే, సినిమాను పాన్‌ఇండియా స్థాయిలో రిలీజ్ చేయటం మరో ఎత్తని చెప్పాలినసందే. ఈ క్రమంలో పుష్ప-1 బాక్సాఫీసును షేక్ చేసిన సంగతి తెలిసిందే.. పుష్పరాజ్ పాత్రకు బాలీవుడ్ ప్రేక్షకులందరూ కనెక్ట్ అయ్యారు. ఇక్కడున్న మాస్ ఆడియెన్స్‌ను మెప్పించారు.. ఇక పుష్ప1 బజ్‌ని కొనసాగించేలా పుష్ప2 రాబోతోంది..



భారీ స్కేల్‌లో వస్తుంది... సినిమా నుంచి ఆ మధ్య వచ్చిన టీజర్ సూపర్ హిట్ అయ్యింది.. ప్రతి అప్‌డేట్‌పై సౌత్ ఆడియెన్స్ మాత్రమే కాదు నార్త్‌వారు కూడ మంచి ఎగ్జయిటెడ్‌గా ఉంటున్నారు. పుష్ప2 ఆశించిన స్థాయిలో ఉంటే మాత్రం నెవర్ బిఫోర్ రికార్డులు సృష్టించటం ఖాయమని అంటున్నారు. సుకుమార్, అల్లు అర్జున్ ఈ కాంబో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేసేందుకు రెడీ అవుతున్నారు. పుష్ప1 మేనియా కొనసాగించేలా పుష్ప2 ని ఆసినిమాను మించి నిలబెట్టాలని యూనిట్ కృషిచేస్తోంది... ఈ చిం స్టారింగ్ నుంచి ఎండింగ్ వరకు ఆడియెన్స్‌ను ఎంగేజ్ చేసే విషయంలో పర్ఫెక్ట్ స్కెచ్ చేశారట..

# తప్పకుండా సూపర్‌హిట్ అవుతుంది

టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్‌హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు, యంగ్ హీరో దీపక్ సరోజ్.. ఇపుడు సిద్ధార్థ్‌రాయ్ మూవీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు.. యశస్వీ ఈచిత్రానికి దర్శకుడు.. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈనెల 23న ఈచిత్రం రాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. యంగ్‌హీరో కిరణ్ అబ్బవరం , బ్లాక్ బస్టర్ దర్శకుడు త్రినాధరావు నక్కి, స్టార్ రైటర్ కోన వెంకట్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, ఈచిత్రం గురించి చాలా మంచి విషయాలు విన్నానని అన్నారు. దర్శకుడు యశస్వీగారు, సినిమా టీం అంతా చాలా కష్టపడి ఈసినిమానుచేశారన్నారు. చాలా ఇంటెన్స్ పాయింట్‌తో సినిమాను

'సిద్ధార్థ్ రాయ్' ప్రీరిలీజ్ వేడుకలో కిరణ్ అబ్బవరం




తీశారన్నారు. చూసినవారు చాలా అద్భుతంగా ఉందనిచెప్పారు. తప్పకుండా ఈచిత్రం పెద్ద హిట్ అవాలనని కోరుకుంటున్నట్టు తెలిపారు.. దీపక్ చాలా ఇంటెన్స్ ఉన్న రోల్‌ను అద్భుతంగా చేశారనానరు. కార్యక్రమంలో రచయిత కోన వెంకట్ మాట్లాడుతూ,కంటెంట్‌కు మించిన స్టార్ లేరన్నారు. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని తెలిపారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి త్రినాధరావు నక్కిన, హీరో దీపక్ సరోజ్,చిత్ర దర్శకుడు వి.యశస్వీ, హీరోయిన్ తన్వి తదితరులు మాట్లాడారు

# 'ప్రేక్షకులకు గొప్ప థ్రిల్ పంచుతుంది'

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్దం భాస్కర్ నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్‌బజ్ క్రియేట్ చేస్తోంది.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్ అలరించింది.. మార్చి 1న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నిర్మాతలు స్నేహాల్,, శశిధర్ మీడియాతో మాట్లాడారు. వారి మాటల్లోనే... 2014లో షీష్ మహల్ అనే ఇండిపెండెంట్ సినిమాచేశాం.. 2020లో నీతో అనే సినిమా చేశాం..2022లో భూతద్దంలో భాస్కర్ నారాయణ కథ విన్నాం.. స్క్రిప్టు బాగుంది.. సినిమాను ఎక్కడా రాజీపడుండా మంచి క్వాలిటీతో నిర్మించాం.. అవుట్‌పుట్



బాగా వచ్చింది.. టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి.. ఇది ఒక డిటెక్టివ్ థ్రిల్లర్. దర్శకుడు ఈ కథనుచాలా కొత్తగా తీశారు. డిటెక్టివ్ కథను పురాణాలతో ముడిపెట్టిన విధానం ప్రేక్షకులకు చాలా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.. ఇందులో ఇన్వెస్టిగేషన్ చాలా ఆసక్తిగా ఉంటుందఇ.. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది.. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది. డిటెక్టివ్ పాత్రలో శివ కందుకూరి అద్భుతంగా నటించారు. ఇందులో ఈ రోల్ రెగ్యులర్‌కు భిన్నంగా ఉంటుంది. ఆయన చాలా సహజంగా ఆపాత్రలో ఒదిగిపోయారు. అలాగే హీరోయిన్ రాశిసింగ్ కూడ చాలా హార్డ్‌వర్క్ చేసింది.. తనకి చాలా మంచి ప్రతిభ ఉంది. మేం అనుకున్నదానికంటే ఎక్కువ బడ్జెట్ అయ్యింది.. సినిమా చాలా గ్రాండ్‌గా వచ్చింది. బిజినెస్ పరంగా హ్యాపీగా ఉన్నాం. పురుషోత్తం రాజ్ మంచి విజన్‌ఉన్న దర్శకుడు. చాలా మంచి కథతో వచ్చారు.. ఇందులో కథే హీరో.. ఇప్పటిదాకా ఇలాంటి కథను చూసి ఉండరు. ప్రతిఇంటి ముందు దిష్టిబొమ్మ ఉంటుంది. దాని వెనుక ఉన్న కథ ఏంటి? దీనికి ఒక ఫాంటసీ ఎలిమెంట్‌ను జోడించి ఈ కథను చాలా అద్భుతంగా తీశారు. కొత్త ప్రాజెక్టు విషయానికొస్తే కొన్ని ప్రాజెక్టులు చర్చల్లో ఉన్నాయి.. ప్రస్తుతం మా దృష్టిఅంతా ఈసినిమా విడుదలపైనే ఉంది.

# బిజెపి అధికారంలో ఉంటే దేశ సమైక్యతకే ప్రమాదం

## ఎన్నికల బాండ్లు ప్రజాస్వామ్యానికి హానికరం

## సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో వెళ్లేందుకు అవకాశాలు: తమ్మినేని వీరభద్రం

**హైదదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** బిజెపి అధికారంలో ఉంటే దేశ సమైక్యతకే ప్రమాదకర మని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు అన్నారు. ఫెడరలిజం లేకుండా దేశం ఐక్యంగా ఉండ బోదని, దేశాన్ని సమైక్యంగా ఉంచాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గద్దెదించాలని ఆయన పిలుపునిచ్చారు.

గురువారం బాగ్‌లింగంపల్లి సుందర య్య విజ్ఞానకేంద్రంలో రెండు రోజుల పాటు సిపిఎం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలు ప్రారంభమయ్యాయి. పార్టీ సీనియర్ నేత సారంపల్లి మల్లారెడ్డి పార్టీ పతా కాన్ని ఆవిష్కరించి, అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించారు. చెరుపల్లి సీతారాములు, జి.నాగయ్య, పి.సుదర్శన్, టి.జ్యోతి, ఎండి.అబ్బాస్ అధ్యక్షవర్గంగా వ్యవ హరించగా జ్యోతి సంతాపతీర్మాణాన్ని ప్రవేశ పెట్టారు. సభలో బి.వి.రాఘవులు మాట్లాడుతూ 370 ఎంపి స్థానాలు సొంతంగా, మిత్రపక్షాలతో కలిసి 400 స్థానాలు గెలుస్తామంటున్నారని, జమ్ముకశ్మీర్‌ను విచ్ఛిన్నంచేసి ప్రత్యేక అధికారాలున్న 370 అధికర ణాన్ని కేంద్రం రద్దు చేసిందని, అందుకే వచ్చే ఎన్నికల్లో 370 సీట్లు లక్ష్యంగా నిర్దేశించు కుంద న్నారు. ఎన్నికల కమిషన్ స్వయంప్రతిపత్తిని నాశనం చేసిందన్నారు. కార్పొరేట్ శక్తులు ప్రజాస్వామ్యాన్ని నిర్ణయించే పరిస్థితి వచ్చిందని, ఎన్నికల బాండ్లు ప్రజాస్వామ్యానికి హానిక రమని రాఘవులు విమర్శించారు. రాష్ట్రంలో 17 ఎంపి సీట్లు గెలుస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని, కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌కు ఓట్లేస్తే మూసీనదిలో వేసినట్లేనని ఆయన అంటున్నారని, కిషన్‌రెడ్డే మూసీ నదిలో పడిపోతావు జాగ్రత్త అని అన్నారు. తెలం గాణకు కేంద్రం చేసిన అన్యా యంపై శ్వేతపత్రం ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. మద్యం కుంభకోణంలో ఎమ్మెల్సీ కవితకు సిబిఐ సమన్లు వచ్చాయని, అవి సమన్లా లేక గాలమా కొద్దిరోజుల్లో స్పష్టమవు తుందని, రాజకీ యాలు ఎలా ఉన్నా ప్రజాప్రయోజనాలను వదిలిపెట్టవద్దని సూచించారు.



గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రెండు రోజుల పాటు సిపిఎం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలను ప్రారంభించి ప్రసంగిస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

**రెండు ఎంపి స్థానాల్లో పోటీ చేస్తాం: తమ్మినేని**

రాష్ట్రంలో రెండు ఎంపి స్థానాల్లో సిపిఎం పార్టీ పోటీ చేయాలని భావిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. అయితే పొత్తు ఉంటుందా, లేదా అన్నది కాంగ్రెస్ తేల్చాలని, ఆ పార్టీతో కలిసి వెళ్లేందుకు అవకాశాలున్నాయన్నారు.

# సన్‌ఫ్లవర్ కొనుగోళ్లు చేపట్టండి

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మద్దతు ధరకు సన్ ఫ్లవర్ (పొద్దుతిరుగుడు పువ్వు) కొనుగోళ్లకు వెంటనే చర్యలు చేపట్టాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధికారులను ఆదేశించారు. ఈ నెల 23వ తేదీ నుండి పొద్దుతిరుగుడు పువ్వు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. పొద్దుతిరుగుడు కోతలు ఆరంభమైన దృష్ట్యా మార్కెట్లో కనీస మద్దతు ధర రావడం లేదన్న విషయం మంత్రి దృష్టికి రావడంతో దీనిపై స్పందించి మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులను అప్రమత్తం చేశారు. సన్‌ఫ్లవర్‌కు కనీస మద్దతు ధర 6,760 రూపాయలు ఉండగా, అంతకంటే తక్కువ ధరకు తొందరపడి విక్రయించవద్దని రైతులకు సూచించారు.

# టిఎస్ జెన్కో ఇన్‌చార్జి జెఎండిగా కృష్ణభాస్కర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ టిఎస్ జెన్కో జాయింట్ మేనేజింగ్ డైరక్టరు (జెఎండి) పదవికి ఇన్ చార్జిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎం వద్ద ప్రత్యేక కార్యదర్శిగా పనిచేస్తున్న డి కృష్ణభాస్కర్‌కు జెన్కో జెండిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఇన్ చార్జి జెఎండిగా జెన్కోలో ఆర్థిక, వ్యాపార విభాగం బాధ్యతలను నిర్వహించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సింహాల పేర్లు మార్చండి

## బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించిన కోల్‌కతా హైకోర్టు

### పేర్లు మార్చాలని నిర్ణయం తీసుకున్నాం: ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** పశ్చిమబెంగాల్‌లోని శిలిగుడి సఫారి పార్కులో సింహాలకు పెట్టిన అక్బర్, సీత పేర్లను మార్చాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని కోల్‌కత్తా హైకోర్టు ఆదేశించింది. జంతువులకు దేవీ, దేవతల పేర్లు ఎలా పెడతారని ప్రశ్నించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. శిలిగుడి పార్కులో ఉన్న సింహాలకు అక్బర్, సీత పేర్లు పెట్టడంతో పాటు వాటిని ఒకే ఎన్‌క్లోజర్లు ఉంచడాన్ని సవాల్ చేస్తూ విశ్వహిందూ పరిషత్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి జస్టిస్ సౌగతా భట్టాచార్య ధర్మాసనం గురువారం విచారించింది. ఈ నెల 16 న ఈ పిటిషన్ దాఖలు చేసింది. ఈ సందర్భంగా సింహాలకు పేర్లను తమ ప్రభుత్వం పెట్టలేదని, త్రిపుర రాష్ట్రంలోనే వాటికి పేర్లు పెట్టారని నివేదించారు. త్రిపురలోని సిపాహిజలా జంతుప్రదర్శన శాల నుంచి రెండు సింహాలను తీసుకువచ్చారని, వాటికి పెట్టిన అక్బర్, సీత పేర్లు మార్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నివేదించారు. ఈ సందర్భంగా జస్టిస్ భట్టాచార్య ప్రభుత్వంపై ప్రశ్నలు సంధించారు.

సీతమ్మను హిందువులు దైవంగా పూజిస్తారని, జంతువులకు హిందూ, ముస్లిం ప్రవక్త, క్రిస్టియన్ దేవుళ్ల పేర్లు, పౌరాణిక, స్వాతంత్ర్య సమరయోధులు, రవీంద్రనాథ్ ఠాగూర్ తదితర నోబెల్ బహుమతి పొందిన వారి పేర్లు పెడతారా ? అని ప్రశ్నించారు. అంతేగాక అక్బర్ అని పేరు పెట్టడాన్ని కూడా సమర్థించే ప్రసక్తిలేదన్నారు. అక్బర్ అన్ని కులాలు, మతాలను సమ దృష్టితో చూశారని, సమర్థవంతమైన మొగల్ చక్రవర్తి అని ఆయన పేరు పెట్టడం కూడా సరికాదన్నారు. మీ ప్రభుత్వాన్ని సెక్యులర్ సర్కార్‌గా చెప్పుకుంటారని, దేవుళ్ల పేర్లుపెట్టి ఎందుకు వివాదం సృష్టిస్తారని న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు అడ్వకేట్ జనరల్ (ఎఎజి) దేబ్‌జ్యోతి భట్టాచార్య వాదనలు వినిపించారు. ఈ సింహాలను త్రిపుర జంతు ప్రదర్శన శాల నుంచి తీసుకువచ్చారని, పేర్లు కూడా అక్కడే పెట్టారని నివేదించారు. సింహాలకు పెట్టిన పేర్లు మార్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రస్తుతం ఆ పనిలోనే ఉన్నామని విన్నవించారు. ఈ సందర్భంగా ఎఎజికి పెంపుడు శునకాలు ఉన్నాయా ? వాటి పేర్లు చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. అందుకు తమ శునకాల పేర్లు టోఫీ,టఫెల్, థియోగా ఎఎజి బదులిచ్చారు. పిటిషన్‌ను ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్ )గా మార్చాలని ధర్మాసనం ఆదేశించింది.

# 15 యేళ్లలో భారీగా ఆస్తులు కూడబెట్టిన ఎంపిలు

## 23 మంది ఎంపిల సగటు వృద్ధి

## 35.18 కోట్ల నుంచి 402 కోట్లు

## నివేదిక విడుదల చేసిన ఎడిఆర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశంలోని 23 మంది ఎంపీల ఆస్తుల విలువలు గడచిన 15 ఏళ్లలో భారీగా పెరిగాయి. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మేనకాగాంధీల ఆస్తులు సగటున వెయ్యిశాతంపైనే వృద్ధిచెందాయని సర్వేలో తేలింది. 2004నుంచి ఆ ఎంపిలు లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఈ ఎంపిల ఆస్తులు సగతున 35.18 కోట్లనుంచి సుమారు 402 కోట్లవరకూ గడచిన 15 ఏళ్లలోపెరిగాయని అంచనావేసారు. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎ డిఆర్ సంస్థ ఈనివేదిక విడుదలచేసింది. కర్ణాటకకు చెందిన బీజెపం ఎంపి రమేష్ జింగజింగానీ ఆస్తులు అత్యధికంగా వృద్ధిని నమోదుచేసాయి. ఆయన ఆస్తుల విలువ సగటున 9098శాతంపెరిగింది. 2004లో 54.8 లక్షలు మాత్రమే ఉన్న ఆయన ఆస్తులు 4019 నాటికి 50.41 కోట్లకు పెరిగాయి.

ఆ రాష్ట్రానికి చెందిన మరో ఐదుగురు ఎంపీలు తమ ఆస్తుల్ని వృద్ధిచేసిన వారిలో ఉన్నారు. జీఎం సిద్దేశ్వర్ ఆస్తులు 5.02 కోట్లనుంచి 38.01 కోట్లకుపెరిగాయి. అంటే ఆస్తులవిలువ సుమారు 656 శాతంపెరిగింది. డీవీ సదానందగౌడ ఆస్తులు 46.39 లక్షలనుంచి 20.93 కోట్లకు చేరాయి. కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి ఆస్తులు 77 లక్షలనుంచి 11కోట్లకు పెరిగాయి. అంటే 1335శాతం వృద్ధిని నమోదుచేసింది. అనంతకుమార్ హెగ్డే ఆస్తులు 12 లక్షలనుంచి 8.4 కోట్లకు చేరాయి. ఆస్తుల విలువ 6928శాతంపెరిగాయి.పీసీ గద్దిగోదార్ ఆస్తులు 53 లక్షలనుంచి 4.39 కోట్లకు చేరాయి. 2004 నుంచి ఎన్నికైన 23 మంది ఎంపిల్లో బిజెపి వాళ్లు 17 మంది ఉన్నారు. కాంగ్రెస్‌లో ముగ్గురు ఒక్కొక్కరుగా శివసేన ,మజ్లిస్, బిజెపి ఎంపిలున్నారు. 2004లో సగటగున 1.52 కోట్లు ఉన్న ఆ ఎంపీల ఆస్తులు 2019 నాటికి 17.51 కోట్లకు చేరుకున్నాయి. సగటున ఈ ఎంపిల్లో 15 కోట్ల ఆస్తులుపెరిగాయి. 1045శాతంగా ఈ అభివృద్ధి ఉన్నట్లు ఎడిఆర్ అంచనావేసింది.

రాహుల్ గాంధీ ఆస్తులు 2004లో 55.38 లక్షలుకాగా 2019 నాటికి ఆయన ఆస్తుల విలువ 15.88 కోట్లకు చేరుకున్నది. అంటే ఆయన ఆస్తులు గత 15 ఏళ్లలో 2769శాతం వృద్ధిసాధించాయి. రాహుల్ తల్లి సోనియాగాంధీ సగటు ఆస్తుల విలువ 1280శాతంపెరిగింది. ఆమె ఆస్తుల విలువ 85.68 లక్షలనుంచి 11.82 కోట్లకు చేరింది. అధిర్‌రంజన్‌చౌదరి ఆస్తుల విలువ 1.983 కోట్లనుంచి 10.13కోట్లకు చేరింది.

# రైతులకు 28న పిఎం కిసాన్ సాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద 16వ విడత నిధులను విడుదల చేసేందుకు ఏర్పాటునపూర్తి చేసింది. ఈ నిధులను ఈ నెల 28వ తేదీన మహారాష్ట్రలోని యావత్మాల్ జిల్లా నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయంలో గురువారం తన అధికారిక ట్విట్టర్ (ఎక్స్)లో పోస్ట్ చేసింది. చివరిగా 15వ విడత కింద పిఎం కిసాన్ సమ్మాన్ నిధులను గత ఏడాది నవంబరులో ప్రధానమంత్రి విడుదల చేశారు. దేశంలోని 8 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 18 వేల కోట్ల రూపాయను జమ చేశారు. కాగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ప్రతీ అర్హులైన రైతుకు ఏడాదికి 6 వేల రూపాయలను మూడు విడతల్లో 2 వేల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం జమ చేస్తోంది. ఇప్పుడు 16వ విడతగా ఈకేవైసీ పూర్తి చేసిన రైతులకు మాత్రమే నిధులను విడుదల చేయనున్నారు.

# జీతాల కోసం అంగన్వాడీల ఎదురుచూపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణలో చిన్న పిల్లలు, బాలింతలు, తల్లులకు పౌషికాహార లోపం నివారించడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడీలు వేతనాల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. గత రెండు నెలలుగా వీరికి వేతనాలు విడుదల కాలేదు. దీంతో కుటుంబాలను నెట్టుకొచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహి ళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నిర్వహణలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 35 వేల అంగన్వాడీ కేంద్రాల్లో సుమారు 65 వేల మంది టీచర్లు, ఆయాలు పనిచేస్తున్నారు. టీచర్లకు నెలకు 13,650 రూపాయలు, హెల్పర్లకు 7,800 రూపాయల చొప్పున వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది.

అయితే వీరంతా గత రెండు నెలలుగా జీతాలు రాక దయనీయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. జీతాలు లేక తమ కుటుంబాల పరిస్థితి కడు దయనీయంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. అప్పులు చేసి కుటుంబాలను అర్ధాకలితో నెట్టుకొస్తున్నట్లు వాపోతున్నారు.

# రాష్ట్రంలో ఉచిత విద్యుత్ కోసం కర్ణాటకలో అధ్యయనం

## తరలివెళ్లిన టిఎస్ డిస్కంల అధికారులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయడం కోసం కర్నాటకలో అధ్యయనం చేయాలని విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందిన అధికారులు కర్నాటక రాష్ట్రానికి తరలివెళ్లారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తోంది.

అయితే అక్కడ ఏ ప్రాదిపదికన అమలు చేస్తోందనే అంశాలతోపాటు, విద్యుత్ వినియోగం, తద్వారా గ్రిడ్‌పై పడే భారం, దాన్ని అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యలు గూర్చి తెలంగాణ అధికారులు అధ్యయనం చేయనున్నారు. కర్నాటకలో గత అగస్టు నెలలో ఉచిత విద్యుత్ సరఫరా ప్రారంభమైన సమయంలో వర్షా భావ పరిస్థితుల నేపథ్యంలో 43 శాతం వినియోగం పెరిగింది. ఆ రాష్ట్రంలోని మూడు డిస్కంల పరిధిలో 2.50 కోట్లకు పైగా గృహ వినియోగదారుల్లో 85.36 శాతం మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను పొందుతున్నారు. బెంగుళూరు డిస్కంల పరిధిలో 75.75 శాతం, చాముండేశ్వరీ డిస్కంల పరిధిలో 92.04 శాతం, హుబ్లీ డిస్కంల పరిధిలో 94.57 శాతం మంది ఉచిత విద్యుత్ పథకం కింద లబ్ధిపొందుతున్నారు. నెలకు వాడిన కరెంటు సగటు యూనిట్లపై 10 శాతం అదనంగా 200 యూనిట్లకు లోబడి విద్యుత్‌ను ఉచితంగా అందిస్తోంది. దీంతో అక్కడ అమలు జరుగుతున్న తీరు తెన్నులు, ఎదురయ్యే సమస్యలు, విద్యుత్ వినియోగంలో పెరుగుదల, గ్రిడ్‌పై పడే వత్తిడి తదితర అంశాలను పరిశీలించనున్నారు.

# ఎస్‌బిఐ ఎన్నారైల కోసం హెల్ప్‌లైన్

## ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండి అమిత్‌జింగ్రాన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఖాతాదారుల సేవలను పునర్నిర్వచిస్తోన్న ఎస్‌బిఐ తన అనుబంధ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రపంచ వ్యాప్తంగా బీమా ఉత్పత్తులు, సేవలను అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా నాన్ రెసిడెన్షియల్ ఇండియన్స్ (ఐఎన్నారై) కోసం 24 గంటల పాటు ఇన్ బౌండ్ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. ఈ మేరకు గురువారం ఎల్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండి, సీఈఓ అమిత్ జింగ్రాన్ ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించారు. దేశంలోనే అత్యంత విశ్వసనీయ జీవిత బీమా సంస్థ అయిన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ దేశం వెలుపల ఎక్కడైనా నివసించే ఖాతాదారులు అంకితమైన హైల్ప్‌లైన్ నంబరు 02269289090ను డయల్ చేయడం ద్వారా ఈ ప్రీమియం సేను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఎన్‌ఆర్‌ఐల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన ఇన్ బౌండ్ హెల్ప్‌లైన్ కంపెనీ అందించే జీవిత బీమా ఉత్పత్తులు, సేవలప సహాయంతో పాటు, మార్గదర్శకాలను అందించే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దీని ఉత్పత్తులు, సేవలను ఇంగ్లీష్, హిందీలో అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు.

ప్రీమియం చెల్లింపు సహాయం, క్లైముల పరిష్కారం, ఉత్పత్తి సమాచారంతో సహా అనేక రకాల సేవలను అందిస్తుందని వెల్లడించారు. భౌగోళిక సరిహద్దులతో సంబంధం లేకుండా తమ ఖాతాదారులతో కనెక్ట్ అవ్వడానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని పేర్కొన్నారు.


గురువారం సచివాలయంలో ఎస్‌ఎల్‌బిసి సొరంగ మార్గం డిండి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

# ఎస్‌ఎల్‌బిసి ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత

## డిండి, పెండ్లిపాకల జలాశయాల పర్యావరణ అనుమతులకు కృషి

## రెండేళ్లలో డిండి ఎస్‌ఎల్‌బిసి పనులు పూర్తిచేయాలి

## సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఎస్‌ఎల్‌బిసి డిండి ప్రాజెక్టులను అత్యంత ప్రాధ్యానతగా తీసుకొని రెండేళ్ళలో పూర్తిచేయాలని సాగునీటి పారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం సచివాలయంలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఎస్‌ఎల్‌బిసి సొరంగ మార్గం డిండి ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఆర్‌అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, బాలునాయక్, జైవీర్‌రెడ్డి బి.లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, నీటిపారుదలశాఖ మంత్రి ఇఎన్‌సిలు ఇంజనీర్ అధికారులు కాంట్రాక్టర్లు పాల్గొన్న సమావేశంలో ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో సమీక్షను జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వకాలంలో తెలంగాణ అరువై ఏళ్ళ వెనక్కి వెళ్ళిపోయిందిన ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో పూర్తిగా జాప్యం జరిగిందని ఆవేదనచెందారు. 44 కిలోమిటర్ల సొరంగ మార్గం పనులలో9కిమి సొరంగం పనులు మిగిలి ఉన్నాయని వాటిని త్వరగా పూర్తిచేయాలని కోరారు. సొరంగం రెండువైపులా పనులు చేపట్టి సాధ్యమైనంత తొందరలో వాటిని పూర్తిచేయాలని ఆయన కోరారు. దీనివల్ల మూడలక్షల ఎకరాలకు గ్రావిటితో సాగునీరు అందుతుందని ఆయన వివరించారు. టైంబౌండ్, టార్గెట్ పెట్టుకొని పనులు చేయాలని సాంకేతకి ఇతర సమస్యలు తీర్చేందుకు రాహుల్‌బొజ్జ ఒక కమిటీ వేయాలని ఆయన కోరారు. డిండిపెండ్లిపాకల జలాశయాలు వెంటనే పూర్తిచేయాలని ఆయనసూచించారు. 90కోట్ల రూపాయలు వెచ్చించి భూసేకరణ అవసరం ఆయన అన్నారు. పర్యావరణ,అటవి అనుమతి తెచ్చేందుకు పనులువేగిరతంచేసేందుకు అవసరమైతే ఢిల్లీలో మన అధికారులతో సంబంధాలు పెట్టుకొని సమన్వయంతో పనిచేయాలని సూచించారు.దక్షిణ తెలంగాణకు సాగునీరు ఇచ్చేందుకు వారానికి ఒక సమీక్ష చేయాలని కోరారు.కేంద్రం నుంచిరావాల్సిన అనుమతులు వెంటనే తెచ్చుకోవాలని కోరారు. ప్రతి పైసాకు రిటర్న్‌రావాలని ఆయన తెలిపారు.

# లోక్‌సభ ఎన్నికల్లో ఒక స్థానంలో పోటీ చేస్తాం



గురువారం ముగ్దూమ్ భవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జాతీయ కార్యదర్శి కె నారాయణ

## కాంగ్రెస్ హైకమాండ్ పొత్తులపై త్వరగా తేల్చాలి

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

## ఇచ్చిపుచ్చుకునే ధోరణి మంచిది: కూనంనేని

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఒకస్థానానికి పోటీ చేయాలని భావిస్తున్నట్టు సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. ఇందుకు సంబంధించి కాంగ్రెస్ జాతీయ నాయకత్వంతో చర్చలు జరిపామని.. త్వరలోనే ఫైనల్ చేస్తారని తెలిపారు. కాంగ్రెస్, సీపీఐ మధ్య ఇచ్చిపుచ్చుకునే ధోరణే మంచిదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్దూమ్ భవన్‌లో జరిగింది. సమావేశం అనంతరం జాతీయ కార్యదర్శి అజీజ్ పాష, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మతో కలిసి నారాయణ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల తరహాలోనే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా రాష్ట్రంలో కాంగ్రెస్, సీపీఐ కలిసి ముందుకెళ్తే మంచి ఫలితాలు వస్తాయని నారాయణ తెలిపారు. తెలంగాణలో తాము గుర్తించిన 5 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఒక సీటులో పోటీ చేసేలా కాంగ్రెస్, సీపీఐ మధ్య సీట్ల సర్దుబాటు కుదిరితే మరింత మంచి ఫలితాలు వస్తాయన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశంలో లోక్‌సభ ఎన్నికలు సీపీఐ పాత్ర, పార్టీ నిర్మాణం, సభ్యత్వ నమోదుతోపాటు తాజా పరిణామాలు, ప్రజా సమస్యలపై చర్చించామన్నారు. తెలంగాణ తరహాలోనే దేశవ్యాప్తంగా తమతోపాటు అందరినీ కలుపుకుంటే మంచి ఫలితాలు వస్తాయని నారాయణ అన్నారు. దేశ వ్యాప్తంగా 30 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసేందుకు తాము కార్యాచరణను సిద్ధం చేసుకున్నామని నారాయణ తెలిపారు. రాష్ట్రంలో సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో చర్చించామని రాష్ట్ర పార్టీతో చర్చించాలని సూచించగా.. ఇప్పటికే మాట్లాడామని త్వరగా ఫైనల్ చేయాలని సూచించినట్టు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వరంగల్, ఖమ్మం, నల్గొం డ, భువనగిరి, పెద్దపల్లి నియోజకవర్గాల్లో ఒక సీటులో ఒక సీటులో సీట్ల సర్దుబాటు కుదిరితే బాగుంటుందన్నారు. ప్రాజెక్టుల్లో అవినీతికి కారణ మైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధరణిపై కూడా శ్వేతపత్రం విడుదల చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమానికి మద్ధతుగా వారి డిమాండ్లను అమలుచేయాలని కోరుతూ 26న అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించనున్నట్టు కూనంనేని సాంబశివరావు తెలిపారు.

# ఐపిఎల్ 2024 షెడ్యూలు వచ్చేసిందోచ్!

## మార్చి 22నుంచి ఏప్రిల్ 7 వరకూ తొలి షెడ్యూలు

### సిఎస్కే వర్సెస్ ఆర్సీబీ తొలి మ్యాచ్ చెన్నైలో...



**న్యూఢిల్లీ:** వేసవిలో క్రికెట్ సందడి ఊపందుకుంటోంది. ఐపిఎల్ 2024 షెడ్యూలు విడుదలయింది. వచ్చేనెల 22నుంచి ఐపిఎల్ టోర్నీ షురూ అవుతోంది. చెన్నై వేదికగా తొలిమ్యాచ్ జరుగుతుంది. ప్రారంభ మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరులు తలపడతాయి. ఈసారి లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఐపిఎల్ టోర్నీని రెండుదశల్లో నిర్వహిస్తారు. ఈక్రమంలోనే తొలి 15 రోజుల షెడ్యూలును గురువారం విడుదలచేసారు. వచ్చేనెల 22నుంచి ఏప్రిల్ ఏడవ తేదీవరకూ 21 మ్యాచ్‌లు జరగనున్నాయి. వారాంతాల్లో ఒకేరోజు రెండేసి మ్యాచ్‌లునిర్వహిస్తామని ఐపిఎల్‌ఛైర్మన్ అరుణ్‌ధుమాల్ తెలిపారు. ఢిల్లీ వేదికగాజరిగే మ్యాచ్‌లను వైజాగ్‌లో నిర్వహిస్తారు. తొలిదశలో వైజాగ్‌లో రెండు మ్యాచ్‌లు మార్చి 31, ఏప్రిల్ 3తేదీల్లో జరుగుతాయి. ఢిల్లీలో రైతుల ఆందోళన, సార్వత్రిక ఎన్నికల రద్దీకారణంగా మ్యాచ్‌లు వైజాగ్‌లోనే నిర్వహిస్తారు. వైజాగ్‌లో ఐపిఎల్ 2012నుంచి ఇప్పటివరకూ 13 ఐపిఎల్ మ్యాచ్‌లు జరిగాయి.

| తేదీలు | జట్లపేర్లు | వేదిక |
|---|---|---|
| మార్చి 22 | చెన్నై సూపర్‌కింగ్స్ వర్సెస్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు | చెన్నై |
| మార్చి 23 | పంజాబ్‌కింగ్స్ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్ | మొహాలి |
| మార్చి 23 | కోల్‌కత్తా నైట్‌రైడర్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ | కోల్‌కత్తా |
| మార్చి 24 | రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ లక్నో సూపర్‌జెయింట్స్ | జైపూర్ |
| మార్చి 24 | గుజరాత్ టైటాన్స్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ | అహ్మదాబాద్ |
| మార్చి 25 | రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ పంజాబ్‌కింగ్స్ | బెంగళూరు |
| మార్చి 26 | చెన్నై సూపర్‌కింగ్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ | చెన్నై |
| మార్చి 27 | సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ | హైదరాబాద్ |
| మార్చి 28 | రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ ఢిల్లీకేపిటల్స్ | జైపూర్ |
| మార్చి 30 | లక్నో సూపర్‌జెయింట్స్ వర్సెస్ పంజాబ్‌కింగ్స్ | లక్నో |
| మార్చి 31 | గుజరాత్ టైటాన్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ | అహ్మదాబాద్ |
| మార్చి 31 | ఢిల్లీకేపిటల్స్ వర్సెస్ చెన్నై సూపర్‌కింగ్స్ | వైజాగ్ |
| ఏప్రిల్ 01 | ముంబయి ఇండియన్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ | ముంబయి |
| ఏప్రిల్ 02 | రాయల్ ఛాలెంజర్స్ వర్సెస్ లక్నో సూపర్‌జెయింట్స్ | బెంగళూరు |
| ఏప్రిల్ 03 | ఢిల్లీకేపిటల్స్ వర్సెస్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ | వైజాగ్ |
| ఏప్రిల్ 04 | గుజరాత్ టైటాన్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ | అహ్మదాబాద్ |
| ఏప్రిల్ 05 | హైదరాబాద్ వర్సెస్ చెన్నై సూపర్‌కింగ్స్ | హైదరాబాద్ |
| ఏప్రిల్ 06 | రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు | జైపూర్ |
| ఏప్రిల్ 07 | ముంబయి ఇండియన్స్ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్ | ముంబయి |
| ఏప్రిల్ 07 | లక్నో సూపర్‌జెయింట్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ | లక్నో |



## రాంచీ టెస్టు ఇంగ్లండ్‌కు
# చావోరేవో
## నేటి నాల్గో మ్యాచ్‌లోనూ విజయంపై కన్నేసిన భారత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఇంగ్లండ్ క్రికెట్ టీమ్ చావోరేవో కింద మ్యాచ్‌ను ఎదుర్కోబోతోంది. భారత్ పర్యటనల్లో వరుసగా రెండు ఓటములతో షాక్ తినన ఇంగ్లండ్‌కు శుక్రవారం రాంచీలో జరిగే టెస్టు కీలకంగా మారింది. నాలుగో టెస్టులో గెలుపొంది సిరీస్‌ను సమం చేయాలని స్టోక్స్ సేన భావిస్తోంది. అందుకుని నాలుగో టెస్టుకు ఇద్దరును తప్పించి వారి స్థానంలో బలమైన మరో ఇరువురు ఆటగాళ్లను రప్పించి జట్టును మరింత పటిష్టం చేసింది. ఇందుకు మార్క్‌వుడ్, రెహాన్ అహ్మద్‌లను తప్పించి, ఫామ్‌లో ఉన్న పేసర్ ఓలీరాబిన్సన్, యువ స్పిన్నర్ షోయబ్ బషీర్‌లను తుది జట్టుకి తీసుకుంది. తదుపరి తమ జట్టులోని ఆటగాళ్ల పేర్లను ప్రకటించింది. ఇంగ్లండ్ జట్టులో జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీపోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), టామ్ హార్ట్లే, ఓలీ రాబిన్సన్, జేమ్స్ అండర్సన్, షోయబ్ బషీర్‌లు ఉన్నారు. కాగా ఐదు టెస్టుల సిరీస్‌ను విజయంతో ఆరంభించిన ఇంగ్లండ్ అనూహ్యంగా వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడింది. టాపార్డర్, మిడిలార్డర్ వైఫల్యంతో విశాఖపట్నం, రాజ్‌కోట్ టెస్టుల్లో దారుణ ఓటమిని ఇంగ్లండ్ జట్టు చవి చూసింది.

సిరీస్‌లో కీలకమైన రాంచీ టెస్టులో గెలుపే ల్యంగా స్టోక్స్ సేన సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ స్టోక్స్ బౌలింగ్ చేసే చాన్స్ లేకపోలేదు. నిరుడు మోకాలి సర్జరీ తర్వాత బ్యాటింగ్‌కే పరిమితమైన అతడు ఈ సిరీస్‌లో తొలిసారి బౌలింగ్ చేయనున్నాడు. మరోవైపు విశాఖపట్నం, రాజ్‌కోట్ టెస్టు విజయాలతో జోరుమీదున్న టీమిండియా నాలుగో టెస్టులోనూ విజయంపై కన్నేసింది. రాంచీ వేదికగా జరిగే నాలుగో మ్యాచ్‌లోనే సిరీస్ పట్టేయాలనే లక్ష్యంతో వ్యూహాలు పన్నుతోంది.

అందులో భాగంగానే స్పిన్ పిచ్ సిద్ధం చేసింది. అయితే భారత బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్ పిచ్ ఎలా రియాక్ట్ అవుతుందో చెప్పలేనని అన్నాడు. పిచ్ పగుళ్లు ఉనన మాట వాస్తవమేనని, కానీ రాంచీ పిచ్ ఎప్పుడు టర్న్ అవుతుంది, ఎంత మేరకు స్పిన్నర్లకు అనుకూలిస్తుంది అనేది మాత్రం చెప్పలేనని రాథోర్ పేర్కొన్నారు.

## తొలిమ్యాచ్‌లోనే తలపడుతున్న మాజీ కెప్టెన్లు!



**ముంబయి:** ఐపిఎల్ 17వ సీజన్‌లో భాగంగా బిసిసిఐ ప్రకటించిన 21 మ్యాచ్‌ల షెడ్యూలులో తొలిమ్యాచ్‌లోనే ఇరువురు టీమిండియా మాజీ కెప్టెన్లు తలపడుతున్నారు. తొలిమ్యాచ్‌ను చెన్నై వేదికగా సీఎస్కే ఆర్సీబీలు ఆడుతున్నాయి. ఇప్పటికే ఈ మ్యాచ్‌ను ఇరుజట్ల అభిమానులు ధోనీ వర్సెస్ కోహ్లీ అంటూ మీడియా హంట్ కొనసాగిస్తున్నారు. ఐపిఎల్ విన్నర్ వర్సెస్ రన్నరప్ విధానానికి బిసిసిఐ స్వస్తిచెప్పింది. ఐపిఎల్2022 వరకూ గతసీజన్ ఫైనలిస్టులమధ్య కొత్తసీజన్ ఓపెనింగ్ మ్యాచ్ ఉండేది. 2021లో ఫైనలిస్టులు చెన్నై, కోల్‌కత్తాలమధ్యనే 2022 ఓపెనింగ్ మ్యాచ్ జరిగింది. 2022లో గుజరాత్ టైటాన్స్ వర్సెస్ రాజస్తాన్ రాయల్స్ ఫైనల్స్‌కు చేరాయి. కానీ గత ఏడాది ఆరంభమ్యాచ్‌చెన్నై గుజరాత్ జట్లమధ్య జరిగింది. మరో నెలరోజుల్లోజరిగే 17వ సీజన్‌లోకూడా తొలిమ్యాచ్‌లో చెన్నై, ఆర్సీబీతో తలపడుతోంది. దీనితో విన్నర్ రన్నరప్‌లమధ్య తొలిమ్యాచ్ సాంప్రదాయానికి బిసిసిఐ గుడ్‌బై చెప్పింది. జట్టు మాజీ సారథి, చెన్నై జట్టుకు ఐదు టైటిల్స్ అందించిన దిగ్గజం మహేంద్రసింగ్‌ధోనీకి చివరిసీజన్‌గా భావిస్తున్న ఐపిఎల్ 17లో ఆతడు మార్చి 22న చేపాక్ స్టేడియం వేదికగా ఆర్సీబీతో మ్యాచ్‌లోకి దిగుతున్నాడు. మరోవైపు భారత్‌లో ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌నుంచి తప్పుకున్న కోహ్లీకూడా స్వల్ప విరామం తర్వాతనేరుగా ఐపిఎల్‌బరిలోకి దిగుతున్నాడు. ఇద్దరికీ సోషల్‌మీడియాలో భారీ ఫాలోయింగ్‌ఉంది. ఈ రెండుజట్లమధ్య ఇప్పటివరకూ 30మ్యాచ్‌లు జరిగితే చెన్నై జట్టు 20 మ్యాచ్‌లు, బెంగళూరు పది మాత్రమే నెగ్గింది.



### భారత్ క్రికెట్ బోర్డుకు తప్పుడు సమాచారం
## అయ్యర్ కుట్రలు బయటపెట్టిన ఎన్‌సిఎ నివేదిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఆడితే దేశానికి లేదంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు అనే విధంగా భారత్ జట్టులోని కీలక ఆటగాళ్లు అందరూ వ్యవహరిస్తున్నారు. ఒక వేళ జట్టులో స్థానం కోల్పోతే ఇంటికెళ్లి విశ్రాంతి తీసుకుంటాం తప్ప దేశవాళీ క్రికెట్ ఆడేది లేదంటూ మొండికేస్తున్నారు. ఈ విషయంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) హెచ్చరించినా వాటిని వారు పెడచెవిని పెడుతున్నారు. దీనిపై వత్తిడి తెస్తే దాని నుండి తప్పించుకునేందుకు తప్పుడు మార్గాలు అనుసరిస్తున్నారు. ఈ విధంగానే అలాంటి పని చేసి భారత యువ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అడ్డగా బుక్కయ్యాడు.


ఇంగ్లడ్‌తో చివరి మూడు టెస్టులకు ప్రకటించిన భారత్ జట్టులో శ్రేయస్ అయ్యార్‌కు చోటు దక్క లేదు. గాయం కారణంగా అతనికి విశ్రాంతినిచ్చారని తొలుత వార్తలు వచ్చినప్పటికీ అది ప్రధాన కారణం కాదని తరువాత తెలిసింది. పరుగులు సాధించడంలో విఫలమవ్వడంతోనే సెలక్టర్లు అతనిపై వేటు వేశారు. అయితే వెన్ను నొప్పి అంటూ జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ)కి వెళ్లిన అయ్యర్ దాన్ని సాకుగా చుపుతూ రంజీ ట్రోఫీ నుండి వైదొలిగాడు. శుక్రవారం నుండి ముంబై-బరోడా జట్ల మధ్య రంజీ ట్రోఫీ కార్వర్టల్ ఫైనల్స్ జరగనుండగా, అయ్యర్ అందుబాటులో ఉండట్లేదని ముంబై అసోసియేషన్ ప్రకటించింది. ఇక్కడే అయ్యర్ పన్నిన కుట్ర బట్టబయలైంది. ఎన్సీఏ అధికారులు బిసిసిఐకి ఇచ్చిన తాజా నివేదిక అయ్యర్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఉంది. ప్రస్తుతానికి అయ్యర్‌కు గాయమేదీ లేదని, పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని ఎన్సీఏ అధికారులు బిసిసిఐకు నివేదికను ఇచ్చారు. దీంతో అయ్యర్ మొండి వైఖరిపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇక యువ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ కూడా ఇదే దారి అనుసరిస్తున్నాడు. దేశ వాళీ క్రికెట్ ఆడితేనే మానసిక అలసటతో దూరమైన ఇషాన్ కిషన్ తిరిగి భారత్ జట్టులోకి వస్తాడని హెచ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ చెప్పినప్పటికీ అతను బరిలోకి దిగ లేదు. దీనిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా తయరయింది.

## తొలిదశలో 4 మ్యాచ్‌లు ఆడుతున్న ఆరెంజ్ ఆర్మీ

**హైదరాబాద్:** ఐపిఎల్ 17వ సీజన్‌లో మాజీ ఛాంపియన్‌సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తొలిమ్యాచ్‌ను మార్చి 23న ఆడుతుంది.కోల్‌కత్తాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. తొలిమ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ కోల్‌కత్తానైట్‌రైడర్స్‌తో తలపడనుంది. భాగ్యనగరంలోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఎస్సారెహెచ్ మొదటి షెడ్యూలులో రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. మార్చి 27న ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ జట్టు ఐదుసార్లు ఛాంపియన్‌ముంబయి ఇండియన్స్‌ను ఢీకొంటుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 15 రోజుల షెడ్యూలునుప్రకటించిన బిసిసిఐ తొలి దశలో 21 మ్యాచ్‌లు నిర్వహిస్తోంది. వీటిలోనే హైదరాబాద్ జట్టు నాలుగు మ్యాచ్‌లు ఆడాలి. మార్చి 23న కెకెఆర్‌తో తొలిమ్యాచ్ ఆడే సన్‌రైజర్స్ ఆ తర్వాత ముంబయి ఇండియన్స్‌తో మార్చి 27వ తేదీ, అదేనెల 31వ తేదీ గుజరాత్ జెయింట్స్‌తోను ఆహ్మదాబాద్‌లో ఆడుతుంది. సన్‌రైజర్స్ జట్టులో అబ్దుల్ సమద్, అభిషేక్‌శర్మ, ఎయిరడెన్ మార్క్‌రమ్, మార్కో జాన్సెన్; రాహుల్‌త్రిపాఠి, వాషింగ్టన్‌సుందర్, గ్లెన్‌ఫిలిప్స్, సన్వీర్‌సింగ్; హెన్రిచ్ క్లాసెన్, భువనేశ్వర్‌కుమార్, మయాంక్ అగర్వాల్, టి నటరాజన్, అన్మోల్‌ప్రీత్‌సింగ్, మయాంక్ మార్కండే, ఉపేంద్రసింగ్ యాదవ్; ఉమ్రాన్ మాలిక్, నితీష్‌కుమార్‌రెడ్డి, ఫజల్‌హక్ ఫరూఖీ, షాబాజ్ అహ్మద్, ట్రావిస్ హెడ్, వనిందు హసరంగ, పాట్‌కమిన్స్, జయదేవ్ ఉనద్కత్, ఆకాశ్‌సింగ్, జతవేద్ సుబ్రహ్మణ్యన్‌లు జట్టులో ఉంటారు.

## 'ఎక్స్' ఖాతాల నిలిపివేతకు కేంద్రం ఆదేశం!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** భారత ప్రభుత్వం కొన్ని నిర్దిష్ట ఖాతాలు, పోస్టులపై చర్యలు తీసుకోవాల్సిందిగా తమకు ఆదేశాలు జారీ చేసిందని ప్రముఖ సామాజిక మాధ్యమ సంస్థ ఎక్స్ బుధవారం వెల్లడించింది. అందుకనుగుణంగా వాటిని నిలిపివేశామని తెలిపింది. అయితే ఇలాంటి చర్యలతో తాము విభేదిస్తున్నామని ప్రభుత్వ ఆదేశాలను సవాలు చేస్తూ రిట్ అప్పీలు దాఖలు చేసినట్లు ఎక్స్ వెల్లడించింది. ప్రస్తుతం అది పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపింది. అలాగే తమ చర్యల కారణంగా ప్రభావితమైన యూజర్లకు నోటీసులు కూడా అందించామని చెప్పింది. చట్టపరమైన పరిమితుల కారణంగా, ప్రభుత్వ ఆదేశాలను బహిర్గతం చేయలేకపోతున్నామని తెలిపింది. కానీ పారదర్శకత కోసం వాటిని అందరి ముందు ఉంచడం చాలా అవసరమని వ్యాఖ్యానించింది. లేదంటే జవాబుదారీతనం లోపిస్తుందని, ఏకపక్ష నిర్ణయాలకు దారితీస్తుందని భావిస్తున్నట్లు పేర్కొంది. తమ వేదికపై ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా స్వేచ్ఛ ఉండాలని కోరుకుంటున్నామని తెలిపింది. తమ విధానాలకు అనుగుణంగా భారత



ది. ఢిల్లీ సరిహద్దుల్లో కొనసాగుతున్న రైతుల ఆందోళనలకు సంబంధించిన దాదాపు 177 ఖాతాలను బ్లాక్ చేయాలని కేంద్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ ఎక్స్‌ను ఆదేశించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు తెలిపాయి. అన్నదాతల ఆందోళనతో పంజాబ్-హర్యానా సరిహద్దులోని ఖనౌరీ బుధవారం యుద్ధ భూమిని తలపించిన విషయం విదితమే. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడం, అన్నదాతలు రాళ్లు రువ్వడం లాంటి ఘటనలతో ఒక్కసారిగా హింస చెలరేగింది. ఈ తరుణంలో ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందినట్లు ఎక్స్ ప్రకటించడం విశేషం.

## బైజూస్ రవీంద్రన్‌పై ఇడి లుక్ అవుట్ నోటీస్..

**ముంబై, ఫిబ్రవరి 22:** కొన్ని నెలల కిందట ప్రపంచంలోనే అతిపెద్ద ఆన్‌లైన్ విద్యకు వేదికగా నిలిచిన బైజూస్ సంస్థ భవిష్యత్తు అంధకారంలోకి జారుకుంటోంది. దేశీయ స్టార్టప్ కంపెనీ ఆర్థిక పరిస్థితిపై అంతర్జాతీయంగానూ నీలినీడలు అలుముకుంటున్నాయి. శుక్రవారం హై-వోల్టేజ్ ఇన్వెస్టర్ల సమావేశానికి ముందు బైజూ రవీంద్రన్ కళ్ల 'లుక్ అవుట్ నోటీసు', ఎడ్టెక్ కంపెనీ వ్యవస్థాపకుడికి దేశంలో జరిమానా విధించకుండా చూసేందుకు బైజూ రవీంద్రన్‌పై లుక్ అవుట్ సర్క్యులర్ జారీచేయాలిన ఈడీ పట్టుబట్టింది. బైజూస్ దేశం నుంచి విదేశీ నిధులను తరలించిందని, వాటిని విదేశాల్లో పెట్టుబడులకు పంపినట్లు పేర్కొంది. ఇది ఫెమా-1999 నిబంధనలను ఉల్లంఘనగా పేర్కొంది. భారత ప్రభుత్వానికి ఆదాయాన్ని కోల్పోయేలా చేసిందని ఈడీ ఆరోపించింది. కంపెనీపై ఏప్రిల్ 2023 దాడి తర్వాత 2011-2023 వరకు కంపెనీ సుమారు రూ.28వేల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పొందినట్లు బైజూస్‌పై ఫెమా సెర్చ్ వెల్లడి చేసినట్లు ఈడీ ప్రకటించింది. ఈ క్రమంలో




కంపెనీ వివిధ దేశాలకు దాదాపు రూ.9,754 కోట్లను తరలించినట్లు కనుగొంది. బైజూ రవీంద్రన్‌కు ఇప్పటికే లుక్ అవుట్ నోటీసు జారీచేయబడింది. బైజూకి చెందిన కొందరు పెట్టుబడిదారులు అతనిని తొలగించాలని డిమాండ్‌చేశారు. దీంతో ఈ శుక్రవారం రవీంద్రన్ హై-వోల్టేజ్ ఇజిఎంని ఎదుర్కోవలసి వచ్చింది. రవీంద్రన్ గత మూడేళ్లుగా ఢిల్లీ- దుబాయ్ మధ్య ఎక్కువగా ప్రయాణిస్తున్నట్లు వెల్లడైంది. బైజూ మాతృ సంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలుచేసిన పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు స్పందించింది. ఎంపిక చేసిన పెట్టుబడిదారులు ఫిబ్రవరి 23న సమావేశమైన ఇజిఎంలో ఆమోదించాలని ప్రతిపాదించిన ఏదైనా తీర్మానం ఈ పిటిషన్‌పై తుది విచారణ, పరిష్కారమయ్యే వరకు చెల్లదని ఉత్తర్వులో పేర్కొంది. అయితే షెడ్యూల్ ప్రకారం ఇజిఎంను కొనసాగించేందుకు కోర్టు అనుమతించింది. ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ యాక్ట్-1996లోని సెక్షన్ 9 కింద బైజూ పిటిషన్ దాఖలు చేశారు. చట్టపరంగా బైజూ విషయంలో జరిగిన తప్పులను వారు ఎత్తిచూపారు. ప్రస్తుతం స్టార్టప్ కంపెనీ విదేశీ మారకద్రవ్య ఉల్లంఘన ఆరోపణలను కూడా ఎదుర్కొంటోంది.

## టెల్కోల్లో నంబర్‌వన్ జియో ఆ తర్వాతే ఎయిర్‌టెల్!

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశంలోని అన్ని టెల్కోల కంటే రిలయన్స్ జియో ఇన్ఫోకామ్, భారతీ ఎయిర్‌టెల్‌లు మాత్రమే ఎక్కువ చందాదారులను రాబట్టుకోగలిగాయి. ముఖేష్ అంబానీ ఆధ్వర్యంలోని జియో 39.94 లక్షల నికర చందాదారులున్నారు. నవంబరులో 34.47 లక్షల మందిని చేర్చుకున్నట్లు ట్రాయ్ ప్రకటించింది. డిసెంబరు నెల గణాంకాలను పరిశీలనచేస్తే తర్వాతస్థాయిలో భారతీ ఎయిర్‌టెల్ నిలిచింది. 18.5 లక్షలతో రెండో కంపెనీగా నిలిచింది. అంతకుముందు నెలకంటే ఎక్కువమందిని చేర్చుకోగలిగింది. అంతకుముందు నెలకంటే కొంత ఎక్కువ మందిని చేర్చుకోగలిగింది. సునీల్‌భారతి మిట్టల్ అధ్వర్యంలోని కంపెనీకి నవంబరులో నికరంగా 17.47 లక్షలమంది చందాదారులు వచ్చిచేరారు. ఇక ఇతరత్రా వొడాఫోన్ ఐడియా 13.68 లక్షలమంది చందాదారులను కోల్పోయింది. అంతకుముందునెలలో కూడా 10.73 లక్షలమంది చందాదారులు ఇతర నెట్‌వర్క్‌లవైపు మళ్లిపోయారు. మొత్తంగా నవంబరు డిసెంబరునెలల్లో మొబైల్ కనెక్షన్లు 35.78శాతం పెరిగాయి. 43.22 లక్షలకు చేరినట్లు ట్రాయ్ ప్రకటించింది. బిఎస్‌ఎన్‌ఎల్ పరంగాచూస్తే కొంత మందగమనంతో ఉంది. 1.5 లక్షల మంది




చందాదారులను నష్టపోయింది. అంతకుముందు నెలకంటే సుమారు 84శాతం మంది తగ్గారు. ఇపుడు కొనసాగుతున్న చందాదారులపరంగా చూస్తే 98.9 శాతంతో ఎయిర్‌టెల్ ముందంజలో ఉంది. జియో క్రియాశీలక చందాదారులు 92.32 శాతానికి తగ్గారు. అంతకుముందు నెలలో 93.87శాతం ఉన్న చందాదారుల సంఖ్య కొంతమేర తగ్గింది. మొబైల్ పోర్టబిలిటీ కోసం డిసెంబరులో 1.24 కోట్లమంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా చూస్తే దేశవ్యాప్తంగా 91.47 కోట్ల మంది మొబైల్ పోర్టబిలిటీకి విజ్ఞప్తులు పంపించినట్లు తేలింది.

## భారత్‌హైవేస్ ఇన్విఐటి రూ.2500 కోట్ల ఐపిఒ

**ముంబై, ఫిబ్రవరి 22:** భారత్ హైవేస్ ఇన్విట్ మౌలికవనరుల ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టు గురువారం ఐపిఒను ప్రకటించింది. 2500 కోట్ల మేర నిధులు సమీకరించేందుకు ఐపిఒను ఈ నెల 28 నుంచి జారీచేస్తున్నట్లు ప్రకటించింది. ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ ఇన్‌ఫ్రా రంగంలో మరింతగా బలపడుతున్న ఈ సంస్థ మార్చి ఒకటి వరకూ బిడ్ల కొనుగోలుకు గడువు విధించింది. ధరలు 98 నుంచి 100 రూపాయలుగా ఉన్నట్లు భారత్‌హైవేస్ ఇన్విఐటి ప్రకటించింది. ఈ నిధుల సమీకరణతో వచ్చిన మొత్తాన్ని ప్రాజెక్టు ఎస్పీవీలకు రుణపరపతిని అందించి వారి దీర్ఘకాలిక బకాయిలు చెల్లించుకునే వెసులుబాటును కల్పిస్తామని ప్రకటించింది. ఈ సంస్థను ఆస్తులు సంపాదించడం, పర్యవేక్షించడం, విభిన్న మౌలికవనరుల రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా హైవే ఇన్విఐటిని ఏర్పాటుచేసింది. ప్రాథమికంగా ఈ పోర్టుఫోలియోలో ఏడు రోడ్డుప్రాజెక్టులున్నాయి. హైబ్రిడ్ యాన్యుయిటీ మోడల్‌లో ఉంటుంది. పంజాబ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 497.292 కిలోమీటర్ల నిడివిగల రోడ్లను ఆధునీకరిస్తోంది. అదనంగా ఈఇన్విఐటి జీఆర్ ఇన్‌ఫ్రాతో ఒప్పందం చేసుకుంది. కొన్ని రోడ్డు ప్రాజెక్టులను ఇన్విఐటికి తొలి బిడ్డర్‌గా ఆఫర్ అందించే హక్కులు పొందింది. కాగాఈ ఐపిఒలో వచ్చే 75శాతం మొత్తం అర్హులైన సంస్థాగత బిడ్డర్లకు కేటాయించారు. 25శాతం ఇతర ఇన్వెస్టర్లు అంటే ఎన్ఐఐలకు కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం 150యూనిట్లు దరఖాస్తుచేయాలి. ఆ తర్వాత 150 యూనిట్ల గుణికాల్లో బిడ్లు దాఖలుచేయవచ్చు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, ఫిబ్రవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాల మధ్య నష్టాల్లో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 535.15 పాయింట్లు పెరిగి 73,158.24 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 162.40 పాయింట్లు పెరిగి 22,217.45 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.84గా ముగిసింది. హెచ్‌సిఎల్‌టెక్, ఐటిసి, మహీంద్రాఅండ్‌మహీంద్రా,




టిసిఎస్, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, మారుతి సుజుకి, విప్రో, యాక్సిస్ బ్యాంకు, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, భారతీఎయిర్‌టెల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## అనంత్-రాధిక ప్రీ వెడ్డింగ్‌కు కార్పొరేట్ సెలబ్రిటీలు..

**ముంబై, ఫిబ్రవరి 22:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ, నీతాఅంబానీ దంపతుల చిన్న కుమారుడు అనంత్ త్వరలో ఓ ఇంటివారు కాబోతున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త వీరేన్ మర్చంట్ కుమార్తె రాధికా మర్చంట్‌ను వివాహమాడనున్నారు. 2022 డిసెంబర్‌లోనే వీరికి నిశ్చితార్థం జరగ్గా, ఈ యేడాది జులైలో వీరు వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఈ పెళ్లి వేడుక కంటే ముందు గుజరాత్‌లోని జామ్‌నగర్ అతిపెద్ద ఈవెంట్‌కు వేదికరానుంది. దీనికి వివిధ దేశాలకు చెందిన అపర కుబేరులు, వివిధ కంపెనీల సిఇఒలు, పలు దేశాల రాజకీయ ప్రముఖులు రానుండడంతో సందడి వాతావరణం నెలకోనుంది. మార్చి 1-3 తేదీల మధ్య జామ్‌నగర్‌లోని రిలయన్స్ కాంప్లెక్స్‌లో అనంత్-రాధిక ప్రీవెడ్డింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్‌కు మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, అడోబ్ సిఇఒ శంతను నారాయణ్ హాజరుకానున్నారు. వీరితో పాటు బ్లాక్‌రాక్ సిఇఒ ల్యారీ ఫింక్, బ్లాక్‌స్టోన్ ఛైర్మన్ స్టీఫెన్ స్క్వార్జ్‌మ్యాన్, డిస్నీ సిఇఒ బాబ్ ఐగర్, ఇవాంకా ట్రంప్, ఖతార్ ప్రధాని మహ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్‌థాని విచ్చేయనున్నారు. మోర్గాన్ స్టాన్లీ, బ్యాంకు ఆఫ్ అమెరికా, బెర్క్‌షైర్ హాథ్‌వే వంటి



ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో పాటు కెనడా, స్వీడన్, ఆస్ట్రేలియా, బొలీవియా దేశాల మాజీ ప్రధానులు, భూటాన్ రాజు, రాణి తదితరులు ఈ వేడుకకు హాజరుకానున్నారు.

# వాణిజ్యం

## 10 లక్షల కోట్ల డాలర్లకు భారత్: డబ్ల్యూఇఎఫ్ అధ్యక్షుడు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** రాబోయేకొన్నేళ్లలో భారత్ 10 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని 'ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఇఎఫ్)' అధ్యక్షుడు బోర్గే బ్రెండే అంచనా వేశారు. ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో మూడో స్థానానికి చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్‌లో ఉన్న ఆశావహ దృక్పథం ప్రస్తుతానికి ప్రపంచంలో మరెక్కడా కనిపించడం లేదని గురువారం ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. సమయంవచ్చినప్పుడు భారత ప్రభుత్వ సహకారంతో డబ్ల్యూఇఎఫ్ ఇండియా సమ్మిట్ ద్వారా తిరిగి దేశానికి రావాలనుకుంటున్నట్లు బ్రెండే తెలిపారు.



యేటా జనవరిలో దావోస్ కేంద్రంగా జరిగే డబ్ల్యూఇఎఫ్ సమావేశానికి ప్రధాని మోడీకి ఎప్పటికీ ఆహ్వానం ఉంటుందని తెలిపారు. భారత్ కొన్నేళ్లపాటు ఏడు శాతం వార్షిక వృద్ధిని నమోదు చేస్తుందని అంచనా వేశారు. గత కొంతకాలంగా దేశంలో కీలక సంస్కరణలు చోటుచేసుకున్నాయని తెలిపారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా ఊపందుకున్నాయని పేర్కొన్నారు. తయారీ కార్యకలాపాలు పెద్దఎత్తున జరుగుతున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా నేడు సంప్రదాయ పద్ధతిలో కంటే డిజిటల్ వాణిజ్యమే వేగంగా విస్తరిస్తోందని బ్రెండే తెలిపారు. ఈ తరుణంలో డిజిటల్ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతిని కొనియాడారు. మరోవైపు వచ్చే కొన్నేళ్లలో అంతర్జాతీయ వేదికలపై దౌత్యపరంగా భారత్ తనదైన పాత్ర పోషిస్తుందన్నారు. చాలా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం నుంచి భారత్ దూరంగా ఉండగలిగిందన్నారు. పొరుగు దేశాలతో సవాళ్లు ఎదురైనప్పటికీ, వాటిని సమర్థంగా ఎదుర్కోగలిగిందని తెలిపారు. భారత్ 2027 నాటికి ఐదు లక్షలకోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ జెఫరీస్ అంచనా వేసింది. తద్వారా జర్మనీ, జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని తెలిపింది. 2030నాటికి పదిలక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువను సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ పెట్టుబడిదారులు భారత్‌ను విస్మరించడం సాధ్యమయ్యే పనికాదని అభిప్రాయపడింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.